రూ.63 వేలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మెట్‌పల్లి సీడీపీవో



అంగన్వాడి కేంద్రాల తనిఖీల్లో ప్రతికూల నివేదికలు రాకుండా లంచం డిమాండ్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :
అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీల్లో ప్రతికూల నివేదికలు నమోదు చేయకుండా ఉండేందుకు లంచం డిమాండ్ చేసి, స్వీకరిస్తున్న మెట్‌పల్లి సీడీపీవో దారోజు పద్మ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కారు. శనివారం కరీంనగర్ ఏసీబీ యూనిట్ అధికారులు ఇన్‌చార్జి డీఎస్పీ గొర్రె మధు ఆధ్వర్యంలో

3లో



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 27, సెప్టెంబర్ 2026 16 పేజీలు



2లో

పర్యాటక వైభవ ఘనీ తెలంగాణ

పర్యాటక వైభవంలో జగిత్యాల జిల్లా ప్రత్యేక స్థానం..

ప్రకృతిని కాపాడుతూ ప్రయాణిద్దాం

చరిత్ర, ఆధ్యాత్మికత, ప్రకృతి సౌందర్యాల సమ్మేళనంగా జగిత్యాల

జిల్లానేడు ప్రపంచ పర్యాటక దినోత్సవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: పర్యాటక వైభవ నికి ఘనీ గా తెలంగాణ పర్యాటక వైభవంలో జగిత్యాల జిల్లా ప్రత్యేక స్థానం కలిగి ఉంది.కొత్త ప్రాంతాలను చూడాలనే ఆసక్తి, అక్కడి ప్రజల జీవన విధానం, ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవాలనే జిజ్ఞాస ప్రతి ఒక్కరిలోనూ ఉంటుంది. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి చేసే ప్రయాణాలు మధురానుభూతులను మిగిల్చడం తో పాటు , రోజు వారి జీవన ప్రయాణంలో ఒత్తిడినితగ్గిస్తూ , మన పరిజ్ఞానాన్ని విస్తరింపజేస్తాయి. విభిన్న ప్రాంతాల సంస్కృతులను పరిచయం చేస్తాయి. ప్రకృతి అందాలను ఆస్వాదించే అవకాశం కల్పిస్తాయి. చరిత్రను తెలుసుకునే మార్గాన్ని చూపుతాయి.

లాభమెంత.. వాటా ఎంత?

దసరా బోనస్‌పై సింగరేణిలో ఉత్కంఠ

40 శాతం ఇవ్వాలంటున్న కార్మిక సంఘాలు

విస్తరణ పేరుతో కోత వద్దని డిమాండ్

బకాయిలు విడుదల చేయాలని ఒత్తిడి

గోదావరిఖని, ప్రభాతవార్త : సింగరేణి కార్మికుల చూపు ఇప్పుడు సంస్థ లాభాల ప్రకటనపైనే. 2025 26 ఆర్థిక సంవత్సరంలో సంస్థ ఆర్జించిన నికర లాభాలను, దసరా సందర్భంగా చెల్లించే ప్రాఫిట్‌షేర్‌ను యాజమా న్యం ఎప్పుడు ప్రకటిస్తుందన్నది కార్మికవర్గంలో చర్చనీయాం శంగా మారింది. సాధారణంగా ఆర్థిక సంవత్సరం ముగిసిన తరువాత లాభాల ప్రకటన, అనంతరం పండుగ బోనస్‌పై నిర్ణయం వెలువడుతుండగా.. ఈసారి జాప్యం కొనసాగుతోంది. దీంతో కార్మిక సంఘాలు ఒత్తిడి పెంచుతున్నాయి.40 శాతం డిమాండ్ఈసారి నికర లాభాల్లో 40 శాతం వాటాను కార్మికులకు ప్రాఫిట్‌షేర్‌గా ఇవ్వాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేస్తోంది.

2లో

సీఎం రాకకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

30న నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం

భద్రత, ప్రోటోకాల్, పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి

కార్యక్రమం రాష్ట్రంలోనే ఒక మోడల్‌గా నిలవాలి.. : కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్, ప్రభాతవార్త: ఈ నెల 30న కరీంనగర్ నూతన కలెక్టరేట్ భవనాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను వేగవంతం చేసింది. సీఎం పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం రాత్రి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సీపీ గౌష్ ఆలం, జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ అధికారులతో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పర్యటన ఏర్పాట్లపై విస్తృతంగా సమీక్షించారు.

2లో

పర్యాటక వైభవ ఘనీ తెలంగాణ

పర్యాటక వైభవంలో జగిత్యాల జిల్లా ప్రత్యేక స్థానం..

ప్రకృతిని కాపాడుతూ ప్రయాణిద్దాం

చరిత్ర, ఆధ్యాత్మికత, ప్రకృతి సౌందర్యాల సమ్మేళనంగా జగిత్యాల

జిల్లానేడు ప్రపంచ పర్యాటక దినోత్సవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: పర్యాటక వైభవ నికి ఘనీ గా తెలంగాణ పర్యాటక వైభవంలో జగిత్యాల జిల్లా ప్రత్యేక స్థానం కలిగి ఉంది.కొత్త ప్రాంతాలను చూడాలనే ఆసక్తి, అక్కడి ప్రజల జీవన విధానం, ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవాలనే జిజ్ఞాస ప్రతి ఒక్కరిలోనూ ఉంటుంది. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి చేసే ప్రయాణాలు మధురానుభూతులను మిగిల్చడం తో పాటు , రోజు వారి జీవన ప్రయాణంలో ఒత్తిడినితగ్గిస్తూ , మన పరిజ్ఞానాన్ని విస్తరింపజేస్తాయి. విభిన్న ప్రాంతాల సంస్కృతులను పరిచయం చేస్తాయి. ప్రకృతి అందాలను ఆస్వాదించే అవకాశం కల్పిస్తాయి. చరిత్రను తెలుసుకునే మార్గాన్ని చూపుతాయి.అయితే పర్యాటకం తో పాటు బాధ్యత కూడా ఉండాలి. మన ప్రయాణం వల్ల ప్రకృతికి, చారిత్రక కట్టడాలకు, స్థానిక ప్రజల జీవన విధానానికి ఎలాంటి నష్టం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి పర్యాటకుడి పైనా ఉంది. పర్యావరణహిత, బాధ్యతాయుత పర్యాటకాన్ని ప్రోత్సహించడం ద్వారా భావితరాలకు మన సహజ, చారిత్రక, సాంస్కృతిక సంపదను అందించవచ్చు.ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా తెలంగాణ పర్యాటక వైభవాన్ని గుర్తుచేసుకోవడం సముచితం. తెలంగాణలో చారిత్రక, ఆధ్యాత్మిక, ప్రకృతి పర్యాటక ప్రాంతాలకు కొదవలేదు. వాటిలో జగిత్యాల జిల్లాకు ప్రత్యేకమైన స్థానం ఉంది.చరిత్ర, ఆధ్యాత్మికత, ప్రకృతి సౌందర్యం, గోదావరి నదీ సంస్కృతి, గ్రామీణ జీవన విధానం కలగలిసిన ప్రాంతంగా జగిత్యాల జిల్లా ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. కొండలు, నదులు, దేవాలయాలు, కోటలు, పురాతన కట్టడాలు, పచ్చని పంట పొలాలు, గ్రామీణ వాతావరణం పర్యాటకులను ఆకట్టుకునే విశేష సంపదగా నిలుస్తున్నాయి.

కొండగట్టు – జగిత్యాల పర్యాటకానికి మణిహారం

మల్యాల మండలం ముత్యంపేట గ్రామ పరిసరాల్లోని కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి క్షేత్రం జిల్లాలోనే కాకుండా తెలంగాణలో ప్రసిద్ధి చెందిన ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా నిలుస్తోంది. కొండల మధ్య ప్రకృతి ఒడిలో వెలసిన ఈ క్షేత్రానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తుంటారు.కొండగట్టు ప్రత్యేకత కేవలం ఆలయానికే పరిమితం కాదు. ఆలయ పరిసరాల్లోని కొండలు, పచ్చని చెట్లు, వర్షాకాలంలో కనిపించే ప్రకృతి సోయగాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటాయి. ఆధ్యాత్మికతతో పాటు ప్రకృతి అందాలను ఆస్వాదించగలిగే ప్రాంతంగా కొండగట్టు ప్రత్యేక గుర్తింపు పొందింది.పర్యాటకుల రాక పెరుగుతున్న నేపథ్యంలో కొండగట్టు పరిసరాల్లో పరిశుభ్రత, పచ్చదనం, ప్లాస్టిక్ నియంత్రణ, వ్యర్థాల నిర్వహణకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

ధర్మపురి – గోదావరి తీరాన ఆధ్యాత్మిక వైభవం

గోదావరి నది తీరంలో వెలసిన ధర్మపురి జగిత్యాల జిల్లాలో మరో ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం. శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయం ఇక్కడి ప్రధాన ఆకర్షణగా నిలుస్తోంది.ఆలయ దర్శనంతో పాటు గోదావరి నదీ తీరంలోని ప్రకృతి అందాలు సందర్శకులను ఆకట్టుకుంటాయి. నదీ తీర ప్రాంతం భక్తులకు, పర్యాటకులకు ప్రశాంతమైన వాతావరణాన్ని అందిస్తుంది. ఆధ్యాత్మికత, నదీ సంస్కృతి, ప్రకృతి సౌందర్యం కలిసిన ప్రాంతంగా ధర్మపురి ప్రత్యేకతను సంతరించుకుంది.గోదావరి నది జిల్లాలోని పలు ప్రాంతాలకు సహజసిద్ధమైన అందాన్ని అందిస్తోంది. నదితో ముడిపడిన స్థానిక సంస్కృతి, పండుగలు, సంప్రదాయాలు కూడా పర్యాటకులకు ఆసక్తిని కలిగిస్తాయి.

జగిత్యాల కోట – చరిత్రకు సజీవ సాక్ష్యం

జగిత్యాల పట్టణంలోని చారిత్రక కోట జిల్లాకు గర్వకారణమైన వారసత్వ కట్టడాల్లో ఒకటి. నక్షత్రాకార నిర్మాణ శైలి, కోట చుట్టూ ఉన్న చారిత్రక నేపథ్యం పర్యాటకులను ఆకర్షించే అంశాలు.చారిత్రక కట్టడాలు కేవలం రాళ్లు, గోడలు మాత్రమే కావు. అవి గత తరాల జీవన విధానం, నిర్మాణ నైపుణ్యం, పాలనా చరిత్రకు సజీవ సాక్ష్యాలు. అందువల్ల జగిత్యాల కోట వంటి వారసత్వ కట్టడాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత.కొండగట్టు, ధర్మపురి, జగిత్యాల కోటలను అనుసంధానిస్తూ సమగ్ర పర్యాటక మార్గాలను అభివృద్ధి చేస్తే జిల్లాలో పర్యాటక అవకాశాలు మరింత విస్తరించే అవకాశం ఉంది.

కోటిలింగాల – శాతవాహన చరిత్రకు నిలువెత్తు సాక్ష్యం

జగిత్యాల జిల్లా చారిత్రక వైభవాన్ని ప్రతిబింబించే అత్యంత ముఖ్యమైన ప్రాంతాల్లో కోటిలింగాల ఒకటి. గోదావరి, పెద్దవాగు సంగమ ప్రాంతంలో ఉన్న ఈ ప్రాంతానికి ప్రాచీన చరిత్రలో విశిష్ట స్థానం ఉంది.ధర్మపురికి సుమారు 19 కిలోమీటర్లు, కరీంనగర్ కు సుమారు 55 కిలోమీటర్లు, హైదరాబాద్ కు సుమారు 218 కిలోమీటర్ల దూరంలో ఉన్న కోటిలింగాల ప్రస్తుతం గ్రామీణ వాతావరణంలో ఉన్నప్పటికీ, గతంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన చారిత్రక ప్రాంతంగా వెలుగొందింది.శాతవాహనుల కాలానికి సంబంధించిన నాణేలు, పురావస్తు అవశేషాలు ఈ ప్రాంత ప్రాచీనతను చాటుతున్నాయి. శాతవాహనుల తొలి రాజధానిగా కోటిలింగాల కు చారిత్రక ప్రాధాన్యం ఉంది. పురావస్తు తవ్వకాలలో లభించిన నాణేలు, మట్టి పాత్రలు, ఇతర అవశేషాలు అప్పటి నాగరికత, వాణిజ్య కార్యకలాపాలపై విలువైన సమాచారాన్ని అందిస్తున్నాయి.గోదావరి తీరంలో ఉన్న కోటిలింగాల చారిత్రక ప్రాధాన్యం తో పాటు ప్రకృతి సౌందర్యానికి కూడా నిలయంగా ఉంది. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పరిసరాలు, గోదావరి బ్యాక్‌వాటర్ ప్రాంతం పర్యాటక అభివృద్ధికి అవకాశాలను కల్పిస్తున్నాయి. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బోటింగ్ వంటి సదుపాయాలు కూడా పర్యాటక ఆకర్షణను పెంచుతున్నాయి.కోటిలింగాల ను చరిత్ర, పురావస్తు, ఆధ్యాత్మికత, ప్రకృతి పర్యాటకాల ను కలిపిన ప్రత్యేక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశం ఉంది.

వాల్గొండ – గోదావరి తీరాన త్రికూటాలయ వైభవం

జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్ మండలంలోని వాల్గొండ గోదావరి నదీ తీరాన ఉన్న మరో చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశం. గోదావరి ఒడ్డున కొండ ప్రాంతం వైపు వాలుగా ఉన్న భౌగోళిక స్వరూపం కారణంగా ఈ ప్రాంతానికి వాల్గొండ అనే పేరు ఏర్పడినట్లు స్థానిక చరిత్రలో పేర్కొంటారు.గోదావరి తీరంలోని గుట్టపై ఉన్న త్రికూటాలయం ఈ ప్రాంతానికి ప్రత్యేక ఆకర్షణ. చాళుక్యుల కళా రీతులను ప్రతిబింబించే నిర్మాణ శైలి ఈ ఆలయానికి చారిత్రక ప్రాధాన్యాన్ని కల్పిస్తోంది. రాయికల్ ప్రాంతంలోని త్రికూటాలయ నిర్మాణ శైలిని పోలిన శిల్పకళా లక్షణాలు ఇక్కడ కనిపిస్తాయి.

సీఎం రాకకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

30న నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవం

భద్రత, ప్రోటోకాల్, పార్కింగ్‌పై ప్రత్యేక దృష్టి

కార్యక్రమం రాష్ట్రంలోనే ఒక మోడల్‌గా నిలవాలి.. : కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్, ప్రభాతవార్త: ఈ నెల 30న కరీంనగర్ నూతన కలెక్టరేట్ భవనాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను వేగవంతం చేసింది. సీఎం పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఆధ్వర్యంలో అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం రాత్రి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సీపీ గౌష్ ఆలం, జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ అధికారులతో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పర్యటన ఏర్పాట్లపై విస్తృతంగా సమీక్షించారు.ప్రతి అంశంపై ముందస్తు ప్రణాళిక సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని ముందుగానే ప్రణాళిక చేసుకుని అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. వీఐపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతి నిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సూచించారు. ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు పూర్తిచేయడంతో పాటు కార్యక్రమ ప్రాంగణంలో పారిశుద్ధం, తాగునీరు, విద్యుత్, పార్కింగ్, మైక్ సిస్టమ్, ప్రెస్ గ్యాలరీ తదితర ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. కలెక్టరేట్ ప్రారంభోత్సవ కార్యక్రమం రాష్ట్రంలోనే ఒక మోడల్‌గా నిలిచేలా ఏర్పాట్లు ఉండాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నోడల్ అధికారి తనకు అప్పగించిన బాధ్యతలను వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని, పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. చివరి నిమిషంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.భద్రతపై ప్రత్యేక దృష్టిపోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో భద్రతా చర్యలను సమన్వయంతో చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమానికి హాజరయ్యే వీఐపీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ప్రతినిధులకు సంబంధించి ప్రోటోకాల్ నిబంధనలను పాటిస్తూ అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రవేశ మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, ప్రజలు గుమిగూడే ప్రాంతాల్లో క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని పోలీసు, ఇతర విభాగాల సిబ్బందికి సూచించారు. కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్, రాకపోకలపై ముందస్తు సమన్వయంతో చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత విభాగాలు పరస్పర సమన్వయంతో అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచించారు.నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సంబంధించిన ఏర్పాట్లను కూడా అధికారులు సమీక్షించారు. విగ్రహావిష్కరణ, ఇతర అధికారిక కార్యక్రమాలకు అనుగుణంగా ఏర్పాట్లు సిద్ధం చేయాలని సూచించారు. అలంకరణ, విద్యుత్ ఏర్పాట్లు, మైక్ సిస్టమ్, లైటింగ్ తదితర అంశాలను ముందుగానే పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కార్యక్రమాన్ని కవర్ చేసే మీడియా ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ప్రెస్ గ్యాలరీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మీడియా ప్రతినిధుల సీటింగ్, సమాచార సేకరణకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు కార్యక్రమాన్ని సజావుగా కవర్ చేసేలా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. నోడల్ అధికారులు తమ పరిధిలోని ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని, ఏవైనా లోపాలు కనిపిస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ డిఆర్ఓ స్వామి ఆర్డీవోలు షర్మిల, జల కుమారి పోలీస్ అధికారులు జిల్లా స్థాయి అధికారులు తాసిల్దార్లు పాల్గొన్నారు.

లాభమెంత.. వాటా ఎంత?

దసరా బోనస్‌పై సింగరేణిలో ఉత్కంఠ

40 శాతం ఇవ్వాలంటున్న కార్మిక సంఘాలు

విస్తరణ పేరుతో కోత వద్దని డిమాండ్

బకాయిలు విడుదల చేయాలని ఒత్తిడి

గోదావరిఖని, ప్రభాతవార్త : సింగరేణి కార్మికుల చూపు ఇప్పుడు సంస్థ లాభాల ప్రకటనపైనే. 202526 ఆర్థిక సంవత్సరంలో సంస్థ ఆర్జించిన నికర లాభాలను, దసరా సందర్భంగా చెల్లించే ప్రాఫిట్‌షేర్‌ను యాజమాన్యం ఎప్పుడు ప్రకటిస్తుందన్నది కార్మికవర్గంలో చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా ఆర్థిక సంవత్సరం ముగిసిన తరువాత లాభాల ప్రకటన, అనంతరం పండుగ బోనస్‌పై నిర్ణయం వెలువడుతుండగా.. ఈసారి జాప్యం కొనసాగుతోంది. దీంతో కార్మిక సంఘాలు ఒత్తిడి పెంచుతున్నాయి.40 శాతం డిమాండ్ఈసారి నికర లాభాల్లో 40 శాతం వాటాను కార్మికులకు ప్రాఫిట్‌షేర్‌గా ఇవ్వాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం డిమాండ్ చేస్తోంది. లాభాలను వెంటనే ప్రకటించి, కార్మికుల వాటాపై స్పష్టత ఇవ్వాలని ఆ సంఘం ఇప్పటికే యాజమాన్యాన్ని కోరింది. ఆగస్టులోనూ ఇదే డిమాండ్‌ను బెల్లంపల్లి ఏరియా కమిటీ ముందుకు తెచ్చింది.202425లో సింగరేణి పన్నులు చెల్లించిన తరువాత రూ.6,394 కోట్ల నికర లాభం ఆర్జించింది. అందులో రూ.4,034 కోట్లను విస్తరణ ప్రాజెక్టులకు కేటాయించి, మిగిలిన రూ.2,360 కోట్లలో 34 శాతం మేర రూ.819 కోట్లను ప్రాఫిట్‌షేర్‌గా చెల్లించారు. సుమారు 41 వేల మంది రెగ్యులర్ కార్మికులకు ఒక్కొక్కరికి రూ.1,95,610 చొప్పున అందింది. కాంట్రాక్టు కార్మికులకు రూ.5,500 చొప్పున చెల్లించారు.కోతపై అభ్యంతరంవిస్తరణ ప్రాజెక్టులకు కేటాయించే మొత్తాన్ని లాభాల నుంచి మినహాయించి మిగిలిన మొత్తంపై ప్రాఫిట్‌షేర్ లెక్కించడం వల్ల కార్మికులకు దక్కే వాటా తగ్గుతోందని టీబీజీకేఎస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది లెక్కలనే ఉదాహరణగా చూపుతూ.. మొత్తం నికర లాభాల ఆధారంగా వాటా నిర్ణయించాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే సంస్థ విస్తరణ, భవిష్యత్ ఉత్పత్తి సామర్థం పెంపు కోసం పెట్టుబడులు అవసరమన్నది యాజమాన్యం–ప్రభుత్వ వైపు నుంచి వెల్లడైన విధానం.ఇదే అంశం ఈసారి బోనస్ చర్చలో ప్రధానంగా మారే అవకాశముంది. 40 శాతం వాటా అమలు చేస్తే ఎంత మొత్తం కార్మికులకు దక్కుతుంది? ఏ మొత్తాన్ని లాభంగా పరిగణిస్తారు? విస్తరణ వ్యయాలను ఎలా పరిగణిస్తారు? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.బకాయిలపైనా దృష్టిసింగరేణికి వివిధ ప్రభుత్వ విద్యుత్ సంస్థల నుంచి రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. సంస్థకు రావాల్సిన బకాయిలు నగదు ప్రవాహంపై ప్రభావం చూపుతున్నాయని సంఘాలు పేర్కొంటున్నాయి. 2026లో సమర్పించిన కార్మిక సంఘాల డిమాండ్లలోనూ విద్యుత్ సంస్థల నుంచి బకాయిల వసూలు అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించారు.సింగరేణి భవిష్యత్ విస్తరణకు భారీగా నిధులు అవసరమవుతున్న నేపథ్యంలో ఒకవైపు పెట్టుబడులు.. మరోవైపు కార్మికుల ప్రాఫిట్‌షేర్ డిమాండ్ ఉన్నాయి. దీంతో సంస్థ ఆర్థిక ఫలితాలను ఏ విధంగా పరిగణనలోకి తీసుకుని బోనస్ నిర్ణయిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.ప్రకటన ఎప్పుడో?202526 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నికర లాభాల అధికారిక ప్రకటన, దసరా ప్రాఫిట్‌షేర్‌పై తుది నిర్ణయం సెప్టెంబర్ 26 నాటికి వెలువడలేదు. గతేడాది సెప్టెంబర్ 22న 34 శాతం ప్రాఫిట్‌షేర్‌ను ప్రకటించిన నేపథ్యంలో ఈసారి కూడా దసరా సమీపిస్తున్న కొద్దీ కార్మికుల్లో ఆసక్తి పెరుగుతోంది.ఒకవైపు 40 శాతం వాటా కోసం కార్మిక సంఘాల డిమాండ్.. మరోవైపు సంస్థ విస్తరణ అవసరాలు.. ఇంకోవైపు సింగరేణికి రావాల్సిన బకాయిలు.. ఈ మూడు అంశాల మధ్య ఈసారి ప్రాఫిట్‌షేర్ నిర్ణయం ఉండబోతోంది. అధికారిక లాభాల ప్రకటన వచ్చిన తరువాతే కార్మికు లకు వాస్తవంగా ఎంత మొత్తం దక్కనుందన్నదానిపై స్పష్టత రానుంది.

సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి నరేశ్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : ఎస్ఐఆర్ పేరుతో ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి, 3వ వార్డు కౌన్సిలర్ బత్తుల నరేశ్ ఆరోపించారు. జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు మెట్‌పల్లి కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా పనిచేయాలని, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల ని డిమాండ్ చేశారు. ప్రజలు తమ ఓటు హక్కును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, నాయిని సురేష్, జంగిటి రాజేందర్, చిలువేరి దిలీప్ గౌడ్,పన్నాల మాధవరెడ్డి, బొల్లం రఘు తదితరులు పాల్గొన్నారు.



మండల సర్వసభ్య సమావేశంలో శాఖల పనితీరును సమీక్షించిన జిల్లా కలెక్టర్



కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త : మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని వివిధ శాఖల పనితీరును సమీక్షించారు.విద్య, తాగునీటిసరఫరా,పారిశుధ్యం మహిళా శిశు సంక్షేమం, ఎలక్ట్రిసిటీ, వ్యవసాయం, తదితర కీలక అంశాలపై అధికారులకు పలు సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్మాట్లాడుతూ...,,అభివృద్ధి పనులు, మోలిక వసతులు,నీటి సరఫరా, ఎలక్ట్రిసిటీ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఖివిబిజీ రాంజీఖి పథకం కింద పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.పాఠశాలల్లో విద్యార్థులు రెగ్యులర్గా హాజరు కావడం లేదని, విద్యార్థులు సరిగా హాజరు కాకపోవడం వల్ల ఉపాధ్యాయులకు బోధనలో ఇబ్బందులు ఎదురవుతున్నా యని తెలిపారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు సహాయంతో అడ్మిషన్ల సంఖ్య పెంచేలా చొరవ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమస్య పరిష్కారానికిపేరెంట్స్ టీచర్స్మీటింగ్లు నిర్వహిం చాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరును పకడ్బందీగా పర్యవేక్షి ంచాలని తెలిపారు. విద్యార్థులు సౌలభ్యం కోసం ప్రత్యేక నిధులతో తరగతి గదులు, కాంపౌండ్ వాల్స్, కిచెన్ షెడ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు, చాలా పాఠశాలల్లో అధునాతన ఏఐ ల్యాబ్స్ను ఏర్పాటు చేశామని, సాధారణంగా ఆరు నెలల్లో నేర్చుకునే విషయాలను ఈ ల్యాబ్స్ ద్వారా కేవలం 45 రోజుల్లోనే నేర్చుకోవచ్చని, ఉపాధ్యాయుల ద్వారా ఈ ల్యాబ్స్లో అధునాతన బోధన అందిస్తున్నామని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అప్పుడప్పుడు పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులతో మాట్లాడాలని, ఏఐ ల్యాబ్స్ను పరిశీలించాలని కోరారు. దీనివల్ల ఉపాధ్యాయులు అందిస్తున్న బోధనా విధానం తల్లిదండ్రులకు అర్థమవుతుందని అన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సపోర్టివ్గా ఉంటే, వారు మరింత ఉత్సాహంగా విద్యార్థులకు మెరుగైన బోధన అందిస్తారని పేర్కొన్నారు.అంగన్వాడీ కేంద్రాలు పోషకాహారం:అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం సక్రమంగా అందేలా పర్యవేక్షించాలని, ఆరోగ్యలకి మ పథకం సేవలు సజావుగా సాగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం మండల కేంద్రంలోని పురాతన ఆరోగ్య కేంద్ర భవనాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని సౌకర్యాల వైద్య సేవల గురించి పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీమాల, ఎంపీడీవో సురేందర్ కుమార్, తహసీల్దార్ రాముడు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, మండల సర్పంచ్లు, వివిధ శాఖల అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

రూ.63 వేలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మెట్పల్లి సీడీపీవో

అంగన్వాడి కేంద్రాల తనిఖీల్లో ప్రతికూల నివేదికలు రాకుండా లంచం డిమాండ్

మెట్పల్లి డివిజన్, ప్రభాతవార్త :

అంగన్వాడీ కేంద్రాల తనిఖీల్లో ప్రతికూల నివేదికలు నమోదు చేయకుండా ఉండేందుకు లంచం డిమాండ్ చేసి, స్వీకరిస్తున్న మెట్పల్లి సీడీపీవో దారోజు పద్మ ఏసీబీ అధికారులకు రెడ్హ్యాండెడ్గా చిక్కారు. శనివారం కరీంనగర్ ఏసీబీ యూనిట్ అధికారులు ఇన్చార్జి డీఎస్పీ గొర్రె మధు ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రాప్లో రూ.63 వేల నగదు తీసుకుంటుండగా ఆమెను పట్టుకున్నారు.ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మెట్పల్లి అర్బన్ సెక్టార్ పరిధిలో 21 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. తనిఖీల సందర్భంగా ప్రతికూల వ్యాఖ్యలు నమోదు చేయకుండా ఉండేందుకు ఒక్కో కేంద్రం నుంచి నెలకు రూ.1,000 చొప్పున లంచం డిమాండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. మూడు నెలలకు 21 కేంద్రాలకు కలిపి రూ.63 వేలు డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు.కార్యాలయ ప్రాంగణం వెలుపల ఫిర్యాదుదారుడి నుంచి రూ.63 వేల నగదు స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పద్మను అదుపులోకి తీసుకున్నారు. లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆమెను అరెస్టు చేసి కరీంనగర్లోని ఎస్పీఈ, ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్కు తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.



లంచం అడిగితే 1064కు ఫిర్యాదు: ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. వాట్సాప్ 9440446106 ద్వారా కూడా సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

ఇసుక లారీ ఢీకొని యువ రైతు దుర్మరణం..

ఆపకుండా వెళ్ళిన లారీ గ్రామస్తుల ఆందోళన..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇసుక రిచ్ ల గుర్తింపు హుజూరాబాద్ నియోజకవర్గంలో రైతుల పాలిట శాపంగా మారింది. గడిచిన రెండు సంవత్సరాల కాలంలో వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి, కోర్కల్, జమ్మికుంట మండలంలోని తనుగుల, కమలాపూర్ మండలంలోని నేరేళ్ల ప్రాంతంలో అధిక లోడ్, అధిక వేగంతో పరుగులు తీస్తున్న ఇసుక లారీలు, ఇసుక ట్రాక్టర్ ల వల్ల ఇప్పటికీ 45 మృత్యువాత పడ్డారు. ఇన్ని సంఘటనలు జరుగుతున్న అటు ప్రభుత్వం కానీ, పోలీస్ యంత్రాంగం కానీ పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ తరహాలోనే కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరు రైతువేదిక మూల మలుపు వద్ద శనివారం రాత్రి 7.30 నిమిషాల ప్రాంతంలో అత్యధిక లోడ్, అతివేగంతో ఇసుక రీచ్ నుండి కరీంనగర్ వెళ్తున్న లారీ వ్యవసాయ పనులు ముగించుకొని దారి వెంట



వస్తున్న యువ రైతు సంధి రఘుపతి రెడ్డి అలియాస్ రాజు (38) వ్యవసాయ పనులు చేసుకుంటూ అప్పుడప్పుడు డ్రైవర్ గా పని చేస్తూ ఉంటాడు. లారీ డీ కొట్టి వెళ్లిపోవడంతో రైతు రాజు అక్కడిక్కడే మృతి చెందినట్లు ప్రత్యక్ష సాక్షులు పోలీసులకు వెల్లడించారు. డికొట్టి వెళ్ళిపోయిన లారీని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మల్లారెడ్డిపల్లి గ్రామస్థులు రాత్రి 9.00 గంటల వరకు ఆందోళనకు దిగారు. సంఘటన స్థలానికి వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి పోలీసులు చేరుకొని గ్రామస్థులతో సంప్రదింపులు జరుపుతున్నారు. డికొట్టిన లారీని గుర్తిస్తామని, పలువురు ప్రత్యక్ష సాక్షులు పోలీసుల ముందుకు వచ్చారు. మృతుడు రఘుపతి రెడ్డి భార్య, ఒక కుమారుడు ఉన్నారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అధిక లోడ్ తో విచ్చలవిడిగా తీసుకెళ్తున్న లారీలపై చర్యలు తీసుకోవాలని మల్లారెడ్డిపల్లి గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మండలంలో ఇసుక వాహనాలు ఢీకొని ఇప్పటికీ ముగ్గురు మృత్యువాత పడడం పట్ల సర్వత్ర ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి.

మంథనిలో సైబర్ నేరం

కేవైసీ పేరుతో రూ.30 వేలు స్వాహా..

మంథని ప్రభాతవార్త : మీ బ్యాంకు ఖాతా కేవైసీ పెండింగ్ లో ఉందని, వెంటనే అప్ డేట్ చేయకపోతే ఖాతా బ్లాక్ అవుతుందంటూ వచ్చిన నకిలీ వాట్సాప్ సందేశాన్ని నమ్మి ఓ వ్యక్తి రూ.30 వేలు పోగొట్టుకున్న ఘటన శనివారం మంథనిలో చోటుచేసుకుంది.మంథని పట్టణానికి చెందిన దేనవేన రమేష్ కు శనివారం సాయంత్రం యూనియన్ బ్యాంక్ లోగోతో వాట్సాప్ లో ఓ సందేశం వచ్చింది. "మీ ఖాతాకు సంబంధించిన కేవైసీ పెండింగ్ ఉంది, ఖాతా బ్లాక్ చేయబడుతుంది" అని హెచ్చరికతో కూడిన మెసేజ్ చూసి ఆందోళన చెందిన రమేష్ అందులో ఉన్న లింక్ పై క్లిక్ చేశాడు. వెంటనే అవతలి వ్యక్తి ఫోన్ చేసి మరో లింక్ పంపి వివరాలు నమోదు చేయాలని కోరాడు. దీంతో రమేష్ తన ఏటీఎం కార్డు నంబర్, సీవీవీ, పిన్ నంబర్ ను అవతలి వ్యక్తికి చెప్పాడు. నిమిషాల వ్యవధిలోనే అతని ఖాతా నుండి రూ.30 వేలు డెబిట్ అయినట్లు మెసేజ్ వచ్చింది. తాను సైబర్ మోసానికి గురయ్యానని గ్రహించిన రమేష్ వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించిన సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలిస్తున్నారు.బ్యాంకులు ఎప్పుడూ లింక్ పంపవుఎవరైనా బ్యాంకు పేరుతో కేవైసీ అప్ డేట్ చేయమని వాట్సాప్ లో లింక్ లు పంపితే క్లిక్ చేయవద్దని, ఏటీఎం పిన్, సీవీవీ, ఓటీపీ ఎవరికీ చెప్పవద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు. అనుమానాస్పద సందేశాలు వస్తే వెంటనే 1930కు ఫోన్ చేయాలని సూచించారు.

నేరాలు-దారుణాలు



వినాయక నిమజ్జనంలో డీజే ల మోత

రెండు డీజేలుసీజ్,నిర్వాహకులపై కేసు నమోదు

మల్యాల, ప్రభాతవార్త: వినాయకుల నిమజ్జనం సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దంతో డీజే నిర్వహించిన వారిపై శనివారం రెండు డీజే లను సీజ్ చేసి వాటి నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు మల్యాల ఎస్ఐ ఎస్ సందీప్ తెలిపారు, నిమజ్జనం కార్యక్రమం సందర్భంగా శుక్రవారం రాత్రి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా రహదారిపై డీజే సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేసి, అధిక శబ్దంతో రాత్రి నుండి తెల్లవారుజాము వరకు సౌండ్ సిస్టమ్ నిర్వహిస్తూ ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగించిన ఆపరేటర్లు పిల్లి శ్రీనివాస్, సామంతుల రాజు లపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు,ప్రజల శాంతి, ప్రశాంతతకు భంగం కలిగించే విధంగా, ముఖ్యంగా రాత్రి వేళల్లో నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దంతో డీజే సౌండ్ సిస్టమ్స్ నిర్వహించడం చట్టవిరుద్ధమని, ఎవరైనా డీజే ల అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బంది కలిగించినా, ప్రజా శాంతికి భంగం కలిగించినా, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై సందీప్ హెచ్చరించారు,

మరణంలోనూ వెలుగు పంచిన అమృతమ్మ



ఓదెల, ప్రభాతవార్త: ఓదెల మండలం తారకరామ కాలనీకి చెందిన తీగల అమృతమ్మ (68) శనివారం మృతి చెందగా విషాదంలోనూ ఆమె కుటుంబ సభ్యులు మానవీయ నిర్ణయం తీసుకుని నేత్రదానం చేశారు. కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి క్యాతం వెంకటేశ్వర్లు, క్యాతం సదానందం నేత్రదానం ప్రాధాన్యాన్ని వివరించ డంతో వారు వెంటనే అంగీకరించారు.సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో వాసన్ ఐ బ్యాంక్ సీనియర్ టెక్నీషియన్ చందు నేత్రాలను సేకరించి హైదరాబాద్కు తరలించారు. అమృతమ్మ నేత్రదానంతో మరో ఇద్దరు అంధులకు చూపు లభించే అవకాశం ఉంది.కుటుంబ సభ్యుల మానవీయ నిర్ణయాన్ని సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు అభినందించారు. కార్యక్రమంలో శ్రవణ్కుమార్, లింగమూర్తి, సానా రామకృష్ణారెడ్డి, నూక రమేష్, లగిశెట్టి చంద్రమోళి, కొండ్ర వేణు, క్యాతం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

ఓదెల, ప్రభాతవార్త: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీర వనిత చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఓదెల మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ బెదిరింపులకు లొంగకుండా, దెబ్బలకు భయపడకుండా, లారీలు, తూటాలను లెక్కచేయకుండా దొరల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీరవనిత అని కొనియాడారు."భూమి నాది.. పంట నాది.. మధ్యలో నీ పెత్తనం ఏంది" అంటూ ఆమె సాగించిన పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, రజక సంఘం అధ్యక్షుడు పైడిపల్లి రమేష్, ఉపాధ్యక్షుడు శాతల్ల విష్ణు, కుల పెద్దలు మడికొండ వీరయ్య, మెడిచెల్మల చంద్రయ్య, రామడుగు వెంకటేష్, శాతల్ల కుమార్, శాతల్ల వెంకటేష్, రామడుగు శ్రవణ్, ఎలబోతారం శ్రవణ్, శాతల్ల శేఖర్, రామడుగు బుచ్చయ్యతో పాటు సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



వీరనారి చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ప్రజా హక్కుల పరిరక్షణకు ఉద్యమిద్దాం

కోరుట్లలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలతో ఘన నివాళులు

కోరుట్ల, ప్రభాతవార్త : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు పేదల రైతుల హక్కుల కోసం భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి నిలిచిన ఐలమ్మ స్ఫూర్తి నేటితరం ముందుకు తీసుకెళ్లాలని నేతలు ఆమె సేవలు కొనియాడారు. కోరుట్ల నియోజకవర్గం కేంద్రంలోని శనివారం రోజున వీరనారి ఐలమ్మ 131 జయంతి సందర్భంగా ఆమె విగ్రహమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. హైదరాబాద్ జీవితం చరిత్రలో చెరగని అధ్యాయమని అన్నారు భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం వెట్టిచాకిరి కి వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. అయిలమ్మ చూపిన ధైర్యం త్యాగం పోరాట స్ఫూర్తిని నేటి యువతరం మహిళలు ముందుకు తీసుకెళ్లాలని ఆమెకు ఇచ్చే నిజమైన నివాళున్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా ప్రభుత్వం పరంగా కమీషనర్ రాఘవేంద్ర నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల పట్టణ రజక సంఘం అధ్యక్షులు కట్కూర్ లింగయ్య,



మునుగంటి గంగాధర్, కోమనపల్లి ఎల్లయ్య, జి శ్రీనివాస్, ఏ గంగారాం, బి ఎల్లయ్య, సిపిఐ జిల్లా అధ్యక్షుడు చెన్న విశ్వనాథం కార్మిక సంఘాల అధ్యక్షులు సుతారి రాములు, చింత భూమేశ్వర్, ప్రజా సంఘాల రాష్ట్ర నాయకుడు పేట భాస్కర్, రామిళ్ళ రాంబాబు, మహమ్మద్ మోలానా, కోరుట్ల పట్టణ వైస్ చైర్మన్, కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పట్టణ కౌన్సిలర్లు, రజక మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలు

కోరుట్ల, ప్రభాతవార్త :



అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాల సందర్భంగా కోరుట్ల డివిజన్ కేంద్రంలో వివిధ కార్యక్రమాలు జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ కార్యాలయంలో జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్ వయో వృద్ధుల చట్టం పై అవగాహన కల్పించారు. అనంతరం తల్లి దండ్రుల, వయో వృద్ధుల సంరక్షణ చట్టం పుస్తకాలు, సూచనల బోర్డు లను సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి సి హన్మంత్ రెడ్డి, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం ల చేతుల మీదుగా వయో వృద్ధులకు పంపిణీ చేయించారు. సీనియర్ సిటీజన్ల తో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పిల్లల నిరాధరణకు గురవుతున్న తల్లిదండ్రులకు, పిల్లలకు వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టం 2007, నిబంధనలు 2011, జి.వో 40కి సంబంధించిన పుస్తకాలతో అవగాహన కలిగడానికి ఈ పుస్తకాలు ఉపయోగ పడుతాయాన్నారు. అలాగే కోరుట్ల పట్టణ పోలీస్ స్టేషన్లలో ఈ చట్టానికి సంబంధించిన బోర్డులను జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, ఆధ్వర్యంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందంలు పోలీస్ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి హన్మంత్ రెడ్డి, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారామ్, అల్లూరి బాపు రెడ్డి, కోశాధికారి ఎన్. లక్ష్మి నారాయణ, పీసరి అశోక్, సంక్షేమ కార్యాలయ సూపరెండెంట్ చంద్రమోహన్, ఎఫ్ ఆర్ వో లు కొండయ్య, అరుణ, కోరుట్ల, కథలాపూర్, మేడి పల్లి మండలాల తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత తండ్రి మృతి

మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన జువ్వాడి బ్రదర్స్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత తండ్రి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మామ కోరుట్ల మండలం మాదాపూర్ లో శనివారం మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మెన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గజంగి నందయ్య వెళ్లి మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత, అతని సోదరుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు పాల్గొని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ పరామర్శలో మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, ఎడ్ల రమేష్, తోట గంగాధర్, రెంజర్ల కళ్యాణి, మేడిపల్లి శేఖర్ రెడ్డి, నాయకులు కర్ణాకర్ రావు, ఆడెపు మధు, వివిధ గ్రామాల సర్పంచ్ లు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పోషణ మాసోత్సవాల్లో పోషకాహారంపై అవగాహన

భీమారం, ప్రభాతవార్త :

జాతీయ పోషణ మాసోత్సవాల సందర్భంగా భీమారం మండలంలోని



ఒడ్యాడ్, మోతుకురావుపేట గ్రామాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు భాగ్యలక్ష్మి, షైని మాథ్యూ సూచనల మేరకు ఆయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యక్షతన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న గుడ్లు, పాలు, బాలామృతం తదితర పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉప్పు, చక్కెర, నూనె వినియోగాన్ని తగ్గించాలని తల్లిదండ్రులకు సూచించారు. తల్లులు, పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తే గ్రామం ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. మోతుకురావుపేటలో ఆరు నెలలు నిండిన చిన్నారికి అన్నప్రాసన నిర్వహించి, అనంతరం పోషకాహార ప్రతిజ్ఞ చేయించారు. ఒడ్యాడ్‌లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్, ఉపసర్పంచ్ మంతెన భారతి రాజేందర్, ఉపాధ్యాయులు మురళి, ధనలక్ష్మి, ప్రశాంతి రేఖ, ఏఎన్ఎంలు సరస్వతి, సబిత, ఆశ కార్యకర్త జమున, అంగన్వాడీ టీచర్ పుర్రె భావమ్మ, ఆయమ్మ నాంచారి లక్ష్మి, మోతుకురావుపేట సర్పంచ్ ఎనుగుల లచ్చయ్య, సూపర్‌వైజర్ షైని మాథ్యూ, పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు వెంకటేష్, నరసింహారెడ్డి, మహేష్, మల్లేశం, వీఓఏ సునీత, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

ఖోఖోలో మేడిపల్లి విద్యార్థినుల జోరు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో ప్రతిభ



మేడిపల్లి, ప్రభాతవార్త : కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో జూలై 19న నిర్వహించిన అండర్-19 బాలికల ఖోఖో పోటీల్లో మేడిపల్లి మండల ఆదర్శ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబరిచారు. హోరాహోరీగా జరిగిన ఫైనల్ పోటీలో ప్రత్యర్థి జట్టుపై విజయం సాధించి ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నాగ సుధారాణి, ఉపాధ్యాయులు విజేతలను అభినందించారు

ఐలమ్మ స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం పోరాడాలి

మేడిపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని ఐలమ్మ విగ్రహానికి వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఐలమ్మ అన్యాయానికి తలొగ్గకుండా తన హక్కుల కోసం పోరాడిన తీరు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఐలమ్మ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం, పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ మకిలి దాస్,సీనియర్ నాయకులు నెల్లుట్ల ప్రభాకర్, రాగోజీపేట సర్పంచ్ అజిత్ రావ్,ఉపసర్పంచ్ తోపారపు అర్జున్, దేవేని కృష్ణ, యాగండ్ల మల్లేష్, చెరుకూరి శ్రీనివాస్, బీమయ్య, నారాయణలతో పాటు నాయకులు, సంఘ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

కోదండ రామాలయం అధ్యక్షునిగా రిక్కల సంజీవరెడ్డి

కథలాపూర్ (ప్రభాతవార్త) కథలాపూర్ మండల కేంద్రంలోని కోదండ రామాలయం అధ్యక్షునిగా రిక్కల సంజీవరెడ్డిని ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు, కాగా ఉపాధ్యక్షులు గా తిక్క రాజన్న, క్యాషియర్ గాగడ్డం రాజారెడ్డి, గౌరవ సలహాదరు గాజట్టెడి సంజీవ్ రెడ్డి , డైరెక్టర్లుగా గాండ్ల సాయి కళ్యాణ్, మామిడిపెల్లి లోకేష్,కల్లెడ వేణు,కవిడి సాయి రామ్, బొంగు రాజేష్ గౌడ్, గౌరవ అధ్యక్షులుగా పంబాల లక్ష్మణ్, ,తిక్క మల్లేష్, చిలుక అశోక్ లను ఎన్నుకున్నారు

తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ అని, సమాజహితం కొరకు పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలిసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని, అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. దాదాపు 80 ఏళ్ల క్రితమే తెలంగాణ గడ్డపై దొరల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఐలమ్మ పోరాటానికి జంగ్ సైరన్ మోగించారని, అణచివేత, దోపిడీకి వ్యతిరేకంగా భూమి, భుక్తి, హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం, సామాజిక



న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం కోసం ఆమె చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఎం. రవీందర్, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి

జిల్లా కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

గోదావరిఖని, ప్రభాతవార్త: న్యాయవాదుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ, సంక్షేమానికి కృషి చేయడంతో పాటు ప్రజలకు న్యాయం అందిం చడంలో న్యాయవాదుల పాత్రను మరింత బలోపేతం చేస్తామని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నాయకులు పేర్కొన్నా రు. పెద్దపల్లి జిల్లా సంఘం రెండో సమావేశం శనివారం గోదావరిఖ నిలోని ఆద్య ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా గౌరవ అధ్యక్షుడిగా అజయ్, అధ్యక్షుడిగా ఆసంపల్లి రవి, కార్యదర్శిగా ఎండీ ఉమర్, కోశాది కారిగా ఎండీ షానవాజ్, మహిళా కన్వీనర్‌గా రేష్మాను ఎన్నుకున్నారు. నూతన కమిటీ న్యాయవాదుల వృత్తిపరమైన సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలని నిర్ణయించింది.అనంతరం గోదావరిఖని పట్టణ కమిటీని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నూతి సురేష్, కార్యదర్శిగా లింగస్వామి, కోశాధికారిగా మార్కాపూరి తిలక్ ఎన్నికయ్యారు. సమావేశంలో న్యాయవాదుల సమస్య లు, హక్కులు, సంక్షేమం, న్యాయ వ్యవస్థలో వారి బాధ్యత తదితర అంశాలపై చర్చించారు. న్యాయవాదుల సమస్యలను సంబంధిత వేదికల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని పలువురు సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ, కార్యదర్శి వర్ధం సారథి, బార్ కౌన్సిల్ సభ్యురాలు, రాష్ట్ర మహిళా కన్వీనర్ చందాల శైలజ, వేణుగోపాల్‌తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను పలువురు న్యాయవాదులు అభినందించారు.

చాకలి ఐలమ్మ.. నేటి తరానికి ఆదర్శం..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమ పోరాట వనిత.. అణగారిన ప్రజల ఆశాదీపం చాకలి ఐలమ్మ సాయుధ పోరాట స్ఫూర్తి నేటి తరానికి, రాబోయే తరాలకు ఆదర్శమని ఆమె 131వ జయంతి వేడుకలను శనివారం హుజూరాబాద్, జమ్మికుంట, ఇల్లంద కుంట, కమలాపూర్, వీణవంక మండలాల పరిదిలో పలు రాజకీయ పార్టీల నేతలు, మున్సిపాలిటీ కార్యాలయాలలో రజక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట మారుతి నగర్‌లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగూరి ప్రశాంత్‌కుమార్ (దిలీప్), హుజూరాబాద్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, రజక సంఘం నాయకులు నిమ్మటూరి సాయికృష్ణ, సదానందం, చెల్పూర్ మేజర్ గ్రామపంచాయితీలో సర్పంచ్ వంతుడుపుల కస్తూరి, మాజీ సర్పంచ్ పొలంపల్లి శ్రీనివాస్‌రెడ్డిలు ఐలమ్మ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైరర్మన్ ముంతాజ్ అలీ (జావిద్), మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మార్కెట్ కార్యదర్శి మల్లేషం, పంజాల సదానందం గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, జిల్లా బిసి మోర్చా అధ్యక్షులు ఆకుల రాజేందర్, బిజెపి నాయకులు గుర్రం పర్శురాములు, కొత్తగట్టు భాస్కర్, జయరాజ్, గుడికందుల బాబు, మండల సాయిబాబా, గుండికందుల సదానందం, పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.





తీవ్ర మానసిక ఒత్తిడిలో ఎస్‌జిటీ ఉపాధ్యాయులు

పనిభారం తగ్గించాలని ఏం.ఇ.ఓ, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్‌కు వినతి

జూలపల్లి,ప్రభాతవార్త: ప్రస్తుతం పాఠశాలల్లో బోధనా కార్యక్రమాలతో పాటు వివిధ రకాల అదనపు పనులు, రికార్డుల నిర్వహణ, నివేదికల తయారీ, ఆన్‌లైన్ పనులు, ఇతర శాఖాపరమైన బాధ్యతలు నిర్వహించాల్సి రావడంతో ఎస్. జి.టీ ఉపాధ్యాయులపై పనిభారం, మానసిక ఒత్తిడి అధికమవుతోందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులపై ఉన్న అదనపు పనిభారాన్ని తగ్గించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించేందుకు అవసరమైన సమయం, దృష్టిని కేటాయించుకునే అవకాశం కల్పించాలని కోరుతూ జూలపల్లి మండల ఏం ఇ ఓ , తేలుకుంట కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్‌కు ఉపాధ్యాయులు వినతి పత్రం సమర్పించారు.వివిధ రకాల శాఖాపరమైన పనులు, రికార్డులు, నివేదికలు, ఆన్‌లైన్ విధులు నిర్వహించడంతో బోధనా సమయంపై ప్రభావం పడుతోందని వారు తెలిపారు. బోధనతో పాటు నిరంతరం అదనపు పనులు చేయాల్సి రావడం వల్ల ఉపాధ్యాయులు ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు.విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలంటే ఉపాధ్యాయులకు బోధనపై పూర్తిస్థాయిలో దృష్టి సారించే అవకాశం ఉండాలని వారు తెలిపారు.అనవసరమైన అదనపు పనిభారాన్ని సాధ్యమైనంత మేరకు తగ్గించి, బోధనా కార్యక్రమాలకు తగిన సమయం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ విషయాన్ని సానుకూలంగా పరిశీలించి, ఎస్. జి. టీ,ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి పనిభారం తగ్గించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఏం ఇ ఓ కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్‌ను ఉపాధ్యాయులు కోరారు.

నిరుద్యోగులు భారీ జాబ్ డ్రైవ్‌ను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి బస్సు డిపో సమీపంలోని టాస్క్ సెంటర్ ప్రాంగణంలో అక్టోబర్ 1న గురువారం రోజున భారీ జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. జిల్లా ఉపాధి శాఖ, టాస్క్ రీజినల్ సెంటర్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళాకు ఆసక్తిగల యువతీ, యువకులు ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు హాజరుకావాలని కోరారు. ఎల్.ఎన్. గ్రూప్ కంపెనీ, రేడియంట్ కంపెనీ, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, డిమార్ట్ సంస్థ, నీమ్యాన్స్ సంస్థలతో పాటు డేటా అనలిస్ట్ కోర్సులో ఉచిత శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ అర్హత కలిగిన అభ్యర్థులకు 18,000 రూపాయల నుండి 45,000 రూపాయల వరకు వేతనం ఉంటుందని వెల్లడించారు. అభ్యర్థులు ఇంటర్వ్యూలకు వెళ్లేటప్పుడు నూతన రెజ్యూమ్, తగిన గుర్తింపు పత్రాలతో రావాలని జిల్లా కలెక్టర్ సూచించారు.



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక

జిల్లా చైర్మన్‌గా ఎరబాటి వెంకటేశ్వర రావు, వైస్ చైర్మన్‌గా సాదుల వెంకటేశ్వర్లురాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా కావేటి రాజగోపాల్

పెద్దపల్లి, ప్రభాతవార్త: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా శాఖ నూతన కార్యవర్గం ఎన్నికయ్యింది. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈ ఎన్నికలు జరిగాయి. పోలింగ్ అనంతరం ఎన్నికల ఫలితాలను ఎన్నికల అధికారి, డిస్ట్రిక్ట్ ఎంప్లాగి!!మెంట్ ఆఫీసర్ ముస్త్యాల రాజశేఖర్ ప్రకటించారు. చైర్మన్‌గా ఎరబాటి వెంకటేశ్వర రావు, వైస్ చైర్మన్‌గా సాదుల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా పంపాటి శ్రీకాంత్ ఎన్నికయ్యారు. అలాగే రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా కావేటి రాజగోపాల్ ఎన్నికైనట్లు ప్రకటించారు. జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ఉప్పు రాజ్‌కుమార్, గంట్ల రామచంద్ర రెడ్డి, మహమ్మద్ అబ్దుల్ మోయిద్, మెడగోని వెంకటేష్, అల్వూరి సంపత్ రావు, వేల్పుల రమేష్, గూళ్ల అంజన్ కుమార్, దుడం వెంకట సాంబమూర్తి ఎన్నికయ్యారు. ప్రజలకు సేవలు అందించడం, విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో సహాయక కార్యక్రమాలు చేపట్టడం వంటి రెడ్ క్రాస్ సేవా కార్యక్రమాల్లో నూతన కార్యవర్గం కీలక పాత్ర పోషించనుంది. ఎన్నికల కార్యాలయం వెల్లడించిన వివరాల ప్రకారం కమిటీ, కార్యనిర్వాహకుల పదవీకాలం ఎన్నిక జరిగిన తేదీ నుంచి మూడు సంవత్సరాలు కొనసాగుతుంది. ఈ మేరకు కమిటీ పదవీకాలం 05 అక్టోబర్ 2029తో ముగియనుంది.



ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

గోదావరిఖని, ప్రభాతవార్త: భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం చాకలి ఐలమ్మ సాగించిన పోరాటం చరిత్రలో చిరస్మరణీయమని బీజేపీ నాయకురాలు కందుల సంధ్యారాణి అన్నారు. లేబర్‌కోర్టు సమీపంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద శుక్రవారం ఆమె ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఊరుకొండ అపర్ణ, గుండబోయిన భూమయ్య, అందె రాజ్‌కుమార్, బూడిద హర్ష, నడిగోటు రాజేందర్, కొట్టే నరేష్, వాకులా భరణం వేణు, మీశా వికాస్, చిట్టం అంజి తదితరులు పాల్గొన్నారు.

వీర్లపల్లికి ఇళ్ల స్థలాలు.. ఇందిరమ్మ టవర్లు

ఏళ్ల సమస్యకు పరిష్కారం.. కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:సొంతింటి స్థలం కోసం ఎదురుచూస్తున్న వీర్లపల్లి వాసుల సమస్యపై ఎట్టకేలకు కదలిక వచ్చింది. ఆర్ఎఫ్‌సీఎల్ ప్రభావిత ప్రాంతమైన 21వ డివిజన్‌లోని ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల టవర్లు నిర్మించాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ శుక్రవారం ఏకగ్రీవంగా తీర్మానించింది. దీంతో దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ప్రజలకు ఊరట కలగనుంది.ఈ నిర్ణయంపై 21వ డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్, డివిజన్ ఇన్‌చార్జి కొక్కిరాల శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపిన ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, మేయర్ మహంకాళి స్వామికి కృతజ్ఞతలు తెలిపారు.



అంగన్వాడి కేంద్రాల తనిఖీల్లో ప్రతికూల నివేదికలు రాకుండా లంచం డిమాండ్

రూ.63 వేలు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మెట్‌పల్లి సీడీపీవో

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

అంగన్‌వాడీ కేంద్రాల తనిఖీల్లో ప్రతికూల నివేదికలు నమోదు చేయకుండా ఉండేందుకు లంచం డిమాండ్ చేసి, స్వీకరిస్తున్న మెట్‌పల్లి సీడీపీవో దారోజు పద్మ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కారు. శనివారం కరీంనగర్ ఏసీబీ యూనిట్ అధికారులు ఇన్‌చార్జి డీఎస్పీ గొరె మధు ఆధ్వర్యంలో నిర్వహించిన ట్రాప్‌లో రూ.63 వేల నగదు తీసుకుంటుండగా ఆమెను పట్టుకున్నారు.ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మెట్‌పల్లి అర్బన్ సెక్టార్ పరిధిలో 21 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. తనిఖీల సందర్భంగా ప్రతికూల వ్యాఖ్యలు నమోదు చేయకుండా ఉండేందుకు ఒక్కో కేంద్రం నుంచి నెలకు రూ.1,000 చొప్పున లంచం డిమాండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. మూడు నెలలకు 21 కేంద్రాలకు కలిపి రూ.63 వేలు డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు.కార్యాలయ ప్రాంగణం వెలుపల ఫిర్యాదుదారుడి నుంచి రూ.63 వేల నగదు స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పద్మను అదుపులోకి తీసుకున్నారు. లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఆమెను అరెస్టు చేసి కరీంనగర్‌లోని



ఎస్‌పీఈ, ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.లంచం అడిగితే 1064కు ఫిర్యాదు: ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. వాట్సాప్ 9440446106 ద్వారా కూడా సమాచారం ఇవ్వవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట కళాకారుల మోన దీక్ష

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త

: లలిత కళా సమితి కి చెందిన భూమి ఆక్రమణలపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కళాకారులు శనివారం మున్సిపల్ కార్యాలయం ఎదుట మోన దీక్ష చేపట్టారు. తొలుత చావిడి చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం సుమారు 100 మంది కళాకారులు దీక్ష శిబిరానికి చేరుకున్నారు. లలిత కళా సమితి కి చెందిన భూమి ఆక్రమణదారులపై సంబంధిత అధికారులు తక్షణమే న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అధికారులు స్పందించని పక్షంలో పాత బస్టాండ్, శాస్త్రి చౌరస్తాలో భారీ ధూంధాం కార్యక్రమం నిర్వహిస్తామని, సంబంధిత కార్యాలయాలను ముట్టడించడంతో పాటు రిలే నిరాహార దీక్షలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో మెట్‌పల్లి డివిజన్ సాధన సమితి అధ్యక్షుడు



తోకల సత్యనారాయణ, నాంపల్లి గట్టయ్య, దేశీరాజు దేవలింగం, జిల్లా రంగస్థల కళాకారుల ఐక్య వేదిక కన్వీనర్ కోటగిరి వెంకటస్వామి, ఇల్లెందుల కృష్ణమాచారి, లలిత కళా సమితి అధ్యక్షుడు గోధూరు మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టెల గంగాధర్, ప్రధాన కార్యదర్శి కోటగిరి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

వినాయకుని లడ్డూ.. సంజయన్న

కేమల్లాపూర్, ప్రభాతవార్త:

రాఘవపేట పటేల్స్ యూత్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన లడ్డూ లక్కీ డ్రాలో కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ పేరు మీద బీఆర్ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీరాముల సురేష్ కూపన్ నమోదు చేశారు. లక్కీ డ్రాలో సంజయ్ పేరు రావడంతో పటేల్స్ యూత్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆనందం వ్యక్తం చేశారు.లక్కీ డ్రాలో వచ్చిన లడ్డూను శనివారం మెట్‌పల్లిలోని ఎమ్మెల్యే నివాసంలో శ్రీరాముల సురేష్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వినాయకుడి ఆశీస్సులతో లభించిన లడ్డూ ప్రసాదాన్ని తన స్వగ్రామమైన రాఘవపేట ప్రజలందరికీ పంచాలని కోరారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో



జీవించాలని, పంటలు సమృద్ధిగా పండాలని వినాయకుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో టీఆర్ఎస్వీ నియోజకవర్గ నాయకుడు బైరి రవికుమార్ యాదవ్, గ్రామాభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ మైలారపు లక్ష్మీనర్సయ్య, పటేల్స్ యూత్ సభ్యుడు బండి కమలాకర్, బీఆర్ఎస్ నాయకుడు మంగళరపు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాచీన క్రీడలను గుర్తుచేసేలా పోటీలు

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :

వాసవి క్లబ్ గ్రేటర్ మెట్‌పల్లి ఆధ్వర్యంలో శనివారం స్థానిక ఇందిరానగర్ ఎంపీపీఎస్ పాఠశాలలో పిల్లలు, పెద్దలకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. ప్రాచీన క్రీడలను గుర్తు చేసుకోవాలనే ఉద్దేశంతో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు ఈ పోటీలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.పోటీల అనంతరం విజేతలకు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కోట కిరణ్‌కుమార్, అధ్యక్షుడు



కొండూరి రాజేష్, కార్యదర్శి గుండ శివకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ తయార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త :

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మెటుపల్లి మండల పరిధిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు పొందిన రఘుపతిరావు, మారుతి ప్రసాద్, రవీందర్, శారద, ప్రమీల, రాజేంద్ర ప్రసాద్‌లను శనివారం పట్టణంలోని హనుమాన్ నగర్ లో గల అభయ హస్త

హనుమాన్ ఆలయ ప్రాంగణంలో 7వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ బీజేపీ ఫ్లోర్ లీడర్ ధర్మపురి స్వరూప-వేణుగోపాల్ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్, సోషల్ మీడియా కన్వీనర్ పాసికంటి శ్రీనివాస్, బిజెపి నాయకులు నూనె క్రాంతి, తోకల సత్యనారాయణ, బీజేవైఎం పట్టణాధ్యక్షుడు రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి:

జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి నరేశ్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

ఎస్ఐఆర్ పేరుతో ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి, 3వ వార్డు కౌన్సిలర్ బత్తుల నరేశ్ ఆరోపించారు.

జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు మెట్‌పల్లి కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల సంఘం స్వతంత్రంగా పనిచేయాలని, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలు తమ ఓటు హక్కును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, నాయిని సురేష్, జంగిటి రాజేందర్, చిలువేరి దిలీప్ గౌడ్,పన్నాల మాధవరెడ్డి, బొల్లం రఘు తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



అబ్దుల్ బారి కుటుంబాన్ని పరామర్శించిన జువ్వాడి నర్సింగరావు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

ప్రముఖ వ్యాపారవేత్త అబ్దుల్ బారి మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు సంతాపం వ్యక్తం చేశారు. శనివారం అబ్దుల్ బారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా అబ్దుల్ బారి మృతి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సన్నిహితులకు తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని ప్రార్థించారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం



కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, కరంచంద్, లింబాద్రి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :

చాకలి ఐలమ్మ రైతాంగ హక్కుల కోసం చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్, టీపీసీసీ సీనియర్ నాయకులు, సుప్రీంకోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరంచంద్, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి కొనియాడారు. చాకలి ఐలమ్మ 41వ జయంతి సందర్భంగా శనివారం మెట్‌పల్లి పట్టణంలోని పాత బస్టాండ్‌లోని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అప్పటి జమిందారీ వ్యవస్థలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులకు వ్యతిరేకంగా ఐలమ్మ పోరాడారని తెలిపారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భాగస్వామ్యమై భూస్వాముల అక్రమాలను వ్యతిరేకించారని గుర్తుచేశారు. భూమిపై హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం పోరాడిన తొలి మహిళా ఉద్యమ నాయకుల్లో ఐలమ్మ ఒకరని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో కొమిరెడ్డి విజయ్ ఆజాద్, రజక సంఘం నాయకులు వంతడుపుల లక్ష్మణ్, కలికోట వేణు, డాక్టర్ లక్ష్మణ్, పిప్పర రాజేష్, ఆకుల ప్రవీణ్ సురభి అశోక్‌తో పాటు వివిధ కుల సంఘాల ప్రముఖులు పాల్గొన్నారు

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

మల్లాపూర్ ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని వేంపల్లి లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామంలో ప్రధాన చౌరస్తా ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహంకు వేంపల్లి రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రొడ్డ హారిక రాజు.తోట గంగారెడ్డి.నాయకులు శ్రీనివాస్.వార్డుమెంబర్ జలపతిరెడ్డి. ఇస్లావత్ శంకర్.రజక సంఘ పెద్దలు గొల్లపల్లి గంగాధర్.రాగెల్లి కాశయ్య.చింతలపెల్లి నారాయణ.రాగెల్లి కోండయ్య.రజక మండల మాజీ అధ్యక్షుడు కండెల నాగేష్.ఆరెల్లి చిన్న భూమయ్య.ఆరెల్లి సంజీవు.రజక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల సభను విజయవంతం చేయాలి..కాంగ్రెస్ నేతల పిలుపు

సిరిసిల్ల సభకు ప్రజలు భారీగా తరలిరావాలి.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగేలా రాజు.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.ఈ నెల 30న సిరిసిల్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు.ఈ మేరకు తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మునిగేలా రాజు ఆధ్వర్యంలో శనివారం సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సభను విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాల పై చర్చించారు.గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ దోపిడీ,అవినీతిని ప్రజల ముందు ఉంచేందుకే సీఎం సిరిసిల్లకు వస్తున్నారని నాయకులు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని



కార్యకర్తలకు సూచించారు.ప్రతి గ్రామం నుంచి నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సిరిసిల్ల సభను బలప్రదర్శనగా నిలపాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మునిగల రాజు, సర్పంచులు,మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

వరి పంటను కబళిస్తున్న కంకి నల్లి,సుడిదోమ

రైతులు అప్రమత్తంగా ఉండాలి.వ్యవసాయ అధికారి సంజీవ్

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.మండలంలో వరి సాగు చేస్తున్న రైతులను కంకి నల్లి, సుడిదోమ పురుగులు ఆందోళనకు గురిచేస్తున్నాయి. చివరి దశలో ఉన్న వరి పంట పై ఈ రెండు పురుగుల ప్రభావం తీవ్రంగా ఉండటంతో దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని వ్యవసాయ శాఖ అధికారి సంజీవ్ అన్నారు.ప్రస్తుతం వరి పొలాల్లో కంకులు వేసే దశలో ఉండటంతో కంకి నల్లి ఆశిస్తోంది.దీని వల్ల గింజలు నల్లబడి పొల్లుగా మారడం,గింజలు గిలుకగా,చిలుక ముక్కు ఆకారంలోకి మారిపోతున్నాయని రైతులు వాపోతున్నారు. అలాగే సుడిదోమ పిలకల మొదళ్లలో చేరి రసం పీల్చడం వల్ల పైరు మొత్తం ఎండిపోయి హాపర్ బర్న్ కు గురవుతోందని తెలిపారు.కంకి నల్లి నివారణకు ఎకరాకు స్పైరోమెసిఫెన్ 22.9!! ఎస్ సి 100 మి.లీ + ప్రొపికోనజోల్ 25!! ఈ సి 250 మి.లీ కలిపి పిచికారీ చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. మందు పిచికారీ సాయంత్రం వేళల్లో మాత్రమే చేయాలని, ఉదయం పూత సమయంలో మందులు వాడరాదని స్పష్టం చేశారు.సుడిదోమ నివారణకు ట్రైఫ్లుమేజోపైరిమ్ 10!! ఎస్ సి 94 మి.లీ లేదా పైమెట్రోజైన్ 50!! డబ్ల్యూ



జి 120 గ్రాములను ఎకరాకు పిచికారీ చేయాలి. మందు పిలకల మొదలుకు తగిలేలా కొట్టడం, పొలంలో నీటిని 34 రోజులు తీసేసి ఆరబెట్టడం, యూరియా ఎరువును మితంగా వాడటం ద్వారా పురుగు ఉధృతిని అరికట్టవచ్చని వ్యవసాయ అధికారులు తెలిపారు. రైతులు అప్రమత్తంగా ఉండి సకాలంలో నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.

సిరిసిల్లపై సీఎం కన్ను పడింది

ఇక్కడి ప్రజల పంట పండినట్లే

ఈనెల 30న జరగనున్న సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి

వ్యవసాయ శాఖ చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 30న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొననున్న భారీ బహిరంగ సభ నేపథ్యంలో శనివారం జిల్లా కేంద్రంలో మణికంఠ గార్డెన్స్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు దుద్దిల శ్రీధర్ బాబు అడ్లూరు లక్ష్మణ్ కుమార్ వక్కు బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, విజయ రమణారావు నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ శాసనసభలో సీఎం తర్వాత ఆది శ్రీనివాసేనని "ఎన్నో పోరాటాలు చేసి గెలిచిన ఖిపట్టుబట్టిన విక్రమార్కుడుఖి మన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అని శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తర్వాత ఆది శ్రీనివాస్ చెప్పిందే వేదమన్నారు. ఆయన మంచి మనసు, ఉదాత్తమైన స్వభావం గల నాయకుడు. వేములవాడ రాజన్న ఆలయాభివృద్ధికి ఆది శ్రీనివాస్ ఎంతగానో కృషి చేస్తున్నారు, ఆయన కోరిక మేరకే ఆలయ విస్తరణ, అభివృద్ధి వేగంగా జరుగుతున్నాయి" అని తుమ్మల కొనియాడారు.సిరిసిల్ల నియోజకవర్గంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తుమ్మల తెలిపారు. "సిరిసిల్లపై సీఎం కన్ను పడింది, ఇక ఇక్కడి ప్రజల పంట పండినట్లే. సీఎం ఈ ప్రాంతాన్ని ఎందుకు ఎంచుకున్నారో అందరూ అర్థం చేసుకోవాలన్నారు. సిరిసిల్ల వేదికగా జరిగే సభ రాష్ట్ర, దేశ రాజకీయాల్లో పెద్ద ఎత్తున చర్చకు దారితీయాలన్నారు . గతంలో అహంకారంతో వ్యవహరించిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతానని శపథం చేసి రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చారు" అని పేర్కొన్నారు.రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం అడ్డుపడ్డా రేవంత్ రెడ్డి వెనకడుగు వేయకుండా పాలన సాగిస్తున్నారని మంత్రి తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఎగ్గొట్టిన బాకీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తోందని నేతన్నల కోసం యార్న్



డిపోను ఏర్పాటు చేయడమే కాకుండా వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామన్నారు. గత బిఆర్ఎస్ హయాంలో కాంగ్రెస్ కార్యకర్తలపై కక్షపూరితంగా బనాయించిన కేసులను ఎత్తివేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని కార్యకర్తల ఆత్మగౌరవాన్ని కాపాడటం, వారి సంక్షేమాన్ని చూసుకోవడం మా ప్రాథమిక బాధ్యత అన్నారు. సిరిసిల్ల ప్రాంతంలో ఏ సమస్య వచ్చినా, ఏం కావాలన్నా ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి ముందుండి చూసుకుంటారని తుమ్మల తెలిపారు.ప్రస్తుతం దేశ రాజకీయాల్లో పెద్ద ఎత్తున మార్పులు వస్తున్నాయని, నరేంద్ర మోదీ, అమిత్ షా స్వార్థ రాజకీయాలు చేస్తున్నారని తుమ్మల విమర్శించారు. ఉత్తరాదినే కాకుండా దక్షిణ భారతదేశాన్ని కూడా ఆక్రమించుకోవాలని బీజేపీ చూస్తోందని, అయితే బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే ఆ పార్టీని ప్రజలు నిలదీసే రోజులు దగ్గరపడ్డాయని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన కోరిక అని, అందుకు అనుగుణంగా ఈ నెల 30న జరుగనున్న సభను విజయవంతం చేయడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూఈ నెల 30న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొనే భారీ బహిరంగ సభను కాంగ్రెస్ శ్రేణులంతా సమష్టిగా కృషి చేసి విజయవంతం చేయాలని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. సభకు జనసమీకరణ విషయంలో ప్రతి ఒక్కరూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు.గత ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై అడ్డగోలుగా కేసులు పెట్టిందని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కూడా అనేక కేసులు నమోదు చేసిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిరిసిల్ల నియోజకవర్గంలో సుమారు రూ.1,000 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని శ్రీధర్‌బాబు తెలిపారు. భవిష్యత్‌లో సిరిసిల్ల నుంచి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లాలోని పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

సిరిసిల్ల వార్త



ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

నివాళులర్పించిన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించారు. శనివారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూల మాలల అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ వేసి, ఘనంగా నివాళులు అర్పించారు . అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, రజక సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలిగా, సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారన్నారు. బానిసత్వానికి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి సమాజంలో చైతన్యాన్ని నింపిన వీరనారి చాకలి ఐలమ్మని కొనియాడారు.ఆమె పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎస్.ఐ శ్రవణ్ యాదవ్, కార్యాలయ సిబ్బంది , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళి



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రంతో పాటు పెద్దలింగాపూర్, అనంతారం, కందికట్కూర్ తదితర గ్రామాలలో శనివారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.పలువురు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన ధైర్య సాహసాలు చరిత్రలో నిలిచిపోయాయని కొనియాడారు.భూమి కోసం,హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం నేటి తరానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తుందని,ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు రాజు,వసంత,రజితతో పాటు ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మునిగల రాజు ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె చేసిన పోరాటాలు,తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె పాత్రను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మెడికవర్‌లో అరుదైన మైక్రోస్కోపిక్ న్యూరో సర్జరీ

ప్రాణాపాయ స్థితిలో వచ్చిన మహిళకు విజయవంతంగా చికిత్స

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త: మెదడులో రక్తస్రావంతో పాటు అన్యురిజం కారణంగా ప్రాణాపాయ స్థితిలో ఆస్పత్రికి వచ్చిన 60 ఏళ్ల మహిళకు కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి వైద్యులు అత్యంత క్లిష్టమైన మైక్రోస్కోపిక్ న్యూరో సర్జరీని విజయవంతంగా నిర్వహించినట్లు వైద్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్యులు మాట్లాడుతూ ప్రస్తుతం ఆమె ఆరోగ్యంగా ఉండటమే కాకుండా తన పనులను తానే చేసు కుంటున్నట్లు వైద్యులు శస్త్రచికిత్సకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం బాదంపల్లికి చెందిన 60 ఏళ్ల కూరగాయల వ్యాపారి కౌసల్య రోజువారీ పనుల్లో భాగంగా ఉదయం లేచి పనులు చేసు కుంటుండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం వెంటనే కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రికి తరలించాలని సూచించారు. స్పృహ కోల్పోయిన స్థితిలో మెడికవర్ ఆస్పత్రికి చేరుకున్న కౌసల్యకు



వైద్యులు అత్యవసరంగా సీటీ స్కాన్ నిర్వహించగా మెదడులో రక్తస్రావం జరిగినట్లు గుర్తించారు. తదుపరి పరీక్షల్లో మెదడులోని రక్తనాళంలో అన్యురిజం ఉన్నట్లు నిర్ధారించారు. రక్తనాళం గోడ బలహీనపడటంతో ఒక ప్రాంతంలో బెలూన్‌లా ఉబ్బిపోయే పరిస్థితినే అన్యురిజం అంటారని, అది చిట్లినప్పుడు మెదడులో రక్తస్రావం జరిగి ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడుతుందని వైద్యులు వివరించారు. కౌసల్యకు అన్యురిజం రప్చర్ అయ్యే పరిస్థితిలో అత్యంత క్లిష్టంగా మారిందని, ఆలస్యం జరిగితే ప్రాణాలకు ముప్పుతో పాటు తీవ్రమైన న్యూరోలాజికల్ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని తెలిపారు. దీంతో ఎమర్జెన్సీగా శస్త్రచికిత్స చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. కుటుంబ సభ్యులకు పరిస్థితి, శస్త్రచికిత్సలో ఉన్న హెవీ రిస్క్ గురించి వివరించి వారి సమ్మతితో అత్యంత క్లిష్టమైన మైక్రోస్కోపిక్ న్యూరో సర్జరీ నిర్వహించినట్లు వెల్లడించారు. అత్యాధునిక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్య బృందం, ఎమర్జెన్సీ సేవలు అందు బాటులో ఉండటంతో సకాలంలో చికిత్స అందించి రోగి ప్రాణాలను కాపాడగలి గామని వైద్యులు పేర్కొ న్నారు. పేషెంట్ కౌసల్య కుమారుడు మహేష్ మాట్లా డుతూ.. తన తల్లి ఉదయం ఒక్కసారిగా కుప్పకూలి పోవడం, పరిస్థితి చూసిన కొందరు ఆమె బతకడం కష్టమని చెప్పడంతో భయాందోళనకు గురయ్యామని పేర్కొన్నారు. అయితే మెడికవర్ వైద్యులు అత్యవసరంగా స్పందించి క్లిష్టమైన శస్త్రచికిత్స నిర్వహించి తన తల్లిని సాధారణ స్థితికి తీసుకువచ్చారని, ప్రస్తుతం ఆమె తన పనులు తాను చేసు కుంటుం డటం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆస్పత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో న్యూరో సర్జన్ డాక్టర్ రాజీవ్‌రెడ్డి, అనెస్థీషియా హెడ్ డాక్టర్ వినయ్, ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ సత్యనారాయణ, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, దాసరి చంద్రశేఖర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆటపాటలతోనే పసికూనల ప్రగతి

జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామంలో పోషణ మాసంలో భాగంగా నిర్వహించిన ప్రారంభ బాల్య సంరక్షణ,విద్యా దినోత్సవ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్ పాల్గొని ప్రసంగించారు.మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసున్న చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ఆటలు,పాటలు,కథలు,చిత్రలేఖనం వంటి ఆట ఆధారిత అభ్యాసం ఎంతగానో దోహదపడుతుందని ఆయన స్పష్టం చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలు పిల్లల్లో శారీరక,మానసిక, సామాజిక,భావోద్వేగ,భాషా నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. చిన్న వయస్సు నుంచే పిల్లలకు పోషకాహారం, ఆరోగ్యం,పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు పాఠశాల పూర్వ విద్యకు వారిని సిద్ధం చేయాలని ఆయన సూచించారు. చిన్నారులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తూ,వారి ప్రతిభను వెలికితీసేందుకు తల్లిదండ్రులు, అంగన్‌వాడీ, ఆరోగ్య సిబ్బంది సమాజం సమష్టిగా భాగస్వాములు కావాలని



పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ కవిత మాట్లాడుతూ పోషకాహారమే ఆరోగ్యకరమైన కుటుంబానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన తల్లి,ఆరోగ్యవంతమైన బిడ్డ ద్వారానే ఆరోగ్య వంతమైన సమాజం సాధ్యమవుతుందని,ప్రతి కుటుంబం పిల్లల పోషణ, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ జయప్రద,ఏసీడీపీఓ రాజశ్రీ,పర్యవేక్షకులు పవిత్ర, లావణ్య, ఆరోగ్య వైద్య అధికారులు శ్రీదేవి, సౌమ్యలతో పాటు అంగన్‌వాడీ టీచర్లు జయప్రద,పద్మజ,జలజ,రాజమణి,స్వప్న, జమున, సరిత, గీత, మమత,ఆశా కార్యకర్తలు, స్థానిక ప్రజలు,తల్లులు,చిన్నారులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం

: జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ..

క్షేత్ర స్థాయిలో కష్టపడి విధులు నిర్వర్తించిన అదికారులు, సిబ్బందిని అభినందించిన ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఈ నెల 14వ తేదీన ప్రారంభమైన గణేష్ నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో ప్రశాంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమిష్టి కృషితో నిమజ్జనాన్ని ప్రక్రియ పూర్తి చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. జిల్లాలో 3500 పైగా గణేష్ మండపాల నుండి విగ్రహాలు శాంతియుత వాతావరణంలో నిమజ్జనం చేయబడ్డాయిని నిమజ్జన ప్రాంతాల్లో పోలీసులు, రెవెన్యూ, మున్సిపల్, అగ్నిమాపక, ఆరోగ్యశాఖలు సిబ్బంది సహకారంతో సమన్వయంగా పనిచేయడం వల్ల ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదని ఎస్పీ గారు అన్నారు. గడిచిన 11 రోజులపాటు 24 గంటలు పని చేసిన పోలీస్ అధికారులు, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది యొక్క కృషి వల్లనే గణేష్ ఉత్సవాలను విజయవంతంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకున్నామని దీనికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినందించారు. అదేవిధంగా నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణలో ట్రాన్స్ జెండర్స్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు సక్రమంగా విధులు నిర్వర్తించి తమ వంతు పాత్ర పూర్తి చేసినందుకు అభినందనలు తెలియజేశారు.జిల్లా ప్రజలు, మండపాల నిర్వాహకుల సహకారం వల్ల గణేష్ ఉత్సవాలు,నిమజ్జనం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండ సాఫీగా ముగిసిందని ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, మండపాల నిర్వాహకులకు ఎస్పీ గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోవు రోజుల్లో జరిగే పండుగలను ఇదే స్ఫూర్తితో జరుపుకోవాలని కోరారు.

బీజేపీ జగిత్యాల పట్టణ అధ్యక్షుడిగా కాశెట్టి తిరుపతి నియామకం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ శాఖ అధ్యక్షుడిగా కాశెట్టి తిరుపతి నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాచకొండ యాదగిరిబాబు అధికారిక నియామక ఉత్తర్వులను జారీ చేశారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నియామక ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని వెల్లడించారు. ఈ సందర్భంగా డాక్టర్ యాదగిరిబాబు మాట్లాడుతూ, జగిత్యాల పట్టణంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, ప్రజా సమస్యలపై పోరాడేందుకు నూతన నాయకత్వం నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి నూతన పట్టణ అధ్యక్షుడు కాశెట్టి తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు. తిరుపతి నియామకం పట్ల పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

జగిత్యాల వార్త

మొరపల్లిలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ మొరపల్లి గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ఐలమ్మ విగ్రహానికి జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్,రజక సంఘ నాయకులు, మహిళలు, స్థానిక బిఆర్ఎస్ నాయకులు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ కేవలం ఒక రజక సామాజిక వర్గానికి మాత్రమే పరిమితం కాదని, బహుజనుల ఆత్మగౌరవానికి, అణగారిన వర్గాల హక్కుల పోరాటానికి ప్రతీక అని కొనియాడారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ స్ఫూర్తితోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని గుర్తుచేశారు. సమాజంలోని రుగ్మతలను తొలగించేందుకు శ్రమించిన రజకుల సంక్షేమం కోసం గత బిఆర్ ఎస్ ప్రభుత్వంలో ఉచిత విద్యుత్,దోబీఘాట్ల నిర్మాణం వంటి అనేక పథకాలను అమలు చేసినట్లు తెలిపారు.అనంతరం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ ఆనాడు చాకలి ఐలమ్మ భూమి హక్కుల కోసం పోరాటం చేస్తే, నేడు సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల భూములను గుంజుకుంటున్నారని ఆరోపించారు.ప్రజలకు తెలియకుండానే వారి భూములను 22ఎ నిషేధిత జాబితాలో చేర్చుతున్నారని,రాష్ట్రంలో మళ్లీ భూమి హక్కుల కోసం ఐలమ్మ తరహా పోరాటాలు చేయాల్సిన పరిస్థితి దాపురించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ సబ్బండ వర్గాలకు కేసీఆరే శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి,ఉప సర్పంచ్ గంగరాజు,వార్డ్ సభ్యులు రోజా విజయ్,నాయకులు లింగారెడ్డి, గంగారావు,గంగారెడ్డి,అబ్బుల్,అర్షిత్ రావు, రామ్మోహన్ రెడ్డి, రజక సంఘం నాయకులు లింగన్న, ప్రశాంత్, నారాయణ, గంగన్న, తిరుపతి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ సాయుధ పోరాటంలో ధైర్యసాహసాలతో పోరాడి, ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి అదనపు ఎస్పీ చేతన్ నితిన్,, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ చేతన్ నితిన్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల హక్కులు, సామాజిక న్యాయం, పేదల హక్కుల కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. ఆమె ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం కోసం చాకలి ఐలమ్మ చేసిన త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆమె ఆశయాలను స్మరించుకుంటూ సమాజంలో సమానత్వం, న్యాయం, ఆత్మగౌరవం కోసం కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో తి.వీ. శ్రీనివాస్, ఆర్.ఐ. వేణుతో పాటు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముమ్మరంగా నిమజ్జన వ్యర్థాల తొలగింపు

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో వినాయక నిమజ్జన కార్యక్రమం ముగియడంతో, నీటి వనరుల్లో పేరుకుపోయిన విగ్రహాల శకలాలు, ఇతర వ్యర్థాల తొలగింపు ప్రక్రియను నగరపాలక సంస్థ వేగవంతం చేసింది. చింతకుంట కెనాల్, కొత్తపల్లి, మానకొండూర్ నిమజ్జనం పాయింట్ల వద్ద పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించేందుకు ప్రత్యేక సిబ్బంది, క్రేన్లు, జేసీబీలతో ముమ్మరంగా పారిశుధ్య పనులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ తో కలిసి చింతకుంట కెనాల్ నిమజ్జనం పాయింట్‌ను శనివారం క్షేత్రస్థాయిలో సందర్శించారు. వ్యర్థాల తొలగింపు ప్రక్రియను, పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్ అధికారులకు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిమజ్జనం వ్యర్థాలను తొలగించడం జరుగుతుందని తెలిపారు. ప్రధాన పాయింట్ల వద్ద అధికారుల, సిబ్బందిని నియమించి యంత్రాల సహాయంతో విగ్రహాల వ్యర్థాలను



తొలగించడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత వ్యర్థాలను వాహనాలతో సురక్షి త ప్రాంతాలకు తరలించి, పూడ్చివేయడం జరుగుతుందని తెలిపారు. నీటి వనరులు కలుషితం కాకుండా, నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు కలగకుండా నిమజ్జనం చేసిన విగ్రహాల శకలాలను, ఇతర వ్యర్థాలను పూర్తి స్థాయిలో తొలగించాలని అధికారులు సిబ్బందిని ఆదేశించారు. వ్యర్థాల తొలగింపు ప్రక్రియను అత్యంత వేగవంతంగా పూర్తి చేసి, పరిసరాలను పరిశుభ్రంగా మార్చాలని సిబ్బందికి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

గొల్ల కురుమల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

13 రూపాయలకే గొర్రెకు బీమా రుణమాఫీకి చర్యలు తర్వాత తరం అభివృద్ధికి విద్య అవసరం పశు సంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గొర్రెలు, మేకల బీమా పథకం ప్రారంభం

కరీంనగర్, ప్రభాతవార్త :

గొల్ల కురుమల సామాజిక ఆర్థిక రాజకీయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి అభివృద్ధికి మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని పశు సంవర్ధక, డెయిరీ అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. కరీంనగర్ జిల్లా పద్మ నగర్ లోని ఇందిరా గార్డెన్స్ లో శనివారం ఏర్పాటు చేసిన కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం సర్వసభ్య సమావేశానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి హాజరయ్యారు. ఇదే కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెలు, మేకల బీమాకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి పథకం ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. ఈ సమావేశంలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు గొల్ల కురుమలకు అనేక వాగ్దానాలు చేసి వారిని అభివృద్ధి చేసిన సందర్భం లేదని అన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కులవృత్తిదారులను ప్రోత్సహిస్తుందని, వారిని అన్ని రంగాల్లో ముందుంచేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. గొల్ల కురుమలు జీవాలను మేపేందుకు నెలల తరబడి వలస వెళ్తారని, ఈ సమయంలో వారికి అనేక ప్రమాదాలు వచ్చి ఉంటాయని తెలిపారు. గొర్రెలతో పాటు పెంపకం దారులకు తగిన బీమా కల్పించేలా చూస్తామని తెలిపారు. ఏడాదికి కేవలం 13 రూపాయలు చెల్లించి ఒక గొర్రె లేదా మేకకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని తెలిపారు. మిగతా సొమ్ము ప్రభుత్వం భరిస్తుందని అన్నారు. ప్రతి శనివారం హైదరాబాద్కు ఇతర రాష్ట్రాల నుండి వేలకొద్దీ గొర్రెలు మేకలు అమ్మకానికి వస్తాయని తెలిపారు. తెలంగాణలోనూ ఈ దిశగా పెంపకం దారులు ఉత్పత్తిని పెంచాలని సూచించారు. గొర్రెల పెంపకం దారులపై ఉన్న రుణాల మాఫీకి తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా అవినీతికి ఆస్కారం లేకుండా విజిలెన్స్ సహకారంతో గొర్రెల పెంపకం దారులకు మరిన్ని పథకాలు అమలు చేస్తామని అన్నారు. తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, తర్వాత తరం మరింత అభివృద్ధి చెందేలా ప్రోత్సహించాలని సూచించారు.రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు, కులవృత్తిదారుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 750 వరకు గొల్ల కురుమల సహకార సంఘాలు 3200 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవం చేసుకోవడం అభినందనీయమని అన్నారు. అనేకమంది సభ్యులు 55 సంవత్సరాలకు పింఛన్ ఇవ్వాల్సిందిగా కోరుతున్నారని తెలిపారు. కులవృత్తిదారులందరికీ 55 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాల్సిందిగా ప్రతిపాదిస్తామని తెలిపారు. ఇందిరమ్మ బీమా పథకంలో భాగంగా కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల బీమాకు కేబినెట్ ఆమోదం తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. గొర్రెల పెంపకానికి ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను సంఘాలకు కేటాయించాల్సిందిగా చర్యలు తీసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరిని కోరారు. ఎన్ సి డి సి రుణాన్ని మాఫీ చేయాల్సిందిగా ముఖ్యమంత్రి ముందు ప్రతిపాదన ఉంచుతామని తెలిపారు. అలాగే కరీంనగర్లో హోల్ సేల్ మాంసం విక్రయాల మార్కెట్ ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. భావి తెలంగాణ అభివృద్ధికి విద్య ఎంతో అవసరమని తెలిపారు. ఆర్థికంగా ఎదగడమే కాకుండా పోటీ ప్రపంచంలో నిలబడాలంటే చదువు ఎంతో అవసరమని అన్నారు. కుల వృత్తులను కాపాడుకుంటూనే తమ బిడ్డల చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలని గొల్ల కురుమలకు సూచించారు.

పోలంపల్లి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా పోషణ్ మహా కార్యక్రమం

తిమ్మాపూర్, ప్రభాత వార్త



తిమ్మాపూర్ మండలం పోలంపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసంలో భాగంగా పోషణ్ మహా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి హాజరై మాట్లాడారు. ఈ సంవత్సరం పోషణ మాసం సందర్భంగా సెప్టెంబర్ 9 వ తేదీ నుండి అక్టోబర్ 8 వ తేదీ వరకు పోషణ కార్యక్రమాలు జరుపుకుంటున్నామని అన్నారు. మన అంగన్వాడి మన బాధ్యత అనే భావనతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరు అంగన్వాడి సేవలు వినియోగించుకోవాలని సరైన పోషణ తో సరైన ఆరోగ్యం సాధ్యమవుతుందని అన్నారు. కేవలం పోషకాహారమే కాకుండా పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, పోలంపల్లి గ్రామ సర్పంచ్ గుంటి లావణ్య మల్లేశం, నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ పెరుక రవీందర్, సిడిపిఓ శ్రీలత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కుమార్, అంగన్వాడి సూపర్వైజర్ పద్మ, హై స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం టి యాదాదేవి, ఉప సర్పంచ్ లు పోషణ్ అభియాన్ డిసి ప్రమీల, బీసీ ప్రణీత, సఖి కేంద్ర బాధ్యులు కవిత, హెల్త్ సూపర్వైజరులు, ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, పిల్లలు, కిషోర బాలికలు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

గ్రామాల అభివృద్ధి కోసం రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. గ్రామాల అభివృద్ధే సర్పంచుల ప్రధాన లక్ష యంగా ఉండాలని అన్నారు.తిమ్మాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజీవ్ మల్లోత అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.పాఠశాలలపై ప్రత్యేక దృష్టిరాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. విద్యతోనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని అన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలన్నదే ప్రభుత్వ లక్ష యమని పేర్కొన్నారు.ఇందులో భాగంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. సర్పంచులు తరచూ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలు, మౌలిక వసతుల పరిస్థితి, పాఠశాల నిర్వహణపై ఆరా తీయాలని అన్నారు. సమస్యలను గుర్తించడంతో పాటు వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.సిబ్బందిపై పర్యవేక్షణ బాధ్యత సర్పంచులదే..గ్రామ పంచాయతీ సిబ్బంది పనితీరుపై సర్పంచులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సూచించారు. గ్రామాల పరిశుభ్రత, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.సమావేశంలో తిమ్మాపూర్ మండల తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాధికారి శ్రీనివాస్, ఏపీఎం సంపత్, పంచాయతీరాజ్ ఏఈ స్నేహజ్యోతి, ట్రాన్స్కో ఏఈ ఖాసీం, నుస్తులాపూర్ ప్యాక్స్ చైర్మన్ గోపు మల్లారెడ్డితో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త



ఘనంగా చిట్యాల ఐలమ్మ జయంతి వేడుకలు

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త

:తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం వీరోచిత పోరాటం చేసిన వీరనారి చిట్యాల ఐలమ్మ (చాకలి ఐలమ్మ) 131వ జయంతి వేడుకలు కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ఘనంగా జరిగాయి. శనివారం అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకల్లో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. చింతకుంటతో పాటు ప్రతిమ మల్టిఫెక్స్ చౌరస్తా వద్ద గల వీరనారి చిట్యాల ఐలమ్మ విగ్రహాలకు, రజక సంఘం నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, ఐలమ్మ పోరాట పటిమను, ఆశయాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాం నవాబుల అణచివేతను, భూస్వాముల దౌర్జన్యాలను ఎదురించి నిలబడిన ధీర వనిత చిట్యాల ఐలమ్మ అన్నారు. నిజాం నిరంకుశత్వానికి, భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ ధైర్యసాహసాలు నేటికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. కౌలు భూమి కోసం దొరల గూండాలను తరిమికొట్టి ఐలమ్మ చూపిన తెగువ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటానికి గొప్ప స్ఫూర్తిగా నిలిచిందని గుర్తుచేశారు. ఆమె చూపిన పోరాట బాటలో పయనిస్తూ, సమాజంలో బహుజన, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణకు, ప్రగతికి ప్రతి ఒక్కరూ కృషి చేయడమే ఐలమ్మకు ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపు నిచ్చారు. ఐలమ్మ ఆశయాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, రజక సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ట్యాంక్ బండ్‌పై వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించాలి

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త

:తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నగరంలోని కలెక్టరేట్ రోడ్డులో, చింతకుంట చౌరస్తాలో గల ఐలమ్మ విగ్రహానికి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మరియు బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ రజాకార్ల అణచివేతకు, భూస్వామ్య పెత్తందారీతనానికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడి ప్రజల్లో, మహిళల్లో గొప్ప చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపిన ధీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆనాడు ఐలమ్మ చూపిన పోరాట పటిమే తదనంతర కాలంలో రజాకార్ల నుంచి విముక్తికి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి మూలకారకమై నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ యోధులకు సరైన గుర్తింపునిస్తున్న ప్రభుత్వం, హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించి, ఆమె త్యాగాలకు తగిన గౌరవం అందించాలని డిమాండ్ చేశారు. వచ్చే జయంతి నాటికల్లా ట్యాంక్ బండ్‌పై విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే కవ్వం పల్లి

తిమ్మాపూర్, ప్రభాత వార్త

:తిమ్మాపూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం కళ్యాణలక్షి ృ పథకం కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.తిమ్మాపూర్ మండలంలోని అల్గునూరు, కొత్తపల్లి, మల్లాపూర్, మన్నెంపల్లి, మొగిలిపాలెం, నల్లగొండ, నేదునూరు, నుస్తులాపూర్, పర్లపల్లి, పోలంపల్లి, పోరండ్ల, రేణికుంట, తిమ్మాపూర్, వచ్చునూరు గ్రామాలకు చెందిన 45 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్షి ృ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.

చాకలి ఐలమ్మ త్యాగం నేటి యువతకు స్ఫూర్తి.

.కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథక దినోత్సవం, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రధానాచార్యులు జి. కుమార్ మాట్లాడుతూ... జాతీయ సేవా పథకం విద్యార్థులలో సేవాగుణం, క్రమశిక్షణ, సమాజం పట్ల బాధ్యతను పెంపొందిస్తుందని తెలిపారు. యువత సమాజ సేవలో చురుకుగా పాల్గొని ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు.జాతీయ సేవా పథక కార్యక్రమ అధికారి ఎ. జ్యోతి మాట్లాడుతూ... "నేను కాదు నీవు" అనే నినాద స్ఫూర్తితో విద్యార్థులందరూ సేవా కార్యక్రమాలు, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యంపై అవగాహన కల్పించే కార్యక్రమాల్లో ముందుండాలని సూచించారు.అనంతరం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె జీవిత చరిత్ర, ఆమె చూపిన ధైర్యసాహసాలు, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటాన్ని విద్యార్థులకు వివరించారు. తెలంగాణ చరిత్రలో చాకలి ఐలమ్మ ధైర్యానికి, ఆత్మగౌరవానికి నిదర్శనంగా నిలిచారని, ఆమె జీవితం నేటి యువతకు



ఆదర్శమని వక్తలు తెలిపారు.ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపకులు రజిత, కవిత, చంద్రశేఖర్, సరోజ, కుమారస్వామి, శోభ, సురేందర్, గ్రంథాలయ అధికారి జనార్దన్, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. చివరిగా సేవా పథక స్వచ్ఛంద సేవకులతో సామాజిక సేవ, పరిశుభ్రత, బాధ్యతగల పౌరసత్వంపై ప్రతిజ్ఞ చేయించారు.

తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

. ఇల్లందకుంట, ప్రభాతవార్త :

తెలంగాణ వీరవనిత, సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఇల్లందకుంట మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం మండల రజక సంఘం అధ్యక్షుడు రావుల ఎల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కుల కోసం, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. ఆమె ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ట్యాంక్ బండ్ పై తెలంగాణ ప్రజా ప్రభుత్వం చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ



సర్పంచ్ దారా సురేష్, ఉపసర్పంచ్ రంజిత్, ఎస్సై క్రాంతికుమార్, సహకార సంఘం వైస్ చైర్మన్ కందాల కొమురవెల్లి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్, కనుమల సంపత్, పృధ్వి, రమణ చారి, కుమార్, పొడేటి వేణు, రాజబాబు, ఆరేళ్ల కొమురయ్య,రావుల శ్రీనివాస్, రావుల రాములు, భోగ పృధ్వి, తదితర నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని చాకలి ఐలమ్మకు ఘన నివాళులర్పించారు.

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ

తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 131 వ జయంతి సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటి, జమ్మికుంట కాటన్ మార్కెట్ కార్యాలయం యందు మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం" చైర్‌పర్సన్ పాలకవర్గం సమక్షంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన వీరనారి, నాటి దొరల పాలనను, వెట్టిచాకిరిని విస్నూర్ దేశ్‌ముఖ్ రాంచంద్రారెడ్డి భూస్వామ్య దోపిడీని ధిక్కరించి, తన భూమి కోసం ఐలమ్మ చేసిన వీరోచిత పోరాటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి గొప్ప స్ఫూర్తిగా నిలిచిందని కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణా తెగువను ప్రపంచానికి చాటి చెప్పి మహిళా లోకానికి స్ఫూర్తిని ఇచ్చిన ధీరవనితా అని ఆమె ఆశయాలను ఇలాగే కొనసాగించాలని కొనియాడారు.ఈ కార్యక్రమములో మార్కెట్ కార్యదర్శి ఆర్. మల్లేశం, ద్వితీయ శ్రేణి కార్యదర్శి ఎన్. రాజా,వైస్ ఛైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి,సభ్యులు శ్రీపతి రెడ్డి, సునీల్, సతీష్, రాజేశ్వరరావు, సదానందం, సురేష్, దీక్షిత్, శ్రీనివాస్ రెడ్డి, రషీద్ పాషా, తిరుపతి, శ్యామ్ కుమార్, శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, అర్తి దారుల సంఘం హమాలీ, దడువైల సంఘం అధ్యక్షులుఎరబెల్లి రాజేశ్వర్ రావు,మార్కెట్ సిబ్బంది, అడ్డి, ఖరీదు వ్యాపారస్తులు, గుమస్తాలు, హమాలీ, దడువై కార్మికులు, తదితరులు పాల్గొన్నారు...తెలంగాణా మహిళా స్ఫూర్తిదాయిని చాకలి ఐలమ్మ.....మాజీ

పేద వృద్ధులకు చీరలు, దోతుల పంపిణీ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

నిరుపేద వృద్ధులకు అండగా నిలుస్తూ గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని స్థానిక కౌన్సిలర్లు కొనియాడారు. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని గణేష్ నగర్‌లో శనివారం ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద వృద్ధులకు చీరలు, దోతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రస్ట్ నిర్వాహకులు, సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో 48 మంది వృద్ధ మహిళలకు చీరలు, 10 మంది వృద్ధులకు దోతులను 2వ వార్డు కౌన్సిలర్, ఇతర కౌన్సిలర్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ... మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ గత 15 సంవత్సరాలుగా సమాజంలో నిస్వార్థంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతోందని కితాబిచ్చారు. నిరుపేదలకు వారు చేస్తున్న సేవలను తాము ప్రత్యక్షంగా చూస్తున్నామని, భవిష్యత్తులో ట్రస్ట్ చేపట్టే ప్రతి సేవా కార్యక్రమానికి తమ వంతు సంపూర్ణ మద్దతు, అండదండలు ఉంటాయని



మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు... జమ్మికుంట పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు, జమ్మికుంట పిఎసిఎస్ అధ్యక్షుడు పొనగంటి సంపత్ ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణలో సామాజిక అసమానతలు, పెత్తందారీ దోపిడీ, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి అని కొనియాడారు. భూమి, కూలి, ఆత్మగౌరవం కోసం అణగారిన వర్గాల ప్రజలను చైతన్యపరిచిన ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమన్నారు. అప్పటి సామాజిక పరిస్థితుల్లో మహిళగా అనేక అడ్డంకులను ఎదుర్కొంటూనే అన్యాయానికి తలొగ్గకుండా పోరాటం చేయడం ఆమె ధైర్యసాహసాలకు నిదర్శనమన్నారు మహిళలు కూడా సమాజంలో అన్యాయాన్ని ప్రశ్నించగలరని, హక్కుల కోసం పోరాడగలరని ఐలమ్మ తన జీవితంతో చాటిచెప్పారని తెలిపారు.ఐలమ్మ ఆశయాలను నేటి తరానికి పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ సామాజిక సమానత్వం, మహిళల ఆత్మగౌరవం, పేదల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు వరంగటి సదానందం, పసునూటి శ్రీకాంత్ వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



హామీ ఇస్తూ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సమ్రీన్ గఫార్, ఎండి. ఖాలిక్, బి. మొగిలి, ఈ. సమ్మయ్య, కోఆప్షన్ మెంబర్లు జి. జమదగ్ని, అలీమ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కాజీపేట శ్రీనివాస్, మానవ వికాస వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొంటాల బుచ్చయ్య, తెలంగాణ ఆదివాసి తోటి తెగ సంక్షేమ సంఘం ఆర్థిక కార్యదర్శి ఎస్. భిక్షపతి, టీఎస్ జీఆర్ ఈఏ జనరల్ సెక్రటరీ కోయల్ కార్ దుర్గాజి, ప్రధానోపాధ్యాయురాలు కవిత, అంగన్ వాడి టీచర్ అంజలి, కాంగ్రెస్ నాయకులు ఎండి. ముఖిద్, ఎస్. వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



పోషణ మాసోత్సవాల్లో భాగంగా శ్రీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమం



కమలాపూర్: ప్రభాత వార్త

9వ పోషణ మాసోత్సవాల్లో భాగంగా కమలాపూర్ మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం4 లో శనివారం గర్భిణీలకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అంగన్వాడీ టీచర్ పద్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం నిర్వహించి, 6 నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన చేశారు.ఈ సందర్భంగా టీచర్ పద్మ మాట్లాడుతూ.. గర్భిణీలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. తల్లి సరైన పోషకాహారం తీసుకుంటేనే బిడ్డ ఆరోగ్యంగా పుడుతుందని, తల్లీబిడ్డలిద్దరూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పుట్టినప్పటి నుండి 6 నెలల వరకు శిశువులకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, 7వ నెల నుండి అనుబంధ ఆహారం ప్రారంభించాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లిక్, ఉపాధ్యాయులు అరుంధతి, సువర్ణ, వార్డు సభ్యులు ఐలయ్య, మల్లారెడ్డి, తిరుపతి, కాసిం, ఏఎల్ఎం సభ్యులు, అంగన్వాడీ టీచర్లు పూర్ణిమ, తిరుమల, ఆయాలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

మద్యపానం సేవించి జలపాతం వద్దకు రావద్దు



సైదాపూర్, ప్రభాత వార్త

:జలపాతం అందాలను చూసెందుకు వచ్చే పర్యాటకులు మద్యపానం సేవించి రావద్దని హుజురాబాద్ ఏసిపి మాధవి సూచించారు. శనివారం మండలంలోని రాయికల్ జలపాతాన్ని హుజురాబాద్ ఏసిపి మాధవి సందర్శించారు. ఈ సందర్భంగా ఏసిపి మాధవి మాట్లాడుతూ... పర్యాటకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని, ప్రతి పర్యాటకుల వివరాలు నోట్ చేసుకోవాలని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పర్యాటకులని పంపాలని, ఆ తరువాత అనుమతి ఇవ్వరాదని తెలియజేశారు. పూర్తిగా ఎటువంటి మద్యపానం ఇక్కడ సేవించరాదని, వాతావరణం అనుకూలంగా లేకపోతే లోనికి అనుమతి లేదని పేర్కొన్నారు. రాయికల్ గ్రామపంచాయతీ నుండి ఒక సెక్యూరిటీ గార్డ్ ని ఏర్పాటు చేయడం, ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ నుండి ఒక్క సెక్యూరిటీ గార్డ్ ని ఏర్పాటు చేయాలని అన్నారు. అలాగే ప్రతి రోజు పోలీస్ ప్రహర ఉంటుందని, బ్రీత్ ఎనాలైజర్ ప్రతి రోజు ఉంటున్నదని తెలియజేశారు. అలాగే పలు సూచనలు, సలహాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏసిపి మాధవి తో పాటు సైదాపూర్ ఎస్ఐ కొప్పుల స్వాతి, సర్పంచ్ చాడ అఖిలప్రకాశ్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

వీరనారీ చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

సైదాపూర్, ప్రభాత వార్త:భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన దిశాలి చాకలి ఐలమ్మ అని సోమారం సర్పంచ్ కందుల అనిత అంజి అన్నారు. శనివారం మండలంలోని సోమారం గ్రామ పంచాయతీ ఆవరణలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనిత మాట్లాడుతూ... ఈ భూమి నాది.. పండించిన పంట నాది.. తీసుకెళ్లడానికి దొరెవ్వడు... నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరని అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని అన్నారు. అలాగే లస్మన్నపల్లి గ్రామంలో సర్పంచ్ మ్యాకల స్వప్న సంపత్ రెడ్డిలు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఆరోగ్య తెలంగాణే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

మహిళలను కుటుంబ పోషకులుగా మార్చేందుకు ప్రభుత్వం కృషి ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి, ప్రభాతవార్త: ఆరోగ్య తెలంగాణే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి ప్రజల దశాబ్దాల కల అయిన ఆర్టీసీ బస్ డిపో నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేసి దసరా నాటికి పెద్దపల్లి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ ఆర్ గార్డెన్స్ లో శనివారం రోజున పెద్దపల్లి నియోజకవర్గంలోని 367 మంది లబ్ధిదారులకు 1,65,94,650 రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, పెద్దపల్లి మండలం, పట్టణానికి చెందిన 91 మంది లబ్ధిదారులకు 91,10,556 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిరుపేదలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడం జరుగుతుందని, పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని 50 పడకల నుండి 100 పడకలకు ఆధునీకరిస్తున్నామని తెలిపారు. అలాగే గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ హ్యామ్ రహదారి పనులు మొదలుపెట్టడం జరుగుతుందని, పెద్దపల్లి ప్రజల చిరకాల కోరిక అయిన బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ బలోపేతం, యువతకు ఉద్యోగాలునైపుణ్య శిక్షణ వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ నూగిల్లా మల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు తోట ఫణీంద్ర, అక్కేపల్లి సుజాత క్రాంతి కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్ లు, మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



యోగా పై ఉద్యోగులకు అవగాహన..

అంతర్గాం, ప్రభాత వార్త : అంతర్గాం మండల పరిధిలోని కుందనపల్లి వద్ద గల ఇందన నిల్వల కేంద్రం ఐ. ఓ. సి. ఎల్. లో శనివారం ఉద్యోగులు, కార్మికులకు యోగా పై అవగాహన కల్పించారు. అక్షర యోగా వెల్నెస్ సెంటర్ కు చెందిన యోగా గురువు రాజ్య లక్ష్మి యోగా సాధనతో కలిగే ప్రయోజనాలను ఉద్యోగులకు, కార్మికులకు వివరించారు. రోజు వారి జీవితం లో సులభ తరంగా వేయగలిగిన పలు ఆసనాలు వేసి ఉద్యోగులతో సాధన చేయించారు. అనంతరం రాజ్య లక్ష్మి మాట్లాడుతూ యోగా సాధనతో శారీరక దృఢత్వం తో పాటు మానసిక ఆరోగ్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. కొన్ని రకాల జబ్బులు మందులతో నయం కానివి కూడా యోగా తో సాధ్యమవుతుందని తెలిపారు. సంస్థ భద్రత,అభివృద్ధి అనేది ఉద్యోగుల ఆరోగ్యం తో ముడిపడి ఉంటుందని ఉద్యోగులు, కార్మికులు తమ సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతి రోజు కొంత సమయాన్ని యోగా కోసం వెచ్చించి ఆసనాలు వేయాలని సూచించారు. పెట్రోలియం లాంటి అత్యవసర విభాగాల్లో నిరంతరం సేవలు అందిస్తూ పనిచేసే ఉద్యోగులు ఒత్తిడి ని నివారించడానికి యోగాను రోజు వారి దినచర్య లో భాగం చేసుకోవాలని అన్నారు. డిపో మేనేజర్ రవి రాజా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో సేఫ్టీ ఆఫీసర్ రోహిత్ చెన్నా, డిపో అధికారులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

నేత్రదాత తాటికొండ లక్ష్మయ్య సంస్మరణ సభ

ఓదెల, ప్రభాతవార్త: నేత్రదాత తాటికొండ లక్ష్మయ్య సంస్మరణ సభను శనివారం ఓదెలలోని ఆయన నివాసంలో కుటుంబ సభ్యులు, సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భం గా బంధుమిత్రులకు నేత్ర, అవయవ, శరీరదానాలపై అవగాహన కల్పించి, దానాలపై ఉన్న అపోహలను తొలగించేలా వివరించారు.తాటికొండ లక్ష్మయ్య నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు లభించడంతో ఆయన కుటుంబ సభ్యులను అభినందించి ఆయన కుమార్తెలు భాగ్యలక్ష్మి, కావేరి, అల్లుడు, మనుమలు తదితరులకు సదాశయ ఫౌండేషన్ తరఫున జ్ఞాపికలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, నాగవెల్లి ఈశ్వర్, తాటికొండ శంకర య్య, తాటికొండ వెంకటేశ్వర్లు, కృష్ణమాచారి, రమేష్ తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను అభినందించారు. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు క్యాతం మల్లేశం, పిట్టల నర్సింగం, రామినేని సునీల్ తదితరులు నేత్రదాత తాటికొండ లక్ష్మయ్యకు నివాళులర్పించారు.





పిఆర్‌టీయుటీఎస్ జూలపల్లి మండల శాఖ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండల పి ర టీ యూ. టీ ఎస్, శాఖ సర్వసభ్య సమావేశం శనివారం పెద్దాపూర్‌లోని ఏంపిపిఎస్,పాఠశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా 2026-28 సంవత్సరానికి గాను మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి.ఎన్నికల అధికారిగా ఎలిగేడు మండల శాఖ అధ్యక్షులు మిట్టపల్లి యుగంధర్ వ్యవహరించి ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు.నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా బొల్లం ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా కొత్త శ్రీనివాస్, మండల అసోసియేట్ అధ్యక్షులుగా పెంచాల ముత్యంరావు, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలిగా వేముల త్రివేణి, ఉపాధ్యక్షులుగా బి.ఎన్. స్వామి, మహిళా ఉపాధ్యక్షురాలిగా పి. సునీత, కార్యదర్శిగా నేదునూరి శ్రీనివాస్, మహిళా కార్యదర్శిగా జి. పద్మజ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు గండు కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్ హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అలాగే రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆకుల రాజన్న, శ్రీరాంపూర్ మండల శాఖ అధ్యక్షులు ముంజాల హరికృష్ణ గౌడ్, పి.ర.టీ.యూ, పెద్దపల్లి జిల్లా మాజీ అధ్యక్షులు మోత్కూరి నారాయణ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా పనిచేస్తామని తెలిపారు. మండల శాఖకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీజేపీ మోర్చాలకు అధ్యక్షుల నియామకం

మహిళా మోర్చాకు మీణుగు మనోహర





గోదావరిఖని, ప్రభాతవార్త: 8వ కాలనీ మండల బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా మీణుగు మనోహర, దళిత మోర్చా అధ్యక్షుడిగా దూడపాక కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు పార్టీ జిల్లా అధ్యక్షుడు కరె సంజీవరెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల్ల మహేష్, సీనియర్ నాయకుడు మూకిరి రాజు, మండల అధ్యక్షుడు ఆకుల శశికుమార్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వడ్డేపల్లి భారతి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు మచ్చ విశ్వాస్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.నూతన అధ్యక్షులను అభినందించిన నాయకులు పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంతో పాటు మహిళలు, దళితుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కార్యకర్తలతో సమన్వయంతో పనిచేసి పార్టీ అభివృద్ధికి తోడ్పడతామని నూతన అధ్యక్షులు తెలిపారు.

పెద్దపల్లి వార్త



అభివృద్ధి పనుల శిలాఫలకాలపై ఉపసర్పంచుల పేర్లను సైతం చేర్చాలి

తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం జిల్లా ఇన్‌చార్జి తప్పెట్ల మోహన్

పెద్దపల్లి, ప్రభాతవార్త: గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలపై ఉపసర్పంచుల పేర్లను సైతం చేర్చాలని తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి తప్పెట్ల మోహన్ డిమాండ్ చేశారు. , వార్డు మెంబర్లకు గౌరవ వేతనం అందించడంతో పాటు 5 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ వార్డు మెంబర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలు, వ్యవస్థాపకురాలు నాగవెల్లి జ్యోతి మహేష్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా ఫోరం ఆధ్వర్యంలో జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన తీగల అశోక్‌ను పెద్దపల్లి నియోజకవర్గ కోఇన్‌చార్జిగా నియమించడం జరిగింది. ఈ మేరకు శనివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో జిల్లా ఇన్‌చార్జి తప్పెట్ల మోహన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అశోక్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తప్పెట్ల మోహన్ మాట్లాడుతూ, పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని వార్డు మెంబర్లను సమన్వయం చేసుకుంటూ ఏకతాటిపైకి తీసుకురావాలని అశోక్‌కు సూచించి, వార్డు మెంబర్లు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర స్థాయి నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వారి హక్కుల సాధన కోసం ఫోరం తరఫున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఇన్‌చార్జి రాయచోటి స్వరూప, మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి సీహెచ్ ఉదయ్ కుమార్, గుర్రం రాజేశం, కల్లేపల్లి మహేష్, చెన్నమల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పరిశుభ్రత కేవలం పంచాయతీ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదు

ముత్తారంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు, పర్యవేక్షించిన సర్పంచ్

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: గ్రామ పరిశుభ్రత కేవలం పంచాయతీ సిబ్బంది బాధ్యత మాత్రమే కాదని సర్పంచ్ నలగొండ కుమార్ పేర్కొన్నారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి మండలంలోని ముత్తారం గ్రామంలో పలు పారిశుద్ధ్య పనులను చేపట్టారు. సర్పంచ్ నలగొండ కుమార్ శనివారం పనులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. గ్రామంలోని మంచినీటి పైపులైన్ లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేపట్టడం, ఇంటి వద్ద ఉత్పత్తయ్యే చెత్తను నాలుగు రకాలుగా వేరు చేసి తడిపొడి చెత్తను సక్రమంగా నిర్వహించే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించడం, సోక్‌పిట్లు, కమ్యూనిటీ సోక్‌పిట్, ఫార్మర్ ఫామ్ తదితర పారిశుద్ధ్య, పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన పనులను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ నలగొండ కుమార్ మాట్లాడుతూ పరిసరాల్లో చెత్తను పేరుకుపోకుండా చూడడంతో పాటు నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకుంటే పారిశుద్ధ్య సమస్యలను నివారించవచ్చని, స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల స్ఫూర్తితో గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నిరంతరం చర్యలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం

చాకలి ఐలమ్మ ఘన నివాళులు .. సద్దుల బతుకమ్మ ఏర్పాట్లకు తీర్మానం

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి మునిసిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ వడ్డూరి సరితా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ముందుగా సాయిగా పోరాట యోధురాలు, వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని మున్సిపల్ పాలకవర్గం, సిబ్బంది చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించారు. సర్వసభ్య సమావేశంలో సద్దుల బతుకమ్మ నిర్వహణకై ఏర్పాట్ల కోసం నిధులను కేటాయిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. దోమల ప్రభావాన్ని తగ్గించేందుకు అన్ని వార్డులలో ఫాగింగ్, గడ్డి మందు స్ప్రే చేసేందుకు తీర్మానించారు. పారిశుద్ధ్య పనులు మెరుగుపరచుటకు తీర్మానించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య, కమిషనర్ కీర్తి నాగరాజు, కౌన్సిలర్లు కొట్టే సునీత అశోక్, చిల్ల అర్చన శ్రవణ్ కుమార్, కనుమల్ల రాజశేఖర్, వడ్డూరి అనూష శ్యాంసుందర్, ఒలుగొత్తుల సురేష్, కొత్త సుమలత గంగారెడ్డి, రాజన్నల రాజు, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం సుజిత్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, జిట్ట మంగ కుమార్, సీనియర్ అకౌంటెంట్ నరేందర్, సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, జూనియర్ సహాయకులు శ్రీధర్ రెడ్డి, అంజయ్య, ఇన్చార్జ్ ఆర్ ఐ రవీందర్, మెప్మా టిఎంసి అనిత, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివాని తోపాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు చేయాలి

మున్సిపల్ పాలకవర్గాన్ని కోరిన చొప్పదండి ఐకా

చొప్పదండి,ప్రభాతవార్త: గుమ్లాపూర్ ఎక్స్ రోడ్ వద్ద సర్కిల్ లోహిందూ ధర్మ పరిరక్షకుడు ,సామ్రాజ్య స్థాపకుడు అయిన ఛత్రపతిశివాజి మహరాజ్ విగ్రహఏర్పాటుకోసంచర్యలు తీసుకొనవలసినదిగా శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ వడ్డూరి సరిత శ్రీనివాస్, పాలకవర్గభ్యులు, కమీషనర్ నాగరాజు లను కలసిపట్టణంములోని వివిధ వార్డు ప్రజలు,కుల సంఘాలు, యూత్ అసోసియేషన్స్ సభ్యులు, మహిళా సంఘాల సభ్యులుచేసిన తీర్మాణ ప్రతులతో కూడివిజ్ఞాపన పత్రం ఐకాస తరపున అంద జేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్లు జిల్లా అర్చన శ్రవణ్ కుమార్, ఓలగోత్తుల సురేష్, కొత్త సుమలత గంగారెడ్డి, రాజన్నల రాజు, గుర్రం సుజిత్ రెడ్డి, గుర్రం రాజేందర్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి, జిట్ట మంగ కుమార్ గుర్రం ఇంద్రసేనారెడ్డి, పడకంటి కృష్ణ, మహేష్, ముత్యాల కొమరెల్లారెడ్డి, రాంరెడ్డి,హన్మంతరెడ్డి మల్లారెడ్డి ఎలిగేటి జనార్ధన్,రాజశేఖర్,చంద్రారెడ్డి ,శివశంకర్, శ్రీపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

చొప్పదండి,ప్రభాతవార్త:చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా,అన్యాయానికి ఎదురు నిలిచిన ధైర్యానికి ప్రతిరూపం చాకలి ఐలమ్మ.అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది.భయం ఎదురైనా వెనక్కి తగ్గని ఆమె సంకల్పం మనందరికీ స్ఫూర్తి. శనివారం జయంతి సందర్భంగా చాకుంట బస్టాండ్ వద్ద ఐలమ్మకు ఘనంగా నివాళులు అర్పిస్తున్నాము.ఆమె పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు మనమిచ్చే నిజమైన నివాళి అని వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.





పోషక విలువలు కలిగిన ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

మల్యాల, ప్రభాతవార్త: పోషక విలువలు కలిగిన ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మల్యాల మండలం గొల్లపల్లె సర్పంచ్ గడ్డం నడిపి మల్లేశం అన్నారు, అంగన్ వాడి పోషణ మాసం సందర్భంగా, గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు, గర్భిణీలు తల్లులు పిల్లలు పోషక విలువలు కలిగి ఆహారాలను తీసుకోవాలని, అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు, సంపూర్ణ ఆరోగ్యం కు పోషకాహారాన్ని అందించే పదార్థాలను ఈ సందర్భంగా అంగన్ వాడి కేంద్ర నిర్వాహకులు ప్రదర్శన తో అవగాహన కల్పించారు, అనంతరం ప్రతిజ్ఞను నిర్వహించారు, కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోత్కు ఎర్రయ్య,అంగన్వాడీ టీచర్ సుజాత అంగన్వాడి కేంద్రం పరిధిలోని లబ్ధిదారులు పాల్గొన్నారు,

ఖోఖో పోటీలలో మోడల్ జూనియర్ కాలేజీ విద్యార్థులకు ద్వితీయ స్థానం

మల్యాల, ప్రభాతవార్త; ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో జరిగిన ఎస్ జి ఎఫ్ అండర్ 19 ఖోఖో పోటీలలో మల్యాల మండలం నూకపల్లి మోడల్ జూనియర్ కాలేజీ విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ గుమ్మడి ఆదిత్య తెలిపారు, ఈ సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు ఎస్ జి ఎఫ్ కార్యదర్శి బన్సీలాల్ ట్రోఫీని అందజేశారు, ఇదిలా ఉండగా, మోడల్ కాలేజీకి చెందిన విద్యార్థులు ట్రోఫీని పొందడం పట్ల శనివారం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆదిత్య, పి ఈ టి రమేష్ లువిజేతలను అభినందించారు



అర్హులైన అందరికీ ఆసరా పెన్షన్ ఎంపీఓ సతీష్ రావు



మానకొండూర్, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన అందరికీ ఆసరా పెన్షన్ అందజేయడం జరుగుతుందని మానకొండూర్ ఎంపీ ఓ సతీష్ రావు తెలిపారు. శనివారం మండలంలోని వెల్ది గ్రామంలో ఇటీవల నూతన పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటి వద్దకే అధికారులు వెళ్లి విచారణ చేపట్టి ఆన్లైన్ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీవో సతీష్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆసరా (చేయూత) పెన్షన్ పథకం ద్వారా అర్హులైన వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళ, వితంతువు లకు ఆసరాగా పెన్షన్లను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా అర్హులైన వారందరికీ పెన్షన్లు అందించడానికి ప్రభుత్వం దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందని, నూతన పెన్షన్లను దసరా పండగ నుండి లబ్ధిదారులకు ప్రభుత్వం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రుద్రవరం సాయికుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి సంతోషిని, కారోబార్ మహేందర్, రంజిత్, జిపి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త





ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు

చొప్పదండి,ప్రభాతవార్త: వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా చొప్పదండి మండల రజక సంఘం అధ్యక్షులు మావురపు రాములు ఆధ్వర్యం లో శనివారం స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన రజక సంఘం నాయకులు అనంతరం రజక యువజన సంఘం అధ్యక్షుడు నిజానపురం చందు ఆధ్వర్యం లో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. యువజన సంఘం అధ్యక్షుడు నిజానపురం చందు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో అగ్రగామిగా నిలిచిన వీరనారి, బహుజన ఆత్మగౌరవ ప్రతీక. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం నవాబు, రజాకార్లు మరియు స్థానిక భూస్వాములకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం దేశ చరిత్రలోనే అపూర్వమైనది. పోరాట కాలం లో ఆమె ఇల్లు పోరాట యోధులకు విప్లవ కారులకు ప్రధాన కేంద్రంగా ఆశ్రయాన్ని కల్పించిన గొప్ప తల్లి దొరల దౌర్జన్యానికి లొంగకుండా ప్రాణాన్ని అయిన ఇస్తా కానీ నా కష్టాన్ని భూమి నీ వదులుకోనని చెప్పిన గొప్ప వీరవనిత అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో రజక సంఘం నాయకులు ఎడవెల్లి రాజారాం, దొంతరవేణి సంపత్ రజక సంఘం పట్టణ అధ్యక్షులు పొన్నాల శంకరయ్య, శంబయ్య అర్థవెల్లి శ్రీనివాస్ మండల రజక సంఘం నాయకులు రజక యువజన సంఘం సభ్యులు, కుల సంఘాల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



కొండగట్టు గిరిప్రదక్షిణ భక్తులకు అరటిపండ్ల పంపిణీ

మల్యాల, ప్రభాతవార్త; ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం పౌర్ణమి సందర్భంగా 45వ గిరిప్రదక్షి ణ లో అనేకమంది భక్తులు పాల్గొన్నారు, జై శ్రీరామ్ జై హనుమాన్ నినాదాలతో భక్తులు భక్తిశ్రద్ధల నడుమ గిరి ప్రదక్షణ సాగింది, ఈ సందర్భంగా, గిరి ప్రదక్షి ణలో పాల్గొంటున్న వేలాది మంది భక్తులకు ముత్యంపేటకు చెందిన యల్ల మనోజ్ రెడ్డి దంపతులు అరటిపండ్లను అందజేశారు. కొండ చుట్టూ కాలినడకన ప్రదక్షి ణ చేస్తూ అలసిపోయిన భక్తులకు సేవా భావంతో ఈ పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు, కార్యక్రమంలో ఉప సర్పంచ్ ముత్యంరెడ్డి, యాల్ల మధు రెడ్డి, స్థానిక నాయకులు రమేష్, సంజీవ్, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు,

మల్యాల లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



మల్యాల, ప్రభాతవార్త: తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం మల్యాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా బ్లాక్ చౌరస్తా సమీపంలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి మల్యాల ఎస్సై సందీప్, ఎంపీడీవో స్వాతి, సర్పంచ్ జయ ప్రసాద్ తో పాటు స్థానిక రజక సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు, అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు, కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పోచంపల్లి లక్షీ ్మనారాయణ, కనగర్తి నరేష్, అంజయ్య, రమేష్ ,భూమేష్, బాలరాజ్, రాయమల్లు ,మల్లేశం తదితరులు

ఎఫ్ ఎల్ ఎన్ పర్యవేక్షణ పేరుతో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలి

తపస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గసికంటి శ్రీనివాస్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలో తొలిమెట్టు లో భాగంగా విద్యార్థులలో నిర్దేశించిన కనీస సామర్థ్యాల సాధన కొరకు ఎఫ్ ఎల్ ఎన్ ఇంప్లిమెంటేషన్ కార్యక్రమం జరుగుతోంది. క్షేత్రస్థాయిలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో తరగతి గదుల లేమి బహుళ తరగతుల బోధన అరకొర వసతులు ఉపాధ్యాయుల కొరత విద్యార్థుల హాజరు తక్కువగా ఉండడం తల్లిదండ్రుల సహకారం సరిగా లేకపోయినప్పటికీ తరగతి గదిలో కనీస విద్యాసామర్థ్యాలు సాధనలో ఉపాధ్యాయులు నిరంతరం సేవా తత్పరత అంకితభావంతో విద్యార్థులలో నిర్దేశించిన సామర్థ్యాల సాధనలో శక్తి మేరకు కృషి చేయడం జరుగుతుంది.అంతేకాకుండా కాంప్లెక్స్ సమావేశాలు, మధ్యాహ్న భోజనం పర్యవేక్షణ, దిదిని రిజిస్టర్ల నిర్వహణ,ఎఫ్ ఆర్ ఎస్ అన్లైన్ ఎంట్రీలు మొదలగు కార్యక్రమాల నిర్వహణతో తీవ్ర ఒత్తిడికి గురవుతున్న సందర్భంలో ఫ్రెండ్లీ అడ్వైజరి టీం ల పేరుతో అధికారులు ఎఫ్ ఎల్ ఎన్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి టీం లీడర్ మరియు సభ్యులు అదే క్యాడర్ కలిగిన వారితో పర్యవేక్షణ పేరుతో ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులను ఒత్తిడికి గురిచేయడంపట్ల తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ



అధ్యక్షులు గసికంటి శ్రీనివాస్ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు ఎఫ్ ఎల్ ఎన్ పర్యవేక్షక టీంలు పాఠశాలలను సందర్శించిన సమయంలో ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేయకుండా సామర్థ్యాల సాధన సంబంధించిన సూచనలు బెస్ట్ ప్రాక్టీస్ తెలియపరిచినట్లయితే లోపాలను సరిదిద్దుకొని ప్రభుత్వం ఆశించిన కనీస సామర్థ్యాల సాధనలో ఉపాధ్యాయులు సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తద్వారా విద్యార్థులకు ఉపయోగకరంగా ఉపాధ్యాయులకు ప్రోత్సాహకంగా ఉంటుందని ఆ దిశగా పర్యవేక్షణ ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లెంకల జయకృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వోడ్నాల జగన్ మోహన్, కటకం శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

మర్రిగడ్డలో మండల స్థాయి పోషణ మాసం కార్యక్రమం

పాల్గొన్న సిడిపిఓ సౌందర్య

చందుర్తి,: ప్రభాతవార్త

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో రైతు వేదికలో మండల స్థాయి పోషణ మాసం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిడిపివో మాట్లాడుతూ ప్రపంచ పోషణ మాసం పురస్కరించుకొని గ్రామంలోని తల్లులు. పిల్లలకు మొదటి వెయ్యి రోజుల యొక్క ప్రాముఖ్యత బాల్య ఆరంభ దశ యొక్క ప్రాముఖ్యత గురించి తల్లులకు అవగాహన కల్పించారు. పోషణ లోపం అనేది ఏ గ్రామంలో ఏ కుటుంబంలో ఏ పిల్లవాడిలో కనిపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లులకు సూచించారు.చందుర్తి తాహా సిల్దార్ భూపతి మాట్లాడుతూ తల్లి గర్భం నుండి పిల్లల సంరక్షణ కోసం మంచి సలహాలు తీసుకోమన్నారు.



పుట్టిన పిల్లలకు మంచి పౌష్టికాహారం అందజేయాలన్నారు. ఈ సందర్భంగా వివిధ రకాల పోషకాహారాలతో కూడిన స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూది మనిషా శ్రీనివాస్ రెడ్డి ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ. హెల్త్ సెంటర్ సిహెచ్ఓ శశికళ.కౌసల్య డిహబ్ కోఆర్డినేటర్ రోజా. సఖి కోఆర్డినేటర్ మమత అంగన్వా డి ఉపాధ్యాయులు. పిల్లల తల్లులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అన్నప్రాసన. అక్షరాభ్యాసం గర్భవతులకు శ్రీమంతల కార్యక్రమాన్ని నిర్వహించారు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండలి

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మూలిద్దాం..

కోనరావుపేట ఎస్సై రామ్మోహన్

.ప్రభాతవార్త కోనరావుపేట

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మూలిద్దాంఅని ఎస్సై రామ్మోహన్ అన్నారు శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్“ “డ్రగ్స్ మద్యం రహిత యువతతోనే అభివృద్ధి చెందిన భారత్“ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. విద్యార్థులు మత్తు పదార్థాల (డ్రగ్స్) పట్ల పూర్తి అవగాహనతో దూరంగా ఉండాలని సూచించారు. వాటి వాడకం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు సామాజికంగా, ఆర్థికంగా తీవ్రమైన నష్టాలు వాటిల్లుతాయని హెచ్చరించారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని, యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా తమ



భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారుఅనంతరం కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ బి. భూమయ్యవిద్యార్థులను ఉద్దేశించి మాట్లాడి “డ్రగ్స్ డెమో (ప్రెజెంటేషన్)“ చేసి అవగాహనకల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజయ్య అధ్యాపకులు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ

బోయిన్ పల్లి ప్రభాత వార్త

చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు...ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పరశురామ్ ఎడపల్లి మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ గారు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన వీరనారి అని అన్నారు. అన్యాయాన్ని, అణచివేతను ఎదిరించి ధైర్యంగా పోరాడిన ఆమె జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, న్యాయం కోసం ఐలమ్మ గారు చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన అన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సుంకపాక చక్రవర్తి, గుడి రవీందర్ రెడ్డి, స్థంభంపల్లి సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు పసికంటి వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు, సీనియర్ నాయకులు ఉపేందర్, సారంపల్లి రాజు, రమేష్, ఐలయ్య, స్వదేశ్, హరీష్, నరహరి, అజయ్, విలాసాగర్



గ్రామ రజక సంఘం అధ్యక్షులు కనకయ్యతో పాటు రజక సంఘం సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మ కి ఘన నివాళులు అర్పించారు.

వేములవాడ వార్త



పౌష్టికాహారంతోనే చిన్నారులకు ఆరోగ్యం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

అంగన్వాడి కేంద్రంలో అందించే పౌష్టికాహారంతోనే చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ కనక లక్షి ్మ సూచించారు. కొనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో పోషణ అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లలు ఆరోగ్యంగా ఎదగడానికి అవసరమైన పౌష్టికాహారం, సమతుల్య ఆహారం, పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ గురించి తల్లులకు అవగాహన పెంపొందించుకోవాలన్నారు.పిల్లలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించడం ద్వారా వారి శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఐరన్, కాల్షియం, ప్రోటీన్లు,ఇతర పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు నీలిమ, మరియా, నర్సవ్వ, చిన్నారులు తల్లులు పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

తడగొండ లో ఘన నివాళులు



బోయిన్ పల్లి ప్రభాత వార్త

తెలంగాణ సాయుధ పోరాట వీరనారి, మహిళా ధైర్యానికి ప్రతీక, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన చాకలి ఐలమ్మ జయంతి పురస్కరించుకొని తడగొండ గ్రామపంచాయతీ లో ఆమె ఫోటోకు పూలమాలలు వేసి ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ధైర్యం, తెగువ, పోరాట పటిమ, ఆత్మగౌరవం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం, భూస్వామ్య పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ చేపూరి వెంకటేష్, వార్డు సభ్యులు, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు హైమద్ హుస్సేన్, నాయకులు చేపూరి కనకయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

వైద్యాధికారిణి కృష్ణవేణి



చందుర్తి ప్రభాత వార్త

విద్యార్థులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని చందుర్తి (ఆయుష్) వైద్యాధికారిణి కృష్ణవేణి అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలను వైద్యాధికారిని శనివారం సందర్శించారు, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రతి శనివారం వైద్య అధికారులు కస్తూర్బా పాఠశాలలో తనిఖీలు చేస్తున్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి. పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శశికళ కస్తూర్బా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీబీజీకేఎస్ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా

ఈసంపల్లి రమేష్

రామగిరి ప్రభాతవార్త

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) కేంద్ర కమిటీ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఈసంపల్లి రమేష్‌ను నియమించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, రాష్ట్ర నాయకుడు పర్లపల్లి రవీందర్ చేతుల మీదుగాఈ నియామక పత్రాన్ని రమేష్ కు అందజేశారు. సింగరేణి సెక్యూరిటీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న రమేష్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా, రామగిరి మండల కమిటీలో కీలక బాధ్యతలు నిర్వహించారు. అలాగే టీబీజీకేఎస్‌లో పిట్ సెక్రటరీ, రెసిడెన్షియల్ కమిటీ సభ్యుడు,జీఎం కమిటీ సభ్యుడిగా పనిచేసిన అనుభవాన్ని గుర్తించి కేంద్ర కమిటీలో సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పదోన్నతి కల్పించినట్లు సంఘం నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా ఈసంపల్లి రమేష్ మాట్లాడుతూ, కేంద్ర కమిటీలో



ఈ బాధ్యతలను అప్పగించడం తనపై సంఘం ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం, కార్మిక సంఘం బలోపేతం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ పదవి బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మదన్న, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, నాయకులు నాగేల్లి సాంబయ్యతో పాటు తనకు సహకరించిన సంఘ నాయకులు, కార్మికులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

ఆర్జీ త్రీ జి.యం. సుంకర మధుసూదన్

రామగిరి ప్రభాతవార్త

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ అని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ అన్నారు.రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా లోని జి.యం కార్యాలయం లో స్వర్గీయ చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ముఖ్యఅతిథి గా హాజరై స్వర్గీయ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో రైతుల హక్కుల కోసం పోరాడిన వీరనారి అని, ఆమె జీవితం మనకు స్ఫూర్తి, త్యాగం మనకు మార్గదర్శనం,కావాలన్నారుతెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పోషించిన ధైర్య సాహసాల



పాత్రనుస్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్పోటుజియం యం.రామ్మోహన్, ప్రాతినిధ్య సంఘం ప్రతినిధి రవికుమార్, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, విభాగదిపతులు బి.సుదర్శనం, బి.టి.మురళీకృష్ణ, ఎస్. రవికుమార్, కె.ఐలయ్య, అఫ్సర్ పాషా.ఆర్.రాజేశ్వరి,యండి.ఆసిఫ్ యాసిన్ లతో పాటు ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

పెద్దపెల్లి జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగెల్లి సాంబయ్య

రామగిరి ప్రభాతవార్త

చాకలి ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా రజక సంఘం సమన్వయకర్త నాగలి సాంబయ్య అన్నారు.త్యాగమూర్తి వీరనారి చాకలి ఐలమ్మ 131 వ జయంతి రామగిరి మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. అనంతరం నాగెల్లిసాంబయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ పాత్ర చిరస్మరణీయమని, అయిలమ్మగా వరంగల్ జిల్లా కిష్టారంలో పుట్టి పాలకుర్తిలో మెట్టినింట అడుగుపెట్టి స్థిరపడిన ఆమె నిజాం పాలనలో విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి భూస్వామ్య దోపిడీని, వెట్టి చాకిరిని ధైర్యంగా ఎదిరించిందన్నారు. తన భూమికోసం మాత్రమే కాకుండా తన లాంటి ఎంతో మంది పేదలు బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె పోరాడారని, అన్యాయం ఎంత పెద్దదైన దాని ముందు మా ధైర్యం మరింత పెద్దదిగా ఉండాలని అనేస్ఫూర్తిని తన జీవితంతో చూపించారని అన్నారు. సామాజిక అన్యాయం దోపిడీ అణిచివేతకు వ్యతిరేకంగా ఆమె సాగించిన పోరాటం చరిత్రలో స్థిర స్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. భూమి, ముక్తి, విముక్తి కోసం నాటి నిరంకుశ పాలనకు ఎదురొడ్డి నిలిచిన ఐలమ్మ అనగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన మహనీయురాలని పేర్కొన్నారు. ఆమె ఆశలను ముందుకు తీసుకువెళ్లడం సమాజంలో



సమానత్వం సామాజిక న్యాయం ఆత్మ గౌరవాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రతి ఒకరి బాధ్యత అని తెలిపారు. తెలంగాణ ప్రజల హక్కులు ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ సేవలు నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆమె త్యాగాలను స్మరించుకుంటూ సమానత్వం సామాజిక న్యాయం సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె ఆశయ సాధన కోసం మనం కృషి చేయడమే ఆమెకు మనమందించే నిజమైన ఘన నివాళులు అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం అధ్యక్షుడు ధర్మల రాజయ్య, జిల్లా రజక సంఘం ఉపాధ్యక్షులు మాదాసి శ్రీనివాస్ ,సంయుక్త కార్యదర్శి కొత్తపల్లి రాజమల్లు, పట్టణ అధ్యక్షులు పున్నం సమ్మయ్య జనరల్ సెక్రెటరీ బండి మొండయ్య, కందికిష్టయ్య, కుదురుపాక భీమయ్య, కొల్లూరు రాములు, మామిడి మల్లయ్య, చెలికట్ల మల్లేష్, బండి ఆనంద్, ఎదుల్ల సదయ్య, వార్డు సభ్యులు పున్నం మణి, బత్తుల రమేష్, బత్తిని ప్రశాంత్, మాజీ ఎంపీటీసీ ఆశాకుమారి తదితరులు పాల్గొన్నారు.

రసాయన ఎరువులను పక్కన పెట్టి ప్రకృతి సాగును ఎంచుకోవాలి

మండల వ్యవసాయ అధికారి జే. అనూష

ముత్తారం, ప్రభాతవార్త:

వ్యవసాయంలో రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకాన్ని క్రమక్రమంగా తగ్గించి, ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల వైపు అడుగులు వేయాలని ముత్తారం మండల వ్యవసాయ అధికారి జే. అనూష స్పష్టం చేశారు. ముత్తారం మండల పరిధిలోని మచ్చుపేట గ్రామంలో ఏర్పాటు చేసిన జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ (ఎన్ ఎం ఎన్ ఎఫ్) రైతు శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని సాగు మెళకువలపై రైతులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నేలసారాన్ని కాపాడుకోవడానికి పచ్చిరొట్ట ఎరువులైన జనుము, జీలుగు, పిల్లిపెసర వంటి పంటల సాగుతో పాటు పశువుల పేడ, వర్మీకంపోస్ట్ ఎరువులు, అంతర పంటల పద్ధతులు ఎంతగానో దోహదపడతాయని వివరించారు. అంతేకాకుండా అజోల్లా, అజోస్పిరిలం, పీఎస్‌బీ, అజటోబాక్టర్ వంటి జీవ ఎరువులను, ట్రైకోడెర్మా విరిడీ, సూడోమోనాస్ లాంటి జీవ శిలీంద్ర నాశనులను, అలాగే వేపనూనె, వేపపిండిని సహజ కీటక నివారణకు వినియోగించాలని సూచించారు. కేవలం పంటల సాగుకే పరిమితం కాకుండా ఆవులు, గేదెలు, ఎడ్లు, మేకలు, కోళ్లు వంటి జీవాలను పెంచుకుంటూ సమగ్ర వ్యవసాయం చేయాలని,



ముఖ్యంగా గిర్, సహివాల్, ఒంగోలు వంటి దేశవాళీ ఆవుల పెంపకాన్ని పెంచాలని కోరారు. ఆవు పేడ, మూత్రంతో తయారు చేసే జీవామృతం, బీజామ్రతం వంటి అభ్యసన ఇన్‌పుట్లను పొలాల్లో ఉపయోగిస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్, వార్డు సభ్యులు సాగర్, వ్యవసాయ విస్తరణ అధికారి బి. శశిధర్, కృషి సఖీలు సౌఖ్య, విత్తన ధ్రువీకరణ సంస్థ వాలంటీర్ సుమశ్రీతో పాటు స్థానిక రైతులు చిలువేరు భూమయ్య, బొడ్డు రవి, స్వామి, ఆకుల కొమురయ్య, నరసయ్య, వెంకన్న, సతీష్, నవీన్, లింగయ్య, తాళ్ల రాయమల్లు, చుంచు సతీష్, ముత్తే లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మంథని వార్త



ఆర్ జి 3 ఏపీఏ టీబీజీకేఎస్ బ్రాంచ్

సెక్రటరీగా దాసరి మల్లేష్

రామగిరి ప్రభాతవార్త



సింగరేణి రామగుండంఆర్ జి త్రీ !!ఏపీఏ టీబీజీకేఎస్ బ్రాంచ్ సెక్రటరీగా దాసరి మల్లేష్ ను నియమించారు. ఈ నియామక పత్రాన్ని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి చేతుల మీదుగా దాసరి మల్లేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం మరియు కార్మిక సంఘం బలోపేతం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.తనపై నమ్మకంతో తనకు ఈ పదవి బాధ్యతలు అప్పగించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదన్న కు టిబిజికేఎస్ రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి కి ఆర్ జి 3 ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ



ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం సీతంపేట గ్రామానికి చెందిన జక్కుల రాయమల్లు ఇటీవల మరణించగా ఆయన కుటుంబాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శనివారం పరామర్శించారు. ముందుగా జక్కుల రాయమల్లు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కుల ముత్తయ్య, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు కూరాకుల ఓదెలు, కన్నూరి ఓదెలు తదితరులున్నారు.

కంపెనీ స్థాయి కబడ్డీ, బాల్ బ్యాట్మెంటన్ పోటీల ఏర్పాట్లను

పరిశీలించిన ఆర్జీత్రీ జి.యం



రామగిరిప్రభాతవార్త

మగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలోసెప్టెంబర్ 29, 30 తేదీలలో నిర్వహించే కంపెనీ స్థాయి కబడ్డీ, బాల్ బ్యాట్మెంటన్ పోటీల కోసం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో చేయవలసిన ఏర్పాట్లను శనివారం రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, పరిసరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంపెనీ స్థాయి కబడ్డీ, బాల్ బ్యాట్మెంటన్ పోటీలకు క్రీడా ప్రాంగణంలో చేయవలసిన పనులు, సింగరేణి అన్ని ఏరియాల నుండి వస్తున్న క్రీడాకారులకు కావలసిన ఏర్పాట్లను చేయాలని, అలాగే వేడుకలకు హాజరయ్యే వారికీ ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. వారి తో పాటు ఎస్పోటుజియం యం.రామ్మోహన్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, సివిల్ డి జి యం ఎస్.రవికుమార్, స్పోర్ట్స్ గౌరవ కార్యదర్శి ఎన్.వంశీధర్, క్రీడల సమన్వయ కర్త బుర్ల సదానందం, ఇతర అధికారులు, సూపర్వైజర్లు

జగన్ కుటుంబానికి అండగా నిలిచిన మిత్రబృందం

గుండెను కదిలించిన గుల్లకోట ఘట

ఎండపల్లినప్రభాతవార్త

స్నేహం వయసుతో కొలవలేనిదని నిరూపించారు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల పూర్వ విద్యార్థులు. అప్పుల బాధతో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న గుల్లకోట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు సింహాచలం జగన్ కుటుంబానికి ఆయన 10వ తరగతి మిత్రులు అండగా నిలిచారు. సుమారు 32 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న 199293 ఎస్ఎస్సీ బ్యాచ్ మిత్రులు, తమ మిత్రుడు జగన్ మరణవార్త తెలుసుకుని చలించిపోయారు. అందరూ కలిసి గుల్లకోటలోని జగన్ ఇంటికి తరలివచ్చారు. జగన్ చిత్రపటానికి పూలమాల వేసి కన్నీటితో నివాళులర్పించారు. శోకంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మిత్ర బృందం తమ వంతుగా పోగుచేసిన



రూ. 30,000/ నగదును జగన్ భార్యాబిడ్డలకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. "మేము ఉన్నామంటూ" భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలోజు శ్రీనివాస్, గంగాధరి శేఖర్, దాసరి భూమయ్య, తిరుమల గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ స్నేహ బంధం నేటి తరానికి ఆదర్శం అని గ్రామస్తులు కొనియాడుతున్నారు.

ఘనంగా పోషణ మాసం, ఇ సి సి ఇ డే కార్యక్రమాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండలంలోని వెంగళపూర్, నందిపల్లె గ్రామాల్లో పోషణ మాసం సందర్భంగా పోషణ అవగాహన కార్యక్రమాలతో పాటు ఇ సి సి ఇ డే కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. సీడీపీఓ వీరలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో గర్భిణులు, బాలింతలు, తల్లులు, చిన్నారులు, కిశోర బాలికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీపీఓ వీరలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని తల్లులు, పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్యాబోధన చేయడంతో పాటు వారి శారీరక, మానసిక, భాషా వికాసానికి అవసరమైన



కార్యకలాపాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని తెలిపారు .కార్యక్ర మంలో భాగంగా గర్భిణులకు శ్రీమంతం, ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన, మూడు సంవత్సరాల చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు చిన్నారుల పోషణ, ఆరోగ్యం, ప్రాథమిక విద్యపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్లు సరోజన, రజిత, ఆయాలు, గర్భిణులు, బాలింతలు, తల్లులు, పిల్లలు, కిశోర బాలికలు

ఎరువుల విక్రయంలో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని ఎరువుల విక్రయ కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి ఓ. శ్రీకాంత్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల డీలర్లకు పలు సూచనలు చేశారు. రైతులకు నాణ్యమైన, ప్రమాణాలు కలిగిన ఎరువులను మాత్రమే విక్రయించాలని, ప్రతి విక్రయానికి తప్పనిసరిగా బిల్లు జారీ చేయాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన ఎంఆర్పీ కంటే అధిక ధరకు ఎరువులను విక్రయించరాదని స్పష్టం చేశారు. దుకాణాల్లోని ఎరువుల నిల్వలు, రోజువారీ విక్రయాల వివరాలను స్టాక్ రిజిస్టర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. నాణ్యత, ధర, బిల్లింగ్, స్టాక్ నిర్వహణకు సంబంధించిన నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తిస్తే ఎఫ్‌సీఓ నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పోషకాహారంతోనేతల్లీబిడ్డల ఆరోగ్యం



పెగడపల్లి, ప్రభాతవార్త

:మండలంలోని నామాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం 3లో శనివారం పోషణ మాసం, అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చిర్ర రజిత రమణాకర్ హాజరై మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషక విలువలతో కూడిన ఆహారం అందేలా తల్లులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పాలు, గుడ్లు, బాలామృతం వంటి పోషకాహారాన్ని పిల్లలకు అందిస్తూ వారి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని తెలిపారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దేవేంద్ర మణి, దప్పు చంద్రకళ, ముదుగంటి రాధతో పాటు చిన్నారులు, వారి తల్లులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ విద్యార్థులకు యూనిఫామ్‌లు పంపిణీ



పెగడపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో శనివారం విద్యార్థులకు ప్రభుత్వం అందజేసిన యూనిఫామ్‌లు, బెల్ట్‌లు, షూస్‌ను పంపిణీ చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి విద్యార్థులకు వీటిని అందజేశారు. ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన యూనిఫామ్‌లు, ఇతర సామగ్రిని అందించడం ద్వారా వారి విద్యాభ్యాసానికి తోడ్పాటును అందిస్తోందని ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థులు యూనిఫామ్‌లను సక్రమంగా వినియోగించుకుంటూ క్రమశిక్షణతో పాఠశాలకు హాజరై చదువులో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం

హనుమంతుని నామస్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణం



గొల్లపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో మండల విశ్వహిందూ పరిషత్, గోరక్షక్ ప్రఖండ ఆధ్వర్యంలో ప్రతి శనివారం హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం సాయంకాలం ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించిన అనంతరం భక్తులు సామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. హనుమంతుని నామస్మరణతో ఆలయ ప్రాంగణం భక్తిభావంతో మార్మోగింది. సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం వల్ల భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం, భక్తిభావం మరింత పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక వాతావరణంలో సాగిన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ,మండల గోరక్షక్ ప్రఖండ జంగిలి సత్యం, సాతల్ల లక్ష్మణ్, పెంచాల స్వామి, తుమ్మనపెల్లి వెంకటస్వామి, చెన్నాడి రాజసింహా రావు, ఎల్లె రాజు, శివ, తాడురి శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త



శేఖల్ల గ్రామంలో ఆరోగ్య శిబిరం

బుగ్గారం ప్రభాతవార్త

శేఖల్ల గ్రామంలో శనివారం రోజున గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరంనిర్వహించడం జరిగింది. శిబిరంలో జ్వరం, అంటువ్యాధులు పలు వ్యాధులపై ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మలేరియా, డెంగ్యూ పరీక్షలతో పాటు రక్తపోటు, రక్తంలో షుగర్ లాంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం అవసరమైన వారికి వైద్యుల సూచనల మేరకు మందులు అందజేశారు. అలాగే వ్యాధుల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణ తదితర అంశాలపై ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్స రమేష్ , ఉప సర్పంచ్ నర్ల బుచ్చయ్య , పంచాయతీ సెక్రటరీ సల్లా రజిత , సహాన్య, అంగన్వాడీ టీచర్స్ తబిత శ్రీదేవి, ఏ ఎన్ ఎమ్ లు శైలజ రజనీ, ఆశా కార్యకర్తలు పుష్ప స్వప్న, నంది తిరుపతి, సుధీర్ సింగ్, శ్రీనివాస్, వేణు, లక్ష్మణ్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

బాల్య ప్రారంభ దశపై అవగాహన కార్యక్రమం



బుగ్గారం ప్రభాతవార్త

శేకల్ల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో బాల్య ప్రారంభ దశ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్ శ్రీదేవి మాట్లాడుతూ చిన్నారుల శారీరక, మానసిక , సామాజిక అభివృద్ధికి బాల్య ప్రారంభ దశ ఎంతో కీలకమని వివరించారు. చిన్నారులకు పౌష్టికాహారం, పరిశుభ్రత, టీకాలు, ఆటల ద్వారా నేర్చుకునే విధానం, తల్లిదండ్రుల ప్రేమ , సంరక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్సా రమేష్, అంగన్‌వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు మరియు చిన్నారులు పాల్గొన్నారు.

జ్వరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి



ధర్మపురి, ప్రభాతవార్త:

జ్వరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఎన్‌సీడీ కార్యక్రమ అధికారి డా. అర్చన ప్రభుత్వ వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. శనివారం ధర్మపురి సీహెచ్‌సీని సందర్శించిన ఆమె, నేరెళ్ల పీహెచ్‌సీ పరిధిలో డెంగ్యూ, వైరల్ జ్వరాల పరిస్థితిని పరిశీలించారు. పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య లోపాలను గుర్తించి, దోమల లార్వా నివారణ చర్యలు చేపట్టాలని వైద్యాధికారి, సిబ్బందికి సూచించారు. జ్వరాల సర్వేను మరింత పటిష్టంగా నిర్వహిస్తూ, అవసరమైన నివారణ చర్యలను నాణ్యమైన రీతిలో చేపట్టాలని ఆదేశించారు.

పుష్కరాల ఏర్పాట్లలో ముందస్తు కార్యాచరణతో ముందుకు వెళ్లాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

సమీకృత కార్యాలయ సముదాయంలో అధికారులతో సమీక్షా సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: గోదావరి పుష్కరాల ఏర్పాట్లలో భాగంగా అన్ని శాఖల అధికారులు ముందస్తు కార్యాచరణతో పనిచేయాలని, పనులను వేగవంతంగా పూర్తి చేసి భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించగా, రోడ్ల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం, ఓడెల మల్లికార్జున స్వామి దేవాలయ అభివృద్ధి పనులు, భూసేకరణ, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, పార్కింగ్ తదితర అంశాలపై చర్చించారు. మంథని ఆలయాల సమూహ అభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, గౌతమేశ్వర, సురబాండేశ్వర, ఓంకారేశ్వర, త్రిబంధేశ్వర, మహాలక్షి ్మ అభివృద్ధి పనులు నిర్ణీత కాలంలో పూర్తి



చేయాలని, ఓడెల మల్లికార్జున స్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులకు ప్రభుత్వం 10 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. భూసేకరణకు సంబంధించిన ప్రతిపాదనలపై నిరంతరం ఫాలోఅప్ చేస్తూ, స్థానిక రైతులతో స్నేహపూర్వకంగా చర్చించి అవసరమైన భూమిని త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని, పార్కింగ్ కోసం రైతుల నుంచి తాత్కాలికంగా భూమిని లీజుకు తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏదైనా సమస్య వస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఇరిగేషన్ అధికారులు, ఎండోమెంట్ అధికారులు, హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు శ్రీపాద ఈశ్వర్, ఆర్ అండ్ బి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పౌర్ణమి సందర్భంగా

పెద్దాపూర్‌లో ఏడవ గిరిప్రదక్షిణ

భక్తిశ్రద్ధలతో పాల్గొన్న భక్తులు.. ఘనంగా నిర్వహించిన గ్రామ ప్రజలు

జూలపల్లి,ప్రభాతవార్త: పౌర్ణమి సందర్భంగా పెద్దాపూర్ గ్రామంలో ఏడవ గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గిరిప్రదక్షిణలో గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన ఈ గిరిప్రదక్షిణలో భక్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సురేష్ ఆత్మరామ్ మహారాజ్ స్వామి హాజరయ్యారు.ఆయన ఆధ్వర్యంలో భక్తులు గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, పెద్దాపూర్ గ్రామ సర్పంచ్ తొగర్ శ్రీనివాస్,ఉప సర్పంచ్ జెకే యాదవ్,ఎండోమెంట్ ఈవో ప్రభాకర్ పాల్గొన్నారు.అలాగే సర్పంచులు దండే వెంకటేశ్వర్లు,నాంపల్లి సంపత్ కుమార్,కుంటూరి అంజమ్మ, లక్ష్మణ్,పెంట కిషోర్,ఉప సర్పంచులు కొప్పుల మహేష్,దాడి మనోహర్,మాజీ ఉప సర్పంచ్ బొజ్జ శ్రీనివాస్,పాశకుల అనిల్,పసునూటి శ్రీనివాస్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.వార్డు సభ్యులు స్వామి, రాజ్‌కుమార్, తోట వెంకన్న,గడ్డమీది శ్రీనివాస్,ఉయ్యాల వెంకటేష్, లక్ష్మణ్, లక్ష్మీరాజం, అరెకోలు శ్రీనివాస్ తదితరులు గిరిప్రదక్షిణలో పాల్గొని భక్తులకు సహకరించారు. అబ్బాపూర్‌కు చెందిన ఒమేగా హాస్పిటల్ ప్రతినిధు లు అరికోళ్ల శ్రీనివాస్,వెంకటేష్, మద్దెల నరేష్,ఆశాడపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే హనుమాన్ భక్త బృందం సభ్యులు బుర్ర నర్సయ్య,



బూరుగు రమేష్,చిప్ప వెంకటేశం తదితరులు పాల్గొని భక్తి కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఆలయ అర్చకులు కృష్ణమాచార్యులు, శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తుల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు.ఏడవ గిరిప్రదక్షిణ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహిళలు, యువత, వృద్ధులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని గిరిప్రదక్షిణను భక్తిశ్రద్ధలతో పూర్తి చేశారు. భక్తులు గోవింద నామస్మరణ, భజనలు, ఆధ్యాత్మిక నినాదాలతో గిరిప్రదక్షిణలో ముందుకు సాగారు.ప్రతి పౌర్ణమికి నిర్వహిస్తున్న గిరిప్రదక్షిణ కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తోందని గ్రామ ప్రజలు తెలిపారు. ఏడవసారి నిర్వహించిన గిరిప్రదక్షిణకు కూడా విశేష స్పందన లభించిందని, భవిష్యత్తులో మరింత ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అందరి సహకారం అవసరమని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన ప్రజలు, భక్తులు, ప్రజాప్రతినిధులు, ఆలయ సిబ్బంది, భక్త బృందాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సింగిల్ విండో పదవుల కోసం.. అధికార పార్టీ నేతల ఎదురుచూపులు..

నేడో.. రేపో.. హుజురాబాద్‌లో 11 స్థానాల భర్తీకి రంగం సిద్ధం..?

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం... గ్రామస్థాయి గల్లీ నుండి నియోజకవర్గ స్థాయి పట్టణం వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం పడరాని పాట్లు పడ్డారు. ఆ తదుపరి ఇదిగో నాయనా పులి వచ్చే... అదిగో నాయన పులివచ్చే.. అన్న ఎదురుచూపులతో.. నిజంగానే పులి రానేవచ్చింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పిఏసిఎస్ అధ్యక్ష పదువులు 135 ఉండగా, అందులో ఇప్పటికే.. నియమాకాలు.. కోర్టు స్టేలు.. అధికారం చేపట్టడం.. పక్కకు జరగడం లాంటి తంతుతోనే ఇప్పటికి ఆరుమాసాలుగా సహాకార సంఘాల ఎన్నికల తతాంగం జరుగుతుంది. ఈ నియమాకాలపై కోర్టును ఆశ్రయించిన వారి కేసులు కొకొల్లలు అయినప్పటికి కోర్టు నుండి ఇప్పటి వరకు నిర్థిష్టమైన అధేశాలు వెలువడకపోవడంతో రైతాంగాన్ని కంటికి రెప్పల కాపాడవల్సిన వ్యవసాయ సహాకార పరపతి సంఘాలు పాలకవర్గాలు లేకపోవడంతో నిర్విర్యంగా మారాయి. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికి 135 సహాకార సంఘాలలో 38 సంఘాల వరకు జాబితాలు విడుదల చేసినట్లు సమాచారం..? జిల్లాలోని 13శాసనసభ స్థానాలలో జాబితాలలో ఖరారులో ఎమ్మెల్యేలు, పార్టీ ఇంచార్జిలు మరింత చొరవ చూపాలని కాంగ్రెస్ పార్టీ నేతలు కోరుకుంటున్నారు. హుజురాబాద్ నియోజకవర్గం ఉద్యమగడ్డగా ప్రత్యేక ప్రతిష్ట సంతరించుకుంది.

ఈ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శాసనసభ్యుడు కావడం. నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఓటమిపాలైన నాటి నుండి జనంలో ఉంటానన్న వాగ్దానం మేరకు ప్రభుత్వ పరంగా నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని 107 గ్రామాలకు, రెండు మున్సిపాలిటీలలో జరుగుతున్న అభివృద్ధి పనులకు తన వంతుగా నేటికి .కృషి చేస్తున్న

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ బాబు ఆమోదించిన అభ్యర్థులకే నిన్న, మొన్న జరిగిన సర్పంచ్, మున్సిపల్ చైర్మన్‌లు, మార్కెట్ చైర్మన్, డైరెక్టర్‌ల ఎంపిక ఆయన ఆమోదించిన అభ్యర్థులకే దక్కింది. ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికల అనంతరం ఎంపిటిసి, జెడ్పిటిసిల ఎన్నికల జరుగుతాయని ఆశించినప్పటికి పలు సాంకేతిక కారణాల వల్ల నేటికి వాయిదా పడ్డాయి. సహాకార సంఘాలలో అధ్యక్షులు, డైరెక్టర్‌ల పదువులు ఖాళీగా ఉండడంతో హుజురాబాద్ నియోజకవర్గంలోని సీనియర్ కాంగ్రెస్ కరుడు గట్టిన నేతలు ఆరుమాసాలుగా ఓడితల ప్రణవ్ చుట్టూ తిరుగుతూ ఆయన ఆశీస్సుల కోసం అష్టకష్టాలు పడి పదువులు సాదించినట్లు తెలుస్తుంది. హుజురాబాద్ నియోజకవర్గంలో 11 సింగిల్ విండో అధ్యక్ష పదువులతో పాటు ఒక్కొక్క సహాకర సంఘంలో 13మంది డైరెక్టర్లు 143మందిని ఇప్పటికే ఎంపిక జరిగినట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయ వర్గాల సమాచారం..? నెల రోజుల క్రితమే 11మంది సింగిల్ విండోల అధ్యక్ష ఎంపిక జరిగినప్పటికి డైరెక్టర్ ఎంపికలో పోటీ అధికం అవడంతో కొంత జాప్యం జరిగినట్లు తెలుస్తుంది. ఈ నెల 30వ తేది సాయంత్రం లోపు 11 సహాకార సంఘాలకు నామినేటేడ్ అధ్యక్షులు, డైరెక్టర్‌ల ఎంపిక లిస్టు వెల్లడించడానికి సిద్దంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. హుజురాబాద్ సహాకార సంఘానికి ఖాజీపేట శ్రీనివాస్, జూపాక సహాకార సంఘానికి నేరేళ్ల మహేందర్ గౌడ్, తుమ్మనపల్లి సహాకార సంఘానికి కౌరు సుగుణాకర్ రెడ్డి, జమ్మికుంట సహాకార సంఘానికి పొనగంటి మల్లయ్య, లేదా మొలుగూరి సదయ్య భార్య న్యాయవాది పద్మావతి, ధర్మారం సహాకార సంఘం కటంగూరి శ్రీకాంత్ రెడ్డి, తనుగుల సహాకార సంఘం పోల్సాని రాజేశ్వర్‌రావు, ఇల్లందకుంట సహాకార సంఘం పెద్ది కుమార్, మల్యాల సహాకార సంఘం కేతిక తిరుపతి చెడ్డి, సిరిసేడు, బోగంపాడు సహాకార సంఘం కల్లెం సత్యానారయణ రెడ్డి, వీణవంక సహాకార సంఘం గంగాడి తిరుపతి రెడ్డి, కమలాపూర్ సహాకార సంఘం బాలాసాని రమేష్‌లను ఎంపిక చేసినట్లు ప్రభాతవార్తకు విశ్వసనీయ వర్గాల సమాచారం..? 30వ తేది 11సంఘాల పాలకవర్గాలకు నియమక పత్రాలు విడుదలయ్యే సమయానికి మార్పులు, చేర్పులు జరుగుతాయన్న పుకార్లు.. షికార్లు చేస్తున్నాయి. డైరెక్టర్‌ల కోసం పార్టీ కోసం కష్టపడ్డ తమ్ముళ్లు పడరాని పాట్లు పడుతున్నారు.



అంజన్న క్షేత్రంలో ముగిసిన పవిత్రోత్సవాలు

మల్యాల, ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మూడు రోజుల పాటు నిర్వహించిన పవిత్రోత్సవాలు శనివారం ఘనంగా ముగిసాయి, ఉత్సవాల సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో యాగశాలలో ఏర్పాటు చేసిన ఉత్సవమూర్తులకు పట్టు వస్త్రాలంకరణ జరిపి మంగళ వాయిద్యాలు నడుమ ప్రత్యేక పూజలు పూర్ణాహుతి, పవిత్రలకు జలధివాసం, అవధారణలు తదితర కార్యక్రమాలను మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించారు, కాగా ముగింపు సందర్భంగా శనివారం అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో ఉత్సవ మూర్తులను యాగశాల నుండి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపు తో ఆల్వయ కు తీసుకెళ్లారు, ఈ సంద ర్భంగా, భక్తులకు పవిత్రలు ప్రదానం చేసి, శ్రీ స్వామివారి ఆశీర్వాదాన్ని అందజేశారు,

ప్రజాసేవకు అంకితభావంతో పనిచేయడమే ఐలమ్మకు అందించే నిజమైన నివాళి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: ప్రజాసేవకు మరింత అంకితభావంతో పనిచేయాలని, అదే చాకలి ఐలమ్మకు మనం అందించే నిజమైన నివాళి అని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. తెలంగాణ వీరవనిత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించి, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, అధికారులు, సిబ్బందితో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని పేదలు, బలహీన వర్గాలు, బాధితులకు అండగా నిలిచి సేవ చేయాలని, పోలీసులుగా ప్రజలకు భరోసా కల్పించడం, బాధితులకు న్యాయం అందించడం మన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కే. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, ఏఓ శ్రీనివాస్, ఆరఐలు శేఖర్, సీసీ సందీప్, సీపీఓ సిబ్బంది, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు

యువ టూరిజం క్లబ్ జిల్లా స్థాయి పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రపంచ పర్యాటక దినోత్సవం2026 వేడుకల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా పర్యటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యువ టూరిజం క్లబ్ జిల్లా స్థాయి పోటీలను శనివారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో విజయవంతంగా నిర్వహించగా, పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేసి అభినందించారు. పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానం తెలంగాణ గురుకుల పాఠశాల గర్రెపల్లి, ద్వితీయ స్థానం జడ్పీహెచఎస్ కమాన్ పూర్, తృతీయ స్థానం జడ్పీహెచఎస్ జూలపల్లి సాధించగా, కళాశాలల విభాగంలో ప్రథమ స్థానం జీజేసీ గర్ల్స్ గోదావరిఖని, ద్వితీయ స్థానం తెలంగాణ గురుకుల పాఠశాల గర్రెపల్లి, తృతీయ స్థానం జీజేసీ కమాన్ పూర్ విజయం సాధించాయని, ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కల్పన, జిల్లా ఉపాధి అధికారి, జిల్లా పర్యాటక నోడల్ అధికారి ఎం. రాజశేఖర్, జిల్లా యువజన క్రీడల అధికారి ఏ. సురేష్, విద్యాశాఖ అధికారులు శారద, వి. అంజయ్య, కుమారస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ ఆశయాలే సమాజ ప్రగతికి బాటలు

కరీంనగర్ బస్‌స్టేషన్‌లో బాబాసాహెబ్ విగ్రహావిష్కరమంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి

కరీంనగర్ ,ప్రభాతవార్త

:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లో మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. కరీంనగర్ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని శనివారం మంత్రులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. తాను 2013లో పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా కరీంనగర్ బస్‌స్టేషన్‌కు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేరు పెట్టినట్లు తెలిపారు. 13 ఏళ్ల తర్వాత అదే ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విగ్రహావిష్కరణకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, దొంత రాజయ్య తదితరులను అభినందించారు.

సమానత్వం, సామాజిక న్యాయానికి ప్రతీక

అంబేద్కర్ కేవలం రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు మాత్రమే కాదని, సమాజంలో సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానేత అని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించడంతో పాటు అణగారిన వర్గాలు ఆత్మగౌరవంతో జీవించేందుకు బలమైన పునాది వేసిందన్నారు.ప్రతిరోజూ వేలాది మంది రాకపోకలు సాగించే బస్‌స్టేషన్ ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ప్రత్యేకమైన విషయమన్నారు.గుర్తుచేసుకునే అవకాశం ఉంటుందన్నారు. యువత అంబేద్కర్ జీవితాన్ని, ఆయన ఆలోచనలను అధ్యయనం చేయాలని సూచించారు. రాజ్యాంగాన్ని పరిరక్షి ంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో పాటు జ్యోతిబా ఫూలే, సావిత్రిబాయి ఫూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

చెట్లు అంతరిస్తే....జీవకోటికి, మానవాళికి వినాశనమే

రోడ్డు వెడల్పు తో మోదం.....ఏండ్ల నాటి చెట్లు మాయం ఖేదం

చిగురుమామిడి, ప్రభాత వార్త

:చెట్లు అంతరిస్తే జీవకోటికి, మాన వాళికి వినాశనం తప్పదని పెద్దలు హెచ్చరిస్తున్న మాటలు గుర్తుకు చేసుకుంటే భయాల్ని కలిగిస్తున్నాయి.కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు నాలుగు లైన్ల ప్రధాన రహదారి కోసం రోడ్డుకు ఇరువైపుల ఉన్న వేలాది చెట్లు నేల మట్టం అవుతున్నాయి. ఏండ్ల నుండి మానవాళికి ప్రాణవాయువు ఆక్సీజన్ ఇచ్చిన చెట్లు నేడు నిర్దాక్ష ్యంగా నరికి వేయబడుతున్న దృశ్యాలు చూసి వన అభిమానులు హృదయ విధారకంగా రోదించడం తో బాటు, రేపటి నుండి వాటిని చూడలేము అని గొల్లుమంటున్నారు. రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా ముల్కనూర్, సీతారాంపూర్ గ్రామాల మధ్యలో రోడ్డుకు అతి సమీపంలో ఉన్న ఏండ్ల ప్రాచీన చరిత్ర కలిగిన మర్రి చెట్టును ఆర్‌అండబీ శాఖ వారు శనివారం రోజున తొలగిస్తున్న దృశ్యాలను చూసిన బాటసారులు రోదించిన దృశ్యాలు మది మదిలో ఆలోచింప జేశాయి. హైవే రోడ్డు ఏమో గానీ బావి తరాలకు ఆదర్శ పచ్చటి చెట్లను వేర్లతో సహా తొలగిస్తున్న ఆనవాళ్లు ఎప్పటికి చేదు జ్ఞాపకాలనే మిగల్చబోతున్నాయి. కోట్లాది రూపాయలు ఇచ్చినా ఏండ్ల వయస్సు కలిగిన చెట్టును సృష్టించలేము అనేది మాత్రం నగ్న సత్యం. చెట్లను నరికి వేయడం మానవాళికి, జీవ కోటికి తీరని, భర్తీ చెయ్యని నష్టం అని అటవీ ప్రియులు లబో దిబో అంటున్నారు. రోడ్డు వెడల్పు ఒక వైపు మోదం, అందులో భాగంగా చెట్లను తొలగించడం ఖేదం

ముల్కనూర్ లో సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభం



చిగురుమామిడి, ప్రభాత వార్త

:చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ సబ్ స్టేషన్ లో కరీంనగర్ టీజీఎన్పీడీసీల్ ఎస్ ఈ ఏ విజేందర్ రెడ్డి 2.5 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ (పీఎంకుసుమ్) ను ముల్కనూర్ సబ్ స్టేషన్ గ్రిడ్ కి అనుసంధానం చేసి శనివారం ప్రారంభించారు.అనంతరం విజేందర్ రెడ్డి మాట్లాడుతూ సోలార్ ప్లాంట్ ఏర్పాటు వలన మండలంలో విద్యుత్ సరఫరా మెరుగుపడుతుంది అని తెలిపారు. ఇక మీదట విద్యుత్ సిబ్బంది వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడానికి కృషి చేయాలని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమంలడీ ఈ ఆపరేషన్ రూరల్ కరీంనగర్ ఎం తిరుపతి,డీ ఈ ఎం ఆర్ టి పి చంద్రమోళి,ఏ డీ ఈ నుస్తులాపూర్ ఎస్ నరేందర్, ఏ డీ ఈ ఎం ఆర్ టి సుధీర్ కుమార్, ఏఈ చిగురుమామిడి కే చంద్రశేఖర్, సబ్ ఇంజనీర్ ఎస్ దేవయాని,ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది,సోలార్ ప్లాంట్ యజమానులు చాడ అశోక్ రెడ్డి, చాడ హనుమండ్లు తదితరులు పాల్గొన్నారు..

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మకు మంత్రుల ఘన నివాళి

కరీంనగర్,ప్రభాతవార్త

:దొరల పాలనను ధిక్కరించి, వెట్టి చాకిరి, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలు చిరస్మరణీయమని మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కరీంనగర్ కలెక్టరేట్ రోడ్డులోని ఆ మహనీయురాలు విగ్రహానికి మంత్రులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అణగారిన వర్గాల హక్కుల కోసం నిర్భయంగా పోరాడిన చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, ఆత్మగౌరవం కోసం సాగిన పోరాటంలో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. సామాజిక అసమానతలు, దోపిడీకి వ్యతిరేకంగా ఆమె చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అన్నారు.చాకలి ఐలమ్మ జీవితాన్ని, పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాచకొండ నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోతకొండ శ్రీనివాస్, జిల్లా గౌరవ అధ్యక్షుడు కోతకొండ రాజయ్య, పూసల శ్రీకాంత్, బుత్కురి శివకృష్ణ, పూసాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఆగాజ్-2కే26 ఫ్రెషర్స్ పార్టీ

.కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

ఓ ప్రైవేట్ కన్వెన్షన్‌లో శనివారం ఆల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ,పీజీ కాలేజ్ ఆధ్వర్యంలో నూతన విద్యార్థినులకు స్వాగతం పలుకుతూ ఆగాజ్-2కే26” ఫ్రెషర్స్ పార్టీ అట్టహాసంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ వి. రవీందర్ రెడ్డి అధ్యక్షత వహించిన ఈ వేడుకకు శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సిరిపురం ఈశ్వర్, కవిత అలేటి తదితరులు అతిథులుగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం నూతన విద్యార్థినులకు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ప్రొఫెసర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ, డిగ్రీ చదివే మూడు సంవత్సరాలు విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైనవని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కళాశాల చైర్మన్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆల్ఫోర్స్‌లో విద్యార్థి కేంద్రిత విద్యా విధానంతో పాటు ఆక్టివిటీబేస్డ్ లెర్నింగ్, స్కిల్ ఎన్హాన్స్‌మెంట్‌కు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. విద్యార్థులు జాబ్ సీకర్స్ కాకుండా జాబ్ గివర్స్‌గా ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఇంక్యుబేషన్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకొని కొత్త ఆలోచనలు అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. సిరిపురం ఈశ్వర్ మాట్లాడుతూ, కమ్యూనికేషన్ స్కిల్స్ అంటే కేవలం ఇంగ్లీష్ మాట్లాడటం మాత్రమే కాదన్నారు. ఆలోచనలను స్పష్టంగా వ్యక్తపరచడం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం కూడా అని తెలిపారు.ఈ వేడుకల్లో భాగంగా కళాశాలలో కల్చరల్ క్లబ్ ఇన్‌స్టాలేషన్ కార్యక్రమం, ఆర్ట్స్ క్రాఫ్ట్స్ క్లబ్ వారు నిర్వహించిన స్టాల్స్,ఎగ్జిబిషన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నృత్యంజలి-2026 విజేతలు,క్యాంపస్ ఉద్యోగ విజేతలను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. విద్యార్థినులు ఉత్సాహంగా ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

రేణికుంటలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త

తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ ఎలుక అంజనేయులు ఆధ్వర్యంలో తెలంగాణ వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగాసర్పంచ్ ఎలుక అంజనేయులు మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరీ విముక్తి కోసం ధైర్యంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కనిక చాకలి ఐలమ్మ అని అన్నారు.పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఆమె సాగించిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఐలమ్మ చేసిన పోరాటం నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం చాకలి ఐలమ్మ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సర్పంచ్ ఎలుక అంజనేయులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు, ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి వార్డు సభ్యులు బోయిని శంకరయ్య,పోతుగంటి అనిల్ బావండ్ల ప్రవీణ్, కనపర్తి చంద్రశేఖర్,మాజీ ఉపసర్పంచ్ కుంభం శ్రీనివాస్,రజక సంఘం అధ్యక్షులు పోతుగంటి సంపత్ ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్రీకాంత్, రమేష్ తిరుపతి రాజయ్య, త కొమురయ్య పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

గంగిపల్లిలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు..

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని గంగిపల్లి గ్రామంలో శనివారం చిట్యాల ఐలమ్మ 131 వ జయంతి వేడుకలను రజక మడల్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూత్ గౌర అధ్యక్షుడు ముక్కెర సతీష్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ గౌరవానికి ప్రతీక అని, ఆమె ధైర్యం తెగువ నేటి మహిళలకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం రజాకారులకు, దొరలకు ఎదురొడ్డి పోరాడిన వీరనారి ఐలమ్మ అన్నారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు గంగిపల్లి కొమురవెల్లి, గంగిపల్లి రాజ్ కొమురయ్య, ఎర్ర వీరయ్య, రాచర్ల రాజయ్య, గంగిపల్లి రాజయ్య, గంగిపల్లి ఓదెలు, గంగిపల్లి శ్రీనివాస్, సాన గుండా దేవేందర్, ముక్కెర రాజయ్య , ఎర్ర ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ ఎస్సీ సెల్ కమిటీ నియామకం..

మానకొండూర్, ప్రభాతవార్త



: మండలంలోని గట్టుదుద్దేనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నూతన కమిటీ ని మండల అధ్యక్షులు కనకం అశోక్ ఆధ్వర్యంలో శనివారం నియమించినట్లు తెలిపారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కిన్నర శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే కమిటీ సభ్యులను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ కనకం కుమార్, నాయకులు కనకం సంపత్, నీరెడ్డి మొగిలి, కనకం సాగర్, కండె లక్ష్మయ్య,కనకం విజయ్, మ్యాదరి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

పుట్టినరోజు వేడుక అంటే ఆర్భాటం కాదు

నిరుపేదలకు అండగా నిలవడమే అసలైన సంబరం

ఎక్లాస్పూర్ బాలుడి జన్మదిన వేడుకలపై ప్రశంసల జల్లు..

సీఐ బుద్దే స్వామి చేతుల మీదుగా నిత్యావసర సరుకుల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త:

పుట్టినరోజు వేడుకలంటే ఖరీదైన కేక్ కటింగ్‌లు, హంగు ఆర్భాటాలకే పరిమితమవుతున్న ప్రస్తుత రోజుల్లో.. ఓ కుటుంబం చూపిన సామాజిక స్పూర్తి అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. ఆర్భాటాలకు దూరంగా, నిరుపేదలకు అండగా నిలుస్తూ నిర్వహించిన ఈ పుట్టినరోజు వేడుకలు స్థానికంగా ప్రశంసలు అందుకున్నారు. మంథని మండలం ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన తాటి విజయ్ కుమార స్వామి నిహారిక దంపతులు తమ కుమారుడు తాటి సాయివర్ధన్ (టిల్లు) పుట్టినరోజును నిరుపేదలకు అండగా నిలిచేలా జరుపుకున్నారు. జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం గ్రామానికి చెందిన ఐదు నిరుపేద కుటుంబాలను ఎంపిక చేసి, 9 రకాల నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను అందజేశారు. మంథని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో మంథని సీఐ బుద్దే స్వామి, ఎస్ ఐ సందీప్ కుమార్ తమ చేతుల మీదుగా ఈ కిట్లను శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రవీందర్ పాల్గొన్నారు. సమాజానికి మంచి సందేశం: సీఐ బుద్దే స్వామిఈ సందర్భంగా మంథని సీఐ బుద్దే స్వామి, ఎస్ ఐ సందీప్ కుమార్ మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న నిరుపేదలను ఆదుకోవడం గొప్ప విషయమని కొనియాడారు. పుట్టినరోజు



వంటి ప్రత్యేక సందర్భాలను సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ద్వారా సమాజానికి మంచి సందేశం వెళ్తుందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ ఇలాంటి సేవలు కొనసాగాలని ఆకాంక్షి స్తూ.. బాలుడు సాయివర్ధన్ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంథని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో రైటర్‌గా విధులను నిర్వర్తిస్తున్న తాటి విజయ్ కుమార స్వామి నిత్యం సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటుంటారు. అంతేకాకుండా, యువతకు ఉపయోగపడే చక్కటి సామాజిక అవగాహన రీల్స్‌ను రూపొందిస్తూ సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువవుతున్నారు. విధి నిర్వహణతో పాటు సమాజహితం కోసం ఆయన చేస్తున్న ప్రయత్నాలకు విశేష ఆదరణ లభిస్తోంది. తన కుమారుడి పుట్టినరోజును కూడా సేవా కార్యక్రమంగా మార్చడం ద్వారా మరోసారి తన మంచితనాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో యువకులు, పోలీసు సిబ్బంది, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాయివర్ధన్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిన విజయ్ కుమార స్వామి నిహారిక దంపతులను అందరూ అభినందించారు.

సేవా గుణం అభినందనీయం

మంథని సీఐ బుద్దే స్వామి

మంథని ప్రభాతవార్త:

చిన్న వయసులోనే చిన్నారికి సేవా గుణాన్ని నేర్పించడం అభినందనీయమని మంథని సీఐ బుద్దే స్వామి అన్నారు. మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన తాటి విజయ కుమారస్వామి (పోలీస్ కానిస్టేబుల్ విజయ్) కుమారుడు చిన్నారి తాటి సాయివర్ధన్ 5వ పుట్టినరోజు సందర్భంగా శనివారం మంథని సీఐ కార్యాలయంలో నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన 5 నిరుపేద కుటుంబాలకు 9 రకాల నిత్యవసర వస్తువులతో కూడిన కిట్లను సీఐ బుద్దే స్వామి, ఎస్ఐ సందీప్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం సీఐ మాట్లాడుతూ..



పుట్టినరోజు వేడుకలను ఆడంబరంగా కాకుండా పేదలకు సాయం చేస్తూ జరుపుకోవడం సమాజానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెంతో మందికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు. తండ్రి విజయకుమారస్వామి మాట్లాడుతూ కేవలం కేక్ కట్ చేయడమే కాకుండా ఇతరులకు సహాయం చేసే గుణాన్ని చిన్నప్పటి నుండే నేర్పించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు.



చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులు

మంథని ప్రభాతవార్త:

భూమి కోసంభుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దొరల దౌర్జన్యాలపై తిరుగుబాటు చేసిన వీరనారి, తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి ప్రదాత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మంథని రజక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఆమె విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఒక సాధారణ మహిళగా ఆనాడే బడుగు, బలహీన వర్గాల వెట్టి చాకిరి విముక్తి కోసం సాయుధ పోరాటంతో పాటు న్యాయపోరాటం చేసి గెలిచిన ఆమె పోరాటపటమను కొనియాడారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్, రజక సంఘం నాయకులు కొల్లూరి రాజయ్య, సమ్మయ్య, సిటీ సమ్మయ్య. పైడాకుల నాగరాజు పోతరాజు సమ్మయ్య, శ్రీనివాస్ చంద్రగిరి లింగయ్య, శ్రీనివాస్ మల్లారం సమ్మయ్యలు పాల్గొన్నారు.

మిస్సింగ్ కేసు నమోదు

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన ఇల్లందుల సత్తయ్య కుమారుడు ఇల్లందుల సంతోష్ (37) కనబడటం లేదని కుటుంబ సభ్యుల నుంచి ఫిర్యాదు వచ్చిందని ముత్తారం ఎస్ ఐ ఎన్.రవికుమార్ తెలిపారు. సంతోష్ మానసిక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నాడని, స్థానికంగా, బంధువుల వద్ద ఆచూకీ కోసం వెతికిన లభించలేదని, దీంతో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మిస్సింగ్ అయిన వ్యక్తి కోసం గాలింపు చేపడుతున్నామని, సంతోష్‌ను ఎవరైనా చూసినా, ఆయన ఎక్కడ ఉన్నారనే సమాచారం తెలిసినా వెంటనే 8712656531, 9866789884 నెంబర్లకు సమాచారం అందించాలని, ఆచూకీ తెలిపిన వారికి అతని కుటుంబ సభ్యుల నుంచి తగిన బహుమతి అందజేయబడుతుందని పేర్కొన్నారు.

అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలో భూగర్భ గనుల జి.యం..పర్యటన

రామగిరిప్రభాతవార్త:

సింగరేణి సంస్థ కార్పొరేట్ భూగర్భ గనుల విభాగం జనరల్ మేనేజర్ కె.యాదయ్య శనివారం అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో పర్యటించారు. నూతనంగా భూగర్భ గనుల విభాగం జనరల్ మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారిగా ఏరియాలో పర్యటించిన సందర్భంగా జి.యం.కార్యాలయంనందు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, వారిని శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిజేశారు.అనంతరం వారు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి అడ్రియాల లాంగ్ వాల్ గని లోని యంత్రాల వినియోగం, అవసరమైన పనిముట్లు, యంత్రాల పనితీరు వాటి మరమ్మతుల పై చర్చించి



వివరాలను తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో ఎస్టోటుజిఎం బండి సత్య నారాయణ, ఏరియా ఇంజినీర్ దూప్ సింగ్, ఆసిఫ్ యాసిన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికపై జిల్లా స్థాయి శిక్షణ

రామగిరి ప్రభాతవార్త:

వికసిత్ గ్రామపంచాయతీ ప్రణాళికపై జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం రామగిరి మండలంలోని మంథని జేఎన్టీయూ కాలేజీలో శనివారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లాలోని ఎంపీడీవోలు ఎంపీఓలు, ఏపీవోలు సర్పంచులు, ఈసి లు, టి ఏ లు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొనగా వారికి అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జెడ్పీ సీఈవో కె నరేందర్ హాజరై మాట్లాడారు.శిక్షణా కార్యక్రమం, (ఉపాధి హామీ) వివిజి రాంజీ కార్యక్రమం లో భాగముగా రాబోయే 202728 సంవత్సరం లో చేపట్ట బోయే పనులకు సంభందించి గ్రామములో గ్రామ సభలు నిర్వహించి పనులను గుర్తించుఅక్టోబర్ 2, తేదీన తుది గ్రామ సభ నిర్వహించి గుర్తించిన పనులకు ఆమోదం పొందాల్సి ఉంటుందన్నారు. నాలుగు కేటగిరి లకు సంభందించిన 375 పనులలో



గ్రామ పంచాయతీ కి అనువైన పనులను గుర్తించడం ఈనాలుగు కేటగిరి లలోనీటి భద్రతకు, గ్రామీణ మౌలిక సదుపాయాలు, గ్రామీణ జీవనోపాధి, విపత్తు నిర్వహణ పనులపై అవగాహన కల్పించారు. అలాగే స్వచ్ఛత హీ సేవ 2026 లో భాగంగా నాలుగు రకాల చెత్తను వేరు చేయడం పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కాలిందని, అడిషనల్ డిఆర్డిఓ మల్లేష్, ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ శ్రీనివాస్, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సులభ్ కాంప్లెక్స్, బోరింగ్ నిర్మించాలి

ఆర్జీ3 జీఎంకు వార్డు మెంబర్ తన్నీరు ప్రదీప్ వినతి

రామగిరి ప్రభాతవార్త:

రామగిరి మండలం సెంటనరీ కాలనీలోని తెలంగాణ చౌరస్తా వద్ద సులభ్ కాంప్లెక్స్‌తో పాటు బోరింగ్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ పన్నూరు 4వ వార్డు మెంబర్ తన్నీరు ప్రదీప్ శనివారం ఆర్జీ3 జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ కి వినతిపత్రం అందజేశారు. సెంటనరీ కాలనీలో ఇటీవల ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా తెలంగాణ చౌరస్తా వద్ద ఉన్న సులభ్ కాంప్లెక్స్‌ను పూర్తిగా తొలగించారని తెలిపారు. దీంతో షాపింగ్ యజమానులు, ప్రజలు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా అక్కడ బస్‌స్టాండ్



ఉండటంతో ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సులభ్ కాంప్లెక్స్‌ను తిరిగి నిర్మించాలని కోరారు. అదేవిధంగా రోడ్డు విస్తరణలో భాగంగా బోరింగ్‌లను కూడా తొలగించారని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తిరిగి బోరింగ్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జీఎంను విజ్ఞప్తి చేశారు.

భరత్ రెడ్డిని సన్మానించిన



రెడ్డి సేవా సంక్షేమ సంఘం

మంథని ప్రభాతవార్త:

విద్యారంగం పైన అవగాహన కల్పించడానికి వియత్నం పర్యటనకు ఎంపికైన గీట్ల భరత్ రెడ్డి ని శనివారం రాత్రి మంథని రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వియత్నం పర్యటనకు రాష్ట్ర ప్రభుత్వం పక్షాన ఎంపికైన భరత్ రెడ్డి ని సన్మానించారు. ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు సురేందర్ రెడ్డి మాట్లాడుతూ మంథని రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు భారత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వియత్నం పర్యటనకు విద్యారంగం పై అవగాహన కొరకు ఎంపిక కావడం హర్షనియమన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు అందుకున్న భరత్ రెడ్డి విదేశీ పర్యటనకు ప్రభుత్వం ద్వారా ఎంపిక కావడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ఎమ్మెస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏల్కోరు సత్యనారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పెండ్రు రమ సురేష్ రెడ్డి, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి,శేఖర్ రెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ విద్యార్థినికి ప్రథమ స్థానంరాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కొత్తపల్లి సెప్టెంబర్26 (ప్రభాతవార్త)

విద్యార్థులు తప్పనిసరిగా వివిధ రకాల పోటీ పరీక్షలలో పాల్గొని ప్రతిభ చాటాలని తద్వారా వారికి సమాజంలో ప్రత్యేకమైన గుర్తింపు లభిస్తుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గ స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్ కు చెందినటువంటి విద్యార్థినికి జిల్లాస్థాయి సైన్స్ సెమినార్ లో ప్రథమ స్థానం రావడం పట్ల ఏర్పాటు చేసినటువంటి అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అన్ని విధాలుగా విషయాల పట్ల పరిజ్ఞానం అందజేస్తున్నామని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులుచే విద్యార్థులకు వివిధ స్థాయిలలో శిక్షణ ఇప్పిస్తూ అగ్రగామిగా నిలుపుతున్నామని వారు చెప్పారు. .శిక్షణ అనంతరం వివిధ స్థాయిలలో నిర్వహింబధటువంటి పోటీలకు ఎంపిక చేస్తున్నామని విజయాలను నమోదు చేసే విధంగా ప్రోత్సాహం అందించడం



జరుగుతుందని అన్నారు ఇటీవల కాలంలో పాఠశాలకు చెందిన నిత్యమహి(10వ తరగతి) కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సైన్స్ మ్యూజియంలో నిర్వహించిన జిల్లాస్థాయి సెమినార్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభను చాటి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవడమే కాకుండా త్వరలో హైదరాబాదులో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి పోటీలకు సైతం అర్హత సాధించడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు విద్యార్థినికి శిక్షణ అందించిన గైడ్ టీచర్ దీప్తిని అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

సినిమా పరిశోధనా కేంద్రంగా కఫీసో ఆడిటోరియం

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త



:కొత్త కఫీసో ఆడిటోరియం ఒక సినిమా పరిశోధనా కేంద్రంగా రూపుదిద్దుకుంటుందని కఫీసో సలహాదారు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. పట్టణంలోని కరీంనగర్, సిరిసిల్ల బైపాస్ రోడ్డులో ఉన్న 25 గుంటల విశాలమైన స్థలంలో, సుమారు రూ. 4 కోట్ల వ్యయంతో నిర్మించబడుతున్న అత్యాధునిక కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ (కఫీసో) ఆడిటోరియంకు శనివారం బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ ఆడిటోరియంలో డాల్బీ సౌండ్ సిస్టమ్, 70 మీటర్ల స్క్రీన్, అత్యాధునిక సీటింగ్ ఏర్పాట్లు, ఒక లైబ్రరీ కూడా ఉంటాయి. వీటితో పాటు అతిథి గదులు కూడా ఏర్పాటు చేయబడతాయి. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత్రి నీలిమ భాస్కర్, చక్రధర్ రావు ఆడిటోరియం నిర్మాణానికి రూ. 50,000 విరాళం ప్రకటించారు. స్థానిక కళాకారుడు కలర్ సత్తన్న రూ. 10,000 విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కార్పొరేటర్ ఎం.రాజేందర్, గడ్డి ప్రదీప్, పద్మనగర్ మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, కఫీసో సలహాదారు వరల మహేష్, అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర, కార్యదర్శి కె.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మకు మంత్రుల ఘన నివాళి

కరీంనగర్,ప్రభాతవార్త

:దొరల పాలనను ధిక్కరించి, వెట్టి చాకిరి, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాలు చిరస్మరణీయమని మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి అన్నారు. చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కరీంనగర్ కలెక్టరేట్ రోడ్డులోని ఆ మహనీయురాలు విగ్రహానికి మంత్రులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అణగారిన వర్గాల హక్కుల కోసం నిర్భయంగా పోరాడిన చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, ఆత్మగౌరవం కోసం సాగిన పోరాటంలో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. సామాజిక అసమానతలు, దోపిడీకి వ్యతిరేకంగా ఆమె చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అన్నారు.చాకలి ఐలమ్మ జీవితాన్ని, పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రలం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య తదితరులు పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాచకొండ నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోతకొండ శ్రీనివాస్, జిల్లా గౌరవ అధ్యక్షుడు కోతకొండ రాజయ్య, పూసల శ్రీకాంత్, బుత్కురి శివకృష్ణ, పూసాల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసిని ప్రభుత్వ రంగ సంస్థగా గుర్తించాలి

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త :



గత 70 సంవత్సరాలుగా భారతదేశంలో అత్యధిక జనాభా కి జీవిత బీమా సౌకర్యాన్ని కల్పించి, భరోసా ఇస్తున్న అతిపెద్ద జీవిత బీమా సంస్థ అయిన ఎస్ఐసి ని ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తూ మరింతగా బలోపేతం చేయాలని ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి, జోనల్ ప్రధాన కార్యదర్శి టీవీఎన్ఎస్ రవీంద్రనాథ్ అన్నారు. ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ కరీంనగర్ డివిజన్ 30వ మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి పబ్లిక్ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ, నియామకాలు చేపట్టకపోవడం, కార్మిక హక్కుల కాలరాత, ప్రజాస్వామ్య కూల్చివేత నిత్య కృత్యంగా మారిందని కార్మికులు, ఉద్యోగులు విపరీతమైన ఒత్తిడిలో పని చేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. ప్రభుత్వం పెట్టిన 5 కోట్ల పెట్టుబడి పై గత ఆర్థిక సంవత్సరానికి 12200 కోట్లు డివిడెండ్ చెల్లించిన ఎస్ఐసి సంస్థలో పెట్టుబడుల ఉపసంహరణ జాతి వ్యతిరేకమని అన్నారు. ప్రభుత్వం అట్టహాసంగా ప్రకటించిన 7.8!! జిడిపి అభివృద్ధి కేవలం అంకెల గారడీ మాత్రమేనని, అభివృద్ధి నిజమే అయితే దాని ఫలాలు అట్టడుగు సామాన్యులకు ఎందుకు చేరడం లేదని ప్రశ్నించారు. ఏ సంస్థలో అయినా 50 శాతానికి మించి సభ్యత్వం కలిగిన యూనియన్ కు గుర్తింపు ఇస్తారని, కానీ ఎలస్ఐసి ఉద్యోగులలో 80!! పైగా సభ్యత్వం కలిగిన తమ యూనియన్ కి నిరాకరిస్తున్నారని అన్నారు. ఉద్యోగ ఖాళీలతో సతమతమవుతున్న సంస్థలో వెంటనే నియామకాలు చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ మేనేజర్ శివ నాగ ప్రసాద్, సేల్స్ మేనేజర్ హరికృష్ణ, మేనేజర్ కృష్ణ, క్లాస్ వన్ అధికారుల సంఘం నాయకులు రవీందర్, వికాసాధికారుల సంఘం నాయకులు వాసుదేవం రెడ్డి, పెన్షనర్స్ సంఘం నాయకులు రామయ్య లక్ష్మీ శ్మకాంతం, నాయకులు దామోదర్, ఏజెంట్ల సంఘం నాయకులు ప్రభాకర్ రావు, గట్టు రాజయ్య, విద్యుత్ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు స్వామి, సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగిపల్లిలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు..

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని గంగిపల్లి గ్రామంలో శనివారం చిట్యాల ఐలమ్మ 131 వ జయంతి వేడుకలను రజక మడల్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూత్ గౌర అధ్యక్షుడు ముక్కెర సతీష్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకమని కొనియాడారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విమురకొమురవెల్లి, గంగిపల్లి రాజ్ కొమురయ్య, ఎర్ర వీరయ్య, రాచర్ల రాజయ్య, గంగిపల్లి రాజయ్య, గంగిపల్లి ఓదెలు, గంగిపల్లి శ్రీనివాస్, సాన గుండా దేవేందర్, ముక్కెర రాజయ్య , ఎర్ర ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి.

బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు.

కరీంనగర్,ప్రభాతవార్త:



తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆమె విగ్రహానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది.జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, యువజన సంఘం అధ్యక్షులు మాదాసు సంజీవ్, బియ్యని తిరుపతి ముదిరాజ్ పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా, భూస్వాముల దౌర్జన్యాలకు ఎదురొడ్డి పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని, ఆమె ధైర్య సాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. తెలంగాణ చరిత్రలో ఆమె పోరాటం చిరస్మరణీయమని అన్నారు. బీసీ సంక్షేమ సంఘం, అనుబంధ సంఘాల నాయకులు ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు

వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శనీయం:

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

:తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం భూస్వామ్య శక్తులకు ఎదురొడ్డి నిలిచిన అసమాన ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ఆమె ప్రతీక అని, ఆమె ఆశయాలను, పోరాట స్ఫూర్తిని సమాజంలో ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఆర్ఐ కిరణ్ కుమార్ కమిషనరేట్ పరిపాలనా విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించారు.

పిల్లలలో సృజనాత్మకత పెంపొందించాలి

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త:

చిన్నారులలో పిన్న వయస్సు నుంచే అభ్యసన సామర్థ్యాలు, సృజనాత్మకత, సామాజిక నైపుణ్యాలు, పాఠశాల సిద్ధతను పెంపొందించడమే లక్ష్యంగా పనిచేయాలని సిడిపిఓ కవిత అన్నారు. పట్టణంలోని కోతిరాంపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఈసిసిఈ దినోత్సవాన్ని, వయోవృద్ధుల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో పాటలు, రైమ్స్, చిత్రలేఖనం, పాత్రధారణ, సంగీత వాయిద్యాలు తదితర సృజనాత్మక కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పిల్లలు అంగన్వాడీలో చేరిన తర్వాత కొత్త వాతావరణానికి సులభంగా అలవాటు పడేలా తల్లిదండ్రులు నిరంతరం ప్రోత్సహించాలని సూచించారు. వయోవృద్ధులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. పోషణ మేళా నిర్వహించి ఉత్తమ వంటలు చేసిన వారికి బహుమతి ప్రధానం చేసారు. ఎంసాని అమృతం గారి జ్ఞాపకార్థం పద్మశాలి స్టేట్ అంగన్వాడీ కేంద్రానికి ఆర్ఓ వాటర్ ప్యూరిఫైయర్ దానం చేసారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ, డా.రాజ్ కుమార్, బీసీ సతీష్, హెల్త్ సూపర్వైజర్ మాక్ బేగ్, ఏఎన్ఎం పుల్లమ్మ, అంగన్‌వాడీ టీచర్ లు వనజ, పద్మ, ఆయాలు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతలో జగిత్యాల నియోజకవర్గానికి 2,000 ఇళ్లు మంజూరైన నేపథ్యంలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ అధికారులకు సూచించారు.జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలతో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రెండో విడతలో మంజూరైన ఇళ్లకు అర్హులైన లబ్ధిదారులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిబంధనల ప్రకారం ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు కేటాయించిన కోటా ప్రకారం అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని తెలిపారు. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.అలాగే మొదటి విడతలో జగిత్యాల నియోజకవర్గానికి మంజూరైన 3,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని సమీక్షించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్ల పనులను త్వరితగతిన పూర్తి చేసేలా మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవోలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. హౌసింగ్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సత్య ప్రణవ్ ఎంపిడిఓ లు రమాదేవి చిరంజీవి వాసవి భీమేష్ నీరజ అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ మహిళా చైతన్యానికి ప్రతీక, సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, కాంగ్రెస్ నాయకురాలు ఆడువాల జ్యోతి లక్ష్మణ్ ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ కేవలం ఒక వ్యక్తి కాదని, అణచివేతపై పెల్లుబికిన తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీక అని అన్నారు. తన హక్కుల కోసం ధైర్యంగా తిరగబడి, దొరల పెత్తనానికి వ్యతిరేకంగా పోరాడి, రైతులు, పేదలు, మహిళల హక్కుల కోసం నిలిచిన వీరనారి ఐలమ్మ అని కొనియాడారు. రైతులు, పేదలు, మహిళల సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తెలంగాణలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రస్థానంలో చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి మనకు మార్గదర్శకంగా నిలుస్తుందని అన్నారు.ఐలమ్మ త్యాగాలను, పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ప్రజల కోసం మరింత అంకితభావంతో పనిచేయాలని జ్యోతి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. తెలంగాణ ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయురాలు చాకలి ఐలమ్మకు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు.

జగిత్యాల పట్టణ బీజేపీ అధ్యక్షుడిగా కాశెట్టి తిరుపతి

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త జగిత్యాల పట్టణ బీజేపీ అధ్యక్షుడిగా కాశెట్టి తిరుపతి నియమితులయ్యారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు యాదగిరి బాబు నియామక ఉత్తర్వులు శనివారం జారీ చేశారు. జగిత్యాల పట్టణంలోని విద్యానగర్ కు చెందిన కాశెట్టి తిరుపతి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న సందర్భంలో ఈ నియామకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు మాట్లాడుతూ, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న కాశెట్టి తిరుపతికి పట్టణ బాధ్యతలు అప్పగించామని తెలిపారు. రానున్న రోజుల్లో జగిత్యాల పట్టణంలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.నూతనంగా నియమితులైన పట్టణ అధ్యక్షుడు కాశెట్టి తిరుపతి మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబుకు, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జగిత్యాల పట్టణంలోని ప్రతి బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేస్తానని, కార్యకర్తలందరినీ కలుపుకొని ముందుకు వెళ్తానని తిరుపతి అన్నారు.ఈ నియామకం పట్ల బీజేపీ పట్టణ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ కాశెట్టి తిరుపతికి శుభాకాంక్షలు తెలిపారు.

భూస్వాముల పెట్టుబడిదారీ వర్గాలను ఎదిరించిన చాకలి ఐలమ్మ

మాజీ మంత్రి జీవన్ రెడ్డి



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: భూస్వాముల పెట్టుబడిదారీ వర్గాలను ఎదిరించిన చాకలి ఐలమ్మ రాష్ట్రానికి గర్వకారణమని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు జగిత్యాల పట్టణంలో చింతకుంట ప్రాంతంలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ...ఆనాడు నైజాం ప్రభుత్వ హయాంలోనే బహుజనుల హక్కుల సాధన కొరకు భూస్వాములు పెట్టుబడిదారి వర్గాలను ఎదిరించే విధంగా ముందు నిలిచినటువంటి ధీర వనిత చాకలి ఐలమ్మ కావడం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం గర్వకారణంగా భావించాలితెలంగాణ రాష్ట్ర ఏర్పాటు భూస్వామ్య వ్యతిరేక విధానాలకు పోరాటం చేసే విధంగా ప్రారంభింప చేసింది ఆనాడు చాకలి ఐలమ్మ గారు తదుపరి కాలంలో హైదరాబాద్ రాష్ట్రానికి విముక్తి లభించడం హైదరాబాద్ రాష్ట్రం విముక్తి పొందిన తదుపరి హైదరాబాద్ రాష్ట్రంలో అంతర్భాగంగా ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్రం భాషా ప్రయోక్త రాష్ట్రాలు అనే నెపంతో 1956లో తెలంగాణ ప్రాంతాన్ని ఆంధ్ర రాయలసీమ ప్రాంతంలో విలీనం చేయడంతోని మరొకసారి తెలంగాణ బానిసత్వానికి లోనైందని చెప్పక తప్పదుకెసిఆర్ తిరిగి 1999 2,000 ప్రాంతంలో తెలంగాణ రాష్ట్రం వివక్షకు గురవుతుందని విద్యుత్ సమస్యలు నిరుద్యోగ సమస్య నీళ్ల నిధులు నియామకాలు అన్నింటి పట్ల చెల్లించి వారు ఆనాడు వారి శాసనసభ ఉప సభాపతి స్థానానికి శాసనసభ స్థానానికి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీని స్థాపింప చేయడం వారి నాయకత్వంలో యావత్ తెలంగాణ సకల జనులు వారికి బాసటగా నిలవడం కేంద్ర ప్రభుత్వం లొంగి కెసిఆర్ గారి యొక్క ఆలోచన విధానం నాయకత్వానికి అనుగుణంగా 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడం రెండు పర్యాయాలు కేసీఆర్ ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండడానికి కావలసినటువంటి యొక్క సాగునీటి సౌకర్యాలు ఏ విధంగా మెరుగుపరచడం జరిగింది ఏ విధంగా విద్యుత్ సమస్యలు ఆదిగమించడం జరిగింది అందరు గమనించడం జరిగిందిరైతాంగం తో పాటుగా వివిధ కులవృత్తులను ప్రోత్సహింప చేసే విధంగా రజకులు కాని బ్రాహ్మణులు కాని విశ్వబ్రాహ్మణులు కానీ గీతా కార్మికులు కానీ మత్స్య కార్మికులు కానీ ఎవరైనా వారి కులవృత్తులు ప్రోత్సహింప చేయడంతో పాటుగా విద్య ఉద్యోగాలలో తెలంగాణ ప్రాంతాన్ని 90 శాతం ఉద్యోగ అవకాశాల్ని అందింప చేయబడే విధంగా ప్రత్యేకంగా హక్కులు ఏర్పాటు చేయబడడం ఆనాడు నైజాం ప్రభుత్వం కాలంలో దోపిడీ తనాన్ని ఎదురింప చేసే విదంగా ఐలమ్మ ఆరంభ చేసినటువంటి యొక్క తిరుగుబాటు ఫలితం తెలంగాణ రాష్ట్ర సాధన

వరి ధాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించాలి

జిల్లా అదన కలెక్టర్ రాజ గౌడు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: వరి ధాన్యం కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలనీ జిల్లా అదన కలెక్టర్ రాజ గౌడ్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లాలో వానాకాలం 202627 సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లను రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది.ఈ సందర్భంగా జిల్లా స్థాయిలో అధికారులతో పాటు కొనుగోలు కేంద్రాల ఇన్‌ఛార్జులకు సమగ్ర అవగాహన సదస్సు నిర్వహించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో వేగం,పారదర్శకత పెంచేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించాలని అధికారులు స్పష్టం చేశారు.ఇందులో భాగంగా పీపీసీ ఇన్‌ఛార్జులకు పిసిఎస్ఏపి పోర్టల్,ఓపిఎంఎస్ అప్లికేషన్ల వినియోగంపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. రైతుల వివరాల నమోదు,నాణ్యతా ప్రమాణాల తనిఖీ,డేటా ఎంట్రీ ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా ఆన్‌లైన్‌లో పూర్తి చేయాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా గన్నీ బ్యాగులు,తూకం యంత్రాలు,టార్పాలిన్లు తదితర మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని సంబంధిత సిబ్బందిని కోరారు. ధాన్యం సేకరించినప్పటి నుంచి రవాణా, రైతులకు చెల్లింపుల వరకు ప్రతీ దశలోనూ ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, పీడీ డీఆర్‌డీఓ,జిల్లా సహకార, పౌరసరఫరాల అధికారులు,డిస్ట్రిక్ట్ మేనేజర్,ఎఫ్‌సీఐ,వివిధ కొనుగోలు ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ లో వికసిత్ గ్రామ పంచాయితీ ప్లాన్ (వి జి పి పి) పైన శిక్షణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని సమావేశ మందిరంలో శనివారం జిల్లా లోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు, మండల పంచాయితీ అధికారులకు, సర్పంచులకు, అదనపు కార్యక్రమ అధికారులకు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ లకు, సాంకేతిక సహాయకులకు మరియు పంచాయితీ కార్యదర్శులకు వికసిత్ గ్రామ పంచాయితీ ప్లాన్ (వి జి పి పి) పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో భాగంగా, ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనడానికై జలసిరి పనులు అనగా పంటకుంటలు(ఫారం పాండ్), ప్రతి ఇంటికి ఒక ఇంకుడు గుంత, ఊటకుంటలు, బోరు బావుల రీచార్జ్ నిర్మాణాలు, వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాలు మొదలగు పనులను చేపట్టుటకు అవగాహన కల్పించడం జరిగింది. అదే విధంగా, ప్రజా ప్రతినిదులు, మండల మరియు గ్రామ స్థాయి అధికారులందరు కలిసి ప్రజలందరిని పూర్తి స్థాయిలో భాగస్వాములను చేస్తూ, గ్రామ అవసరాలకు అనుగుణంగా అన్ని రకాల పనులను (నీటి సంరక్షణ పనులకు ఎక్కువ ప్రాధాన్యత ను) గుర్తిస్తూ అక్టోబర్ 2వ ప్రత్యేక గ్రామ సభ నిర్వహించి ఈ పనులన్నింటిని ఆమోదించుకొనసినదిగా తెలుపడం జరిగింది. ఇట్టి శిక్షణా కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్, జెడ్పి సిఈవో గౌతమ్ రెడ్డి, డిఆర్ డివో రఘువరణ్, డీపీవో మదన్ మోహన్, ఎంపిడిఓలు, ఎంపిఓలు, కార్యదర్శులు, సర్పంచ్ లు మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి సమాజానికి ఆదర్శం

ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జగిత్యాల చింతకుంట వద్ద జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ తో కలిసి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ఈ కార్యక్రమంలో డి సి సి అధ్యక్షులు గజంగి నందయ్య,కమిషనర్ సత్య ప్రణవ్, ఎ ఎం సి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్, కౌన్సిలర్లు పంబాల సుజాత రాము, బొల్లరపు స్వప్న గిరిదర్ ,బడుగు పద్మ రాజేందర్, గట్టపల్లి మానస జ్ఞానేశ్వర్, సిరిపురం శ్రీలత శ్రీనివాస్, షాహిన్ బేగం అఫ్రోజ్, దుమాల రాజ్ కుమార్ ,పిట్ట ధర్మరాజు,చీటి లక్ష్మీ నారాయణ , ఆయుబ్ ఖాన్, కూతురు శేఖర్, టి పి సి సి సెక్రటరీ బండ శంకర్,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ ఏఎంసి చైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి,దామోదర్ రావు,రజక సంఘం అధ్యక్షులు పోషాలు ,కార్యదర్శి లక్ష్మీ నారాయణ ఉప అధ్యక్షులు పెద్దింటి లక్ష్మణ్ కోశాధికారి లక్ష్మీ నారాయణ నాయకులు పెద్దింటి రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజుల బ్యాంకు ఉద్యోగుల సమ్మె

ఆదివారం పనిచేయనున్న బ్యాంకులు

ఈనెల 28 నుండి 30 వరకు బ్యాంకు ఉద్యోగుల సమ్మె

డిజిటల్ బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవాలి

జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్‌కుమార్

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:



తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఆధ్వర్యం లో బ్యాంకు ఉద్యోగులు, అధికారుల సంఘాలు ఈ నెల 28 నుండి 30 వరకు మూడు రోజుల పాటు దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమ్మె కారణంగా ఆయా రోజుల్లో జగిత్యాల జిల్లాలోని బ్యాంకు శాఖల్లో ప్రత్యక్ష సేవలకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని చెప్పారు. సమ్మె నేపథ్యంలో ఖాతాదారులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు, కేంద్ర ఆర్థికశాఖ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుమతితో 27న (ఆదివారం) బ్యాంకు శాఖలతో పాటు కరెన్సీ చెస్టులు కూడా యథావిధిగా పనిచేస్తాయని స్పష్టం చేశారు. ఖాతాదారులు తమ అత్యవసర నగదు లావాదేవీలు, చెక్కుల క్లియరెన్స్ వంటి పనులను ఆదివారం రోజే పూర్తి చేసుకోవాలని సూచించారు. డిజిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి.. సమ్మె రోజుల్లో నేరుగా బ్యాంకు శాఖలకు వెళ్లాల్సిన అవసరం లేని లావాదేవీల కోసం అందుబాటులో ఉన్న డిజిటల్ బ్యాంకింగ్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. యుపిఐ, ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ యాప్‌లు, ఏటిఎంల ద్వారా నగదు ఉపసంహరణ వంటి సేవలు యథావిధిగా లభిస్తాయని తెలిపారు. ఖాతాదారులు ముందస్తు ప్రణాళికతో తమ బ్యాంకింగ్ అవసరాలను పూర్తి చేసుకుని, బ్యాంకు యాజమాన్యానికి సహకరించాలని కోరారు.

15 మంది సభ్యుల మేనేజింగ్ కమిటీ ఏకగ్రీవం

ఎన్నికల అధికారి డిసిఓ మనోజ్ కుమార్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మేనేజింగ్ కమిటీ ఎన్నికలు వచ్చే నెల నాలుగున జరగనున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 15 మంది సభ్యులతో కూడిన మేనేజింగ్ కమిటీ ఎన్నికలకుగాను గత 24న జరిగిన నామినేషన్ల ప్రక్రియలో 15 మంది సభ్యులు మాత్రమే నామినేషన్ వేయడం జరిగింది. ఈ మేరకు జిల్లా సహకార అధికారి, రెడ్ క్రాస్ ఎన్నికల అధికారి సిహెచ్ మనోజ్ కుమార్ శనివారం సాయంత్రం తన చాంబర్లో ఏకగ్రీవంగా వచ్చిన నామినేషన్ ల జాబితాను ప్రకటించారు. దీంతో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జగిత్యాల జిల్లా శాఖ ఎన్నికలలో 15 మంది సభ్యుల మేనేజింగ్ కమిటీ ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి, డిసిఓ సి హెచ్.మనోజ్ కుమార్ మేనేజింగ్ కమిటీ పేర్లను ప్రకటించి, కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.ఇందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.కాగా రెడ్ క్రాస్ సొసైటీ జగిత్యాల జిల్లా శాఖ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన 15 మంది మేనేజింగ్ కమిటీ సభ్యుల వివరాల మేరకు సిరిసిల్ల శ్రీనివాస్, కందుకూరి కృష్ణారెడ్డి, సి.రాజమనోహర్ రెడ్డి, భీమనాతిని ఉమాదేవి, పి.నరేందర్ గౌడ్, సిరిపురం శ్రీనివాస్, చిత్తారి మధుకర్, గుండా సురేష్, ఆకుతోట శ్రీనివాసరెడ్డి, మచ్చ నారాయణ, కే వేణుగోపాల్, తుమ్మనిపల్లి సత్యనారాయణ, బి జగదీష్, కందుకూరి రవిబాబు, పెరుమాళ్ళ సునీత ఉన్నారు.

గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి

దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్

టైర్-2,3లో ప్రతిపాదించిన అన్ని అభివృద్ధి పనులు అమలు చేసేలా పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిఆమోదం పొందిన భూసేకరణ ప్రతిపాదనలు వెంటనే అమలు చేయాలీటెండర్ల ప్రక్రియలో జాప్యం లేకుండా పనులు క్షేత్రస్థాయిలో ప్రారంభించాలికాంట్రాక్టర్లు టెండర్లకు స్పందించేలా చర్యలు చేపట్టాలి

గోదావరి పుష్కరాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిదేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: గోదావరి పుష్కరాల సందర్భంగా టైర్-2, అండ్ 3లో ప్రతిపాదించిన అన్ని అభివృద్ధి పనులు అమలయ్యేలా అవసరమైన కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రతిపాదనలు, పరిపాలనా ప్రక్రియలకే పరిమితం కాకుండా వీలైనంత త్వరగా పనులను క్షేత్రస్థాయిలో ప్రారంభించి పూర్తి అయ్యే విధముగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.శనివారం దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్య, కమిషనర్ హనుమంతరావుతో కలిసి సంబంధిత జిల్లా కలెక్టర్లతో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాల కోసం టైర్-1,2,3లో ప్రతిపాదించిన అన్ని అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలోగా పూర్తయ్యేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇందుకోసం అవసరమైన కార్యాచరణ ప్రణాళికను అమలు చేసి, పనులు క్షేత్రస్థాయిలో వెంటనే ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భూసేకరణకు సంబంధించి ఆమోదం పొందిన ప్రతిపాదనల ప్రకారం పనులు ప్రారంభించాలని ఈ అభివృద్ధి పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని, టెండర్లు పూర్తయిన వెంటనే పనులు ప్రారంభించేలా అవసరమైన కార్మికులు, నిర్మాణ సామగ్రిని ముందుగానే సమీకరించాలని ఆదేశించారు.అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని, పనుల్లో ప్రతి చిన్న అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకుని నాణ్యతతో పాటు నిర్ణీత సమయంలోగా పనులు పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.టెండర్లకు కాంట్రాక్టర్లు స్పందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇంజనీరింగ్ అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని, అవసరమైతే స్థానిక ఎమ్మెల్యే, మంత్రులతో కూడా సమన్వయం చేసుకొని పనులకు సంబంధించిన ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని ఆదేశించారు.టెండర్ల పేరుతో పనులు ఆలస్యం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి అంశాన్ని ముందుగానే పరిష్కరించుకొని పనులు నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చర్యలను ఎప్పటి కప్పుడు చేపట్టాలని సూచించారు. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ టైర్-1,2,3లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన టెండర్లను త్వరితగతిన పూర్తి చేసి పనులను ప్రారంభించాలని, టెండర్ల ప్రక్రియలో ఎలాంటి జాప్యానికి తావివ్వరాదని ఆదేశించారు. కాంట్రాక్టర్లు టెండర్లకు స్పందించేలా చర్యలు తీసుకోవడంతో పాటు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.అభివృద్ధి పనులకు అవసరమైన పరిపాలనా, సాంకేతిక అనుమతులు తదితర ప్రక్రియలను వేగవంతం చేసి, పనులు క్షేత్రస్థాయిలో ప్రారంభమయ్యేలా చూడాలని సూచించారు. పుష్కరాల పనులన్నీ నిర్ణీత సమయంలోగా పూర్తి చేయడం అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలను పురస్కరించుకొని ధర్మపురిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా , కోటిలింగాల లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి గౌరవ సంక్షేమ శాఖ మంత్రి గారిచే తేదీ 24926 నాడు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఇట్టి పనులు పురోగతి లో ఉన్నాయని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం పనులు వేగవంతంగా చేయుటకు సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు అవసరమైన పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ బి రాజా గౌడ్, ఆర్.డి.ఓ. మధుసూదన్, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వీర వనిత చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి

మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం::

జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజా గౌడ్..

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: వీర వనిత చాకలి ఐలమ్మ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకమని జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజాగౌడ్ అన్నారు.శనివారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజాగౌడ్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజాగౌడ్ మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ సంఘ సేవకురాలిగా, భూమి కోసం సాగిన సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమతో వీర వనితగా చరిత్రలో నిలిచి, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని తెలిపారు.సమాజహితం కోసం పోరాడిన మహనీయుల స్ఫూర్తి, వారి త్యాగాలు, గొప్పతనం ప్రజలకు తెలియజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తుందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచి, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని, మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని, అటువంటి వీర వనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ శాఖ అధికారి జయరాజ్, కలెక్టరేట్ ఏవో కిషన్ ,రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పోటీపడి లడ్డూ దక్కించుకున్న యాదగిరి వేణుగోపాల్ రావు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణంలో రావణ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక విగ్రహం వద్ద నిర్వహించిన లడ్డూ వేలం పాట భక్తుల కోలాహలం నడుమ ఘనంగా ముగిసింది.తీవ్ర పోటీ నడుమ సాగిన ఈ వేలంలో స్థానిక పట్టణానికి చెందిన యాదగిరి వేణుగోపాల్ రావు 1,00,111 రూపాయలకు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు.లడ్డూను కైవసం చేసుకున్న వేణుగోపాల్ రావుకు రావణ యూత్ ప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించి ప్రసాదాన్ని అందజేశారు.



పర్యాటక ప్రాంతాలపై విస్తృత ప్రచారం చేయాలి.

.చారిత్రక ప్రదేశాలను సంరక్షించాలి

: కలెక్టర్ గరిమ అగ్రవాల్

వేములవాడ ప్రభాతవార్త:

జిల్లాలోని పర్యాటక, చారిత్రక ప్రాంతాలపై యువత, విద్యార్థులు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నాంపల్లి గుట్టపై జిల్లా యువ టూరిజం క్లబ్ పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ విజేతలకు సర్టిఫికెట్లు, షీల్డులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వివిధ రంగాల్లో ప్రతిభను చాటుకోవాలని సూచించారు. పరిసరాలపై అవగాహన, కరెంట్ ఆఫైర్స్ కోసం దినపత్రికలు చదవడంతో పాటు లైబ్రరీలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయం, నాంపల్లి గుట్ట, ఫారెస్ట్ అర్బన్ పార్క్ వంటి పర్యాటక



ప్రాంతాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. చారిత్రక, పర్యాటక ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ పరిరక్షి చాలని, పర్యాటకుల సంఖ్య పెరిగితే స్థానికంగా ఉపాధి, వ్యాపార అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా బుర్రకథ, పిట్టల దొర ప్రదర్శనలు, విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్డీఓ కేఎస్‌బీ కుమారి, డీఈఓ మొండయ్య, మున్సిపల్ కమిషనర్ లోకేష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఘన నివాళులు..

చాకలి ఐలమ్మ ఆశయాలు నేటి తరాలకు స్ఫూర్తి

..ప్రభాత వార్త కోనరావుపేట

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను కోనరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. రజక సంఘం అధ్యక్షుడు జింక కర్ణాకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. దొరల పెత్తనాన్ని, భూస్వాముల దౌర్జన్యాలను ధైర్యంగా ఎదిరించి భూమి హక్కు కోసం ఐలమ్మ సాగించిన పోరాటం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిందని పలువురు పేర్కొన్నారు. అణచివేతకు తలవంచకుండా అన్యాయాన్ని ప్రశ్నిస్తూ పేదలు, మహిళల ఆత్మగౌరవం కోసం ఆమె చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. సామాజిక వివక్ష, దోపిడీకి వ్యతిరేకంగా నిలిచి హక్కుల కోసం పోరాడిన చాకలి ఐలమ్మ జీవితం నేటి తరాలకు



ఆదర్శప్రాయమని కొనియాడారు. మహిళా శక్తికి, పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తూ సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మస్కూరి కాశీరం, కోనరావుపేట ఫ్యాక్స్ చైర్మన్ చేపూరి గంగాధర్, ఉప సర్పంచ్ జింక రేవతి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానుక సత్యం, బీజేపీ నాయకులు గొట్టె రామచంద్రం జింక వెంకటి ,గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఫ్యాక్స్ డైరెక్టర్లు, గ్రామ ప్రజలు, రజక సంఘం సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామ ప్రజల సహకారంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యం

బోయినిపల్లి గ్రామ సర్పంచ్ నల్లమోహన్

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి గ్రామ సర్పంచ్ నల్లమోహన్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని గ్రామ అభివృద్ధి కోసం ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. గ్రామ పంచాయతీకి చెల్లించవలసిన ఇంటి పన్ను మంచినీటి పన్ను దుకాణదార్ల ట్రేడ్ లైసెన్స పన్ను సకాలంలో చెల్లించాలని ఆయన గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

చలో సిరిసిల్లకు తరలిన ముదిరాజ్ లు



ఎంపీడీవో కార్యాలయంలో నాగుపాము

చందుర్తి: ప్రభాతవార్త

చందుర్తి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో శనివారం నాగుపాము ప్రత్యక్షమైంది. కార్యాలయంలో పనిచేసే అటెండర్ ప్రేమ్ తలుపులు తీయడంతో మరో ద్వారాజపై నాగుపాము ఉంది. కార్యాలయానికి వచ్చిన ప్రజలు ఒక్కసారిగా పామును చూసి భయందోళనకు గురయ్యారు. కార్యాలయ పరిసరాల్లో నాగుపాము సంచరిస్తున్నట్లు గుర్తించిన సిబ్బంది అప్రమత్తమయ్యారు. పామును చూసేందుకు స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. అనంతరం పామును సురక్షి తంగా బయటకు పంపించారు. కార్యాలయ పరిసరాలను



ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని గడ్డి చెత్త చెదారం లేకుండా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు,

చందుర్తి ప్రభాత వార్త

సిరిసిల్లలో శనివారం నిర్వహించిన"హలో ముదిరాజ్ - చలో సిరిసిల్ల" కార్యక్రమానికి చందుర్తి మండలం నుండి ముదిరాజ్ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ.. ముదిరాజ్‌లను ప్రస్తుతం ఉన్న బీసీ డీ నుంచి బీసీఏ కేటగిరీలోకి మార్చాలని డిమాండ్ చేశారు. అలాగే 50 సంవత్సరాలు నిండిన ప్రతి ముదిరాజ్‌కు పింఛన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ముదిరాజ్‌ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ముదిరాజుల ర్యాలీకి సంఘం రాష్ట్ర నాయకులు పిట్టల భూమేష్ నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి నాయకులు పిట్టల బాబు పాల్గొన్నారు,

మహోన్నత పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్ మాట్లాడుతూ మహోన్నత పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని గుర్తు చేశారు. ఆమె తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు అని ఆమెను స్ఫూర్తి గా తీసుకుని బీసీ ల సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు బిసి రాజ్యాధికార సమితి నాయకులు పాల్గొన్నారు.



మృత్యుశయ్య పై నుండి లేచిఇంటికి తిరిగోచ్చి

సనుగుల లో ఆశ్చర్య సంఘట

చందుర్తి, సెప్టెంబర్26 ప్రభాతవార్త

వ్యక్తి చనిపోయినట్లు వైద్యులు ప్రకటించాక, దహన సంస్కారాలకు ఏర్పాట్లు చేస్తుండగా, అకస్మాత్తుగా ఆయన లేచి కూర్చుంటే ఎలా ఉంటుంది? సనుగులలో ఈ ఘటన నిజంగానే జరిగిన ఘటన సినిమాను తలపిస్తుండగా, మరణ వార్త విన్న కుటుంబీకులు దహన సంస్కారాలకు ఏర్పాట్లు చేశారు... చందుర్తి మండలం సనుగుల గ్రామంలో శనివారం జరిగిన ఈ ఘటన పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది.. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన చీకటి శంకరయ్య (66) అనారోగ్య సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో రూ,80 వేల వరకు ఖర్చు చేశారు. చికిత్స అనంతరం శంకరయ్య మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.. దీంతో అంబులెన్స్ లో స్వగ్రామానికి తీసుకొస్తున్న తరుణంలో మార్గం మధ్యలో జోగాపూర్ గ్రామ సమీపంలో లేచి నిల్చున్నాడు... ఒక్కసారిగా అవాక్కుకు గురైన కుటుంబ సభ్యులు తిరిగి వేములవాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలోకి తీసుకెళ్లగా శంకరయ్య ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఆశ్చర్యాన్ని కలిగించే ఘటనలో తండ్రి చనిపోయాడనే వార్త విన్న కుమారులు రాజమల్లు. మధు గల్ఫ్ దేశం నుండి స్వదేశానికి రావడం



విశేషం....ఆశ్చర్యంతో చుట్టుపక్కల గ్రామస్తులు శంకరయ్యను చూసేందుకు ఆసక్తిగా తరలి వెళ్లారు....

చందుర్తిలో ఐలమ్మ జయంతి వేడుకలు

చందుర్తి: ప్రభాతవార్త

వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమా. బీసీ సంక్షేమ సంఘం సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాకల పరశురాం, చందుర్తి సర్పంచ్ పులి సత్యం, మాజీ సర్పంచ్ సిరికొండ శ్రీనివాస్, చందుర్తి మాజీ ఎంపీపీ లు చిలక పెంటయ్య, తిప్పని శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ చిర్రం తిరుపతి తదితరులు నివాళులర్పించారు. పాల్గొన్నారు.